


న్యూస్-9®
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
news9telengana@gmail.com www.news9-india.com




సంపుటి : 19 | సంచిక : 138 వెల : 4 శనివారం 03 మే 2025 www.news9-india.com హైదరాబాద్ | విశాఖపట్నం పేజీలు : 12

# విజింజం సీ పోర్టు కేరళ ప్రగతికి బలోపేతం

- తనతోపాటు శశిథరూర్ ఉండటంపై కాంగ్రెస్‌ను ఉద్దేశించి ప్రధాని మోదీ వ్యాఖ్యలు
- కేరళలో విజింజం ఓడరేవు ప్రారంభం



**న్యూఢిల్లీ, మే 2:** విజింజం సీ పోర్టు ప్రారంభోత్సవం కేరళకు ఆర్థిక సుసస్థిరతను తెచ్చిపెడుతుందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. కేరళలో అత్యంత ప్రముఖుల సమక్షంలో శుక్రవారం ఈ రేవును ప్రధాని ప్రారంభించారు. నౌకా రవాణా విషయంలో పలు మైలురాళ్లు దాటుతున్నామని, ఈ పోర్టు ద్వారా రవాణా సామర్థం త్వరలోనే మూడింతలు అవుతుందని , ఇది ప్రత్యేకించి కేరళకు, మొత్తం మీద దేశానికి ఉపయుక్తం అయి తీరుతుందని స్పష్టం చేశారు. మన సముద్ర మార్గాలను సరైన విధంగా సద్వినియోగం చేసుకోవడం ద్వారా మనం నిర్ణీత దశలో ప్రగతికి బాటలు వేసుకునేందుకు వీలుంటుందని ప్రధాని చెప్పారు. ఇంతకు ముందు మన దేశీయ సరుకుల సముద్ర రవాణా ఎక్కువగా దాదాపుగా 75 శాతం వరకూ విదేశీ పోర్టుల ద్వారా నిర్వహించే వారు. దీనితో ఎంతో నష్టం వాటిల్లేది. ఈ విషయాన్ని తమ ప్రభుత్వం చక్కదిద్దిందని మోడీ ఈ ప్రారంభోత్సవ సభలో తెలిపారు. ఇప్పుడు మన సరుకులు మన రేవుల ద్వారానే రవాణా అవుతున్నాయి.దీనితో భారతీయ సొమ్ము ఆదా కావడం ఇతర ప్రాజెక్టుల రూపకల్పనకు దారితీయడం జరుగుతోందన్నారు. కేరళ వంటి తీర ప్రాంత రాష్ట్రాలకు ఇటువంటి వివరాలు 2లో

# గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

- బిసి బిల్లు ఆమోదించినందుకు పొన్నం తదితరలు కృతజ్ఞతలు



**హైదరాబాద్,మే2:** కాంగ్రెస్ బీసీ నేతలు శుక్రవారం ఉదయం రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్, కేకే, మధుయాష్కీ నేతృత్వంలో గవర్నర్‌ను కలిశారు. బీసీలకు రాజకీయ, విద్యా ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు పెంచుతూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు గవర్నర్ ఆమోదం పొంది రాష్ట్రపతికి పంపినందుకు కాంగ్రెస్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా గవర్నర్‌ను కలిసిన వారిలో ప్రభుత్వ విప్ బీర్ల ఆయిలయ్య, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్ గౌడ్, మేయర్ విజయలక్ష్మి తదితరలు ఉన్నారు. స్థానిక సంస్థలు, విద్య, ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చి 18 శాసనసభలో ప్రవేశపెట్టిన రెండు బిల్లులు ఆమోదం పొందాయి. ఆ మరుసటి రోజు మంగళవారం వాటిని శాసన మండలిలో ప్రవేశపెట్టి ఆమోదంపొందిన అనంతరం వాటిని ప్రభుత్వం గవర్నర్‌కు పంపారు. ఆయన వాటిని పరిశీలించి.. రాష్ట్రపతికి పంపారు. తొలుత.. 'తెలంగాణ బీసీ, ఎస్సీ, ఎస్టీ (విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు) బిల్లు-2025', 'తెలంగాణ బీసీ స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లుబిల్లు-2025'ను మంత్రి పొన్నం ప్రభాకర్ సభలో ప్రవేశపెట్టారు. ప్రస్తుతం రాష్ట్రంలో బీసీలకు ఉన్న రిజర్వేషన్లు 29 శాతం. వాటిని 42 శాతానికి వివరాలు 2లో




## రామానాయుడు స్టూడియోస్‌కు చుక్కెదురు

- ప్రభుత్వ నిర్ణయంపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

**న్యూఢిల్లీ,మే2** :సుప్రీం కోర్టులో సురేష్ ప్రొడక్షన్స్‌కి చుక్కెదురైంది. రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంలో సురేష్ ప్రొడక్షన్స్‌కు ఊరట దక్కలేదు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ విశాఖపట్నంలో వివరాలు 2లో

# తెలంగాణకు అన్యాయం చేసిన కేంద్రం:హరీశ్‌రావు



**హైదరాబాద్,మే2:** తెలంగాణకు బిజెపి ఏమాత్రం న్యాయం చేయలేదు సరికదా.. పూర్తిగా అన్యాయం చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎంఎల్ఎ హరీశ్‌రావు విమర్శించారు. రంగారెడ్డి జిల్లా, జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాలకల్ మండలం, రత్నాపూర్ గ్రామం నుండి 50 మంది బిజెపి నాయకులు, కార్యకర్తలు హైదరాబాద్ లో ఎంఎల్ఎ మాణిక్ రావు ఆధ్వర్యంలో హరీశ్ రావు సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. మాజీ ఎంపిటిసి దేశీటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్, సీనియర్ నాయకులు తుకారాం, భాస్వరం, సంగశీటి, సంజీవ్, అమృత్ బిఆర్ఎస్‌లో చేరిన వారిలో ఉన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు బిఆర్ఎస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా వారిని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ స్థానిక నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రారంభించిన బసవేశ్వర సంగమేశ్వర ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసింది కాంగ్రెస్ అని మండిపడ్డారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని కాంగ్రెస్ నిర్లక్ష్యం చేస్తోందని పేర్కొన్నారు. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం వివరాలు 2లో



## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థ నాశనం:మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,మే2:** పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థను తన దగ్గర పెట్టుకొని కెసిఆర్ సర్వనాశనం చేశారని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ పాలనలో మంత్రులకు పవర్ లేదని, స్వేచ్ఛగా సమీక్ష చేసుకునే పరిస్థితి ఉండేది కాదని ఆయన గుర్తుచేశారు. పదేళ్ల పాటు ఒక్క మంత్రిని కూడా సరిగా పనిచేయనీయ లేదని ఆయన ఆరోపించారు. సచివాలయంలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరాలు 2లో

# నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

- భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం
- అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్,మే2:** ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ ప్రక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న పైవంతెన కోసం భూమి సేకరణ ప్రక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు. వివరాలు 2లో




## చేనేత కార్మికుల సమస్యలను కెబినేట్‌లో చర్చిస్తాం: తుమ్మల

**హైదరాబాద్,మే2:** వ్యవసాయం, చేనేత శాఖలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు.ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన ప్రాంతం భూదాన్ పోచం పల్లి అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రైతులకు రుణమాఫీ లాగే.. నేతన్నలకు కూడా రుణమాఫీ చేస్తున్నామనిహామీ ఇచ్చారు. ఐఎహెచ్ టిని భూదాన్ పోచంపల్లిలో నిర్మిస్తామని తెలియజేశారు. చేనేత కార్మికుల సమస్యలను కెబినేట్ లో చర్చిస్తామని పేర్కొన్నారు. సాంకేతిక సమస్యలతో పోచంపల్లి మండలంలో రైతు భరోసా రాలేదన్నారు. త్వరలోనే రైతు భరోసా అర్హులైన వారి ఖాతాలో జమ అవుతుంది తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

# పాక్ ప్రధాని యూట్యూబ్‌పైనా వేటు

- ప్రసారాలు నిలిపివేసిన భారత ప్రభుత్వం



**న్యూఢిల్లీ,మే2:** పహల్గాం ఉగ్రదా డితో భారత్-పాక్ సంబంధాల్లో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్న వేళ అనేక చర్యలు తీసుకుంటున్న భారత్ పలు పాక్ యూట్యూబ్ ఛానళ్లను నిషేధించింది.. ఆ ఘటన తర్వాత భారత ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలు తీసుకు ంటోంది. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ యూట్యూబ్ ఛానల్ స్ట్రీమింగ్‌ను మనదేశంలో నిలిపివేసింది. జాతీయ భద్రతకు సంబంధించి భారత ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ కంటెంట్ ప్రస్తుతం ఈ దేశంలో అందుబా టులో లేదని ఆ ఛానల్ క్లిక్ చేసిన వారికి ఒక సందేశం దర్శనమిస్తోంది. ఉద్రిక్తతలు భగ్గుమంటోన్న వేళ.. పాకిస్థాన్ కేంద్రంగా నిర్వహిస్తున్న పలు వివరాలు 2లో

## విజింజం సీ పోర్టు కేరళ ప్రగతికి బలోపేతం

(మొదటి పేజీ తరువాయి)

అంతర్జాతీయ స్థాయి పోర్టులు పలు విధాలైన ఏర్పాట్లతో ఉండటం ఎంతో మేలు చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతకు ముందు కేరళ నుంచి సరుకులను ఇతర దేశాలకు ముందుగా పంపించేవారు. ఇప్పుడు నేరుగా ఇక్కడి నుంచే సరుకుల రవాణా జరగడం వల్ల ఈ రాష్ట్రం గ్లోబల్ కమర్షియల్ హబ్ అవుతుందన్నారు. రేవు పట్టణాల సముచిత అధునాతన ప్రగతికి కేంద్రం అన్ని చర్యలూ తీసుకుంటుందని తెలిపారు. దేశ తీర రాష్ట్రాలు దేశ సుసంపన్న యాత్రకు కీలక మజిలీలు అవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భారతీయ సముద్ర పరి శ్రమ విస్తరణలో సముచిత రీతిలో వ్యవహరించే ప్రైవేటు భాగ స్వామ్యం అత్యవసరం అని తెలిపిన మోడీ ఈ దిశలో అదానీ గ్రూప్ సముచిత సేవలు ప్రశంసనీయం అన్నారు. ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్య తరహా ప్రాజెక్టులు (పిపిపి ) వల్ల దేశానికి జరిగే మేలును ఎవరూ విస్మరించరాదని, కేవలం విమర్శలకు దిగి సంచలనాలకు దిగితే ఉపయోగం ఉండదని స్పష్టం చేశారు.

## యూఎస్ వీసా కోసం కాన్సులేట్‌కు కెసిఆర్

**హైదరాబాద్,మే2:** యూఎస వీసా కోసం మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ గచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. అమెరికా వీసా కోసం కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారని సన్నిహితులు తెలిపారు. ఇప్పటికే సికింద్రాబాద్ పాస్ పోర్ట్ కార్యాలయంలో పాస్‌పోర్ట్ రెన్యువల్ కోసం పత్రాలు సమర్పించారు.. ఎర్రవల్లి ఫామ్ హౌస్ నుంచి నేరుగా అమెరికన్ కాన్సులేట్ కి చేరుకున్న కేసీఆర్ తో పాటు జోగినపల్లి సంతోష్, జీవన్ రెడ్డి ఉన్నారు.. ఈ ఏడాది ఫిబ్రవరి 19 కేసీఆర్ సికింద్రాబాద్ పాస్‌పోర్ట్ కార్యాలయానికి వచ్చిన విషయం తెలిసిందే. పాస్ పోర్ట్ రెన్యువల్ కోసం ఆయన కార్యాలయానికి వచ్చారు. ఆయన తన డిప్లమాటిక్ పాస్‌పోర్ట్ ను సబ్మిట్ చేసి సాధారణ పాస్‌పోర్ట్ ను తీసుకున్నారు. ఇప్పుడుగచ్చిబౌలిలోని అమెరికన్ కాన్సులేట్ కార్యాలయానికి వచ్చారు. అమెరికాకు కెసిఆర్ దరఖాస్తు చేశారని సమాచారం.

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో కాంగ్రెస్ నేతల భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పెంచుతూ ఆమోదించిన బిల్లు చట్ట రూపం దాల్చాలంటే.. పార్లమెంటు-లో 2/3 మెజారిటీతో వాటికి ఆమోదం పొందాల్సి ఉంది. ఇందుకు కారణం.. సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన పలు తీర్పులే. ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలం దరికీ అమలు చేసే రిజర్వేషన్లన్నీ కలిపి 50 శాతాన్ని మించకూడదని గతంలో సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చింది. ఒకవేళ.. రిజర్వేషన్లను పెంచితే వాటిని రాజ్యాంగంలోని షెడ్యూల్ 9లో చేర్చాల్సి ఉంటు-ంది. అందుకే.. రాజ్యాంగంలోని ఆర్టికల్ 31 (సి) ప్రకారం రాష్ట్రపతి ఆమోదం కోసం పంపుతున్నట్టు- బిల్లుల్లో పేర్కొంది. న్యాయ సలహా తీసుకుని రాష్ట్రపతి వాటిపై ఓ నిర్ణయం తీసుకోవాల్సి ఉంటు-ంది. అవి చట్టపరంగా నిలబడాలంటే మాత్రం.. బిల్లులను పార్లమెంటు- ఉభయ సభలు ఆమోదించాలి. అప్పుడు మాత్రమే అవి రాజ్యాంగంలోని షెడ్యూల్-9లో చేరి, వాటికి రాజ్యాంగ రక్షణ లభిస్తుంది.

## రామానాయుడు స్టూడియోస్‌కు చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. విశాఖలో ఫిల్మ్ సిటీ కోసం కేటాయించిన భూములను ఇతర అవసరాలకు కూడా వాడుకోవచ్చని అప్పట్లో జగన్ ప్రభుత్వం సురేష్ ప్రొడక్షన్స్‌కు అనుమతి ఇచ్చింది. రామానాయుడు స్టూడియో కోసం కేటాయించిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుందని, అందుకే సురేష్ ప్రొడక్షన్స్‌కు కేటాయించిన భూములను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ షోకాజ్ నోటీసు ఇచ్చింది. ప్రభుత్వ షోకాజ్ నోటీసును సుప్రీంకోర్టులో సురేష్ ప్రొడక్షన్స్ సవాల్ చేసింది. విచారణ జరిపిన జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా ధర్మాసనం జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. మధ్యంతర ఉపశమనం అడుగుతున్నారని, అది కుదరదని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. అవసరం అనుకుంటే.. ప్రభుత్వ షోకాజ్ నోటీసుపై సంబంధిత కోర్టును ఆశ్రయించాలని జస్టిస్ జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా పిటిషనర్‌కు సూచించారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని సురేష్ ప్రొడక్షన్స్ కోరగా, ధర్మాసనం అనుమతించింది.

# బిసిల గురించి కిషన్ రెడ్డికేం తెలుసు

- మాపై విమర్శలు చేస్తే సహించం
- విమర్శలు గుప్పించిన ఎమ్మెల్యే దానం
- తెలంగాణ ముమ్మాటికీ రోల్ మోడల్ అన్న బీర్ల అయిలయ్య



**హైదరాబాద్,మే2 :**కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి బీసీల గురించి ఏమి తెలుసని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ప్రశ్నించారు. శుక్రవారం హైదరాబాద్‌లో మీడియాతో దానం నాగేందర్ మాట్లాడారు. బీసీల గురించి మాట్లాడే నైతిక హక్కు కిషన్‌రెడ్డికి లేదని అన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కులగణన ఎక్కడ చేయలేదని చెప్పారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ తెలంగాణని రోల్ మోడల్‌గా తీసుకొమ్మన్నారని చెప్పారు. బీసీలం అల్ప సంతోషులమని అన్నారు. విమర్శలు ప్రతి విమర్శలు వల్ల సాధించేది ఏమీ లేదని ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. ఇకపోతే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణలో కులగణన చేసి రోల్ మోడల్‌గా నిలిచామని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. సీఎల్పీ మీడియా పాయింట్‌లో బీర్ల ఐలయ్య మాట్లాడారు. సాహోసోపేత నిర్ణయాలతో దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణని ముందుకు తీసుకెళ్తున్నామన్నారు. జనగణనలో కులగణన చేస్తామన్న మోదీ కేబినెట్‌కి ధన్యవాదాలు తెలిపారు. దేశం అంత బీసీలకి న్యాయం జరగాలని అన్నారు. ఇక్కడ ఉన్న బీజేపీ నేతలు విమర్శలు చేస్తున్నారని అన్నారు. గతంలో రాహుల్ గాంధీ పాదయాత్రలో ప్రజల సమస్యలు చూసి కులగణన జరగాలని పోరాడారని చెప్పారు. తెలంగాణలో కులగణన రాహుల్ గాంధీ విజన్ అని చెప్పారు. కేంద్రమంత్రి అయ్యి ఉండి కిషన్‌రెడ్డి ఆలోచించి మాట్లాడాలని అన్నారు. ఏ లెక్కల ప్రకారం తమ కులగణన తప్పని కిషన్ రెడ్డి అంటున్నారని నిలదీశారు. రేపు కేంద్రం కులగణన చేసిన తర్వాత ఆ లెక్కలు చూసి చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణని కేంద్రం రోల్ మోడల్‌గా తీసుకున్నందుకు రాష్ట్ర బీజేపీ నేతలకి దిమ్మ తిరిగిందని విమర్శించారు. రేవంత్ రెడ్డి భారత్‌లో హీరోగా నిలబడటం కేంద్ర మంత్రులు జీర్ణించుకోలేక పోతున్నారని బీర్ల ఐలయ్య అన్నారు. కార్మిక దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నిన్న నిజాలు మాట్లాడారని తెలంగాణ ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య తెలిపారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని గత పదేళ్లలో అభివృద్ధి చేయలేదని అన్న కవిత మాటలను స్వాగతిస్తున్నామని చెప్పారు. ఇప్పుడు కవితకి తలసరి ఆదాయం గుర్తుకు వచ్చిందా అని ప్రశ్నించారు. కేసీఆర్ హయాంలో కొండలు, గుట్టలు, వెంచర్లకు రైతు రైతుబంధు ఇచ్చారని గుర్తుచేశారు. కేసీఆర్ కులగణనలో పాల్గొనలేదని.. అప్పుడు కవితకి సామాజిక న్యాయం ఎందుకు గుర్తుకు రాలేదని నిలదీశారు. కేసీఆర్ హయాంలో ఆర్టీసీ కార్మికులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసినప్పుడు కవిత ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. అధికారంలో ఉన్నపుడు కవితకి ఏం గుర్తుకురాదని విమర్శించారు. అధికారం పోయాక సామాజిక న్యాయమని కవిత అంటు-న్నారని మండిపడ్డారు. రాహుల్ గాంధీ పేదల నాయకుడని అభివర్ణించారు. ఇచ్చిన హామీలని ఒక్కొక్కటి అమలు చేస్తూ బీఆర్ఎస్ కంటే రేవంత్ ప్రభుత్వంలో మంచి పాలన అందిస్తున్నామని చెప్పారు. వరి ఏస్తే ఉరే అని చెప్పి కేసీఆర్ ఫాంహౌస్‌లో వరి పండిచినప్పుడు కవితకి రైతులు గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో ఎక్కడ ఎన్నికలు ఉంటే అక్కడ సంక్షేమ పథకాలు వచ్చేవని అన్నారు. గత పదేళ్లు ప్రశ్నించని కవిత తన పార్టీలో ప్రాధాన్యత తగ్గగానే ప్రశ్నించటం ప్రారంభించిందని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పేర్కొన్నారు.

## తెలంగాణకు అన్యాయం చేసిన కేంద్రం:హరీశ్‌రావు

(మొదటి పేజీ తరువాయి)

అవుతుందని అన్నారు. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి తమ పార్టీ పోరాటం చేస్తుందని చెప్పారు. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ ఉన్నపుడు వచ్చిన నీళ్ళు.. ఇప్పుడు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారాయని, ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని అన్నారు. మళ్ళీ వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, తెలంగాణ అభివృద్ధి తమ పార్టీతోనే సాధ్యమవుతుందని అన్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో రెవెన్యూ వ్యవస్థ నాశనం:మంత్రి పొంగులేటి

(మొదటి పేజీ తరువాయి)

విలేకరులతో చిట్‌చాట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి వల్ల 70 శాతం ప్రజలకు ఉపయోగం జరిగినా తాము సక్సెస్ అయినట్లే అని ఆయన చెప్పారు.భూ భారతిలో కొత్త సాఫ్ట్‌వేర్ రాబోతోందని ఆయన ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లలో అవినీతి జరగదని, జరగనివ్వనని ఆయన హామీ ఇచ్చారు. త్వరలోనే రాష్ట్రంలో సర్వేయర్ల కోసం నోటిఫికేషన్ విడుదల చేస్తామని ఆయన తెలిపారు. జూన్‌లో సర్వే మ్యాప్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా రిజిస్ట్రేషన్లు చేస్తామని ఆయన వెల్లడించారు. సర్వేయర్ల కోసం 6 వేలు దరఖాస్తులు వచ్చాయని వాటిని భర్తీ చేయబోతున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రైవేటు సర్వేయర్లతో భూముల సర్వే నిర్వహిస్తామని, ప్రభుత్వ పర్యవేక్షణ సైతం ఉంటుందని ఆయన చెప్పారు.

## నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

(మొదటి పేజీ తరువాయి)

ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ÷-లఫైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు- చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై-టె-క్ సిటీ- కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ-, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు.నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించాలన్నారు. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపించాలన్నారు.

## పాక్ ప్రధాని యూట్యూబ్‌పైనా వేటు

(మొదటి పేజీ తరువాయి)

యూట్యూబ్ ఛానళ్ల ప్రసారాలు, సామాజిక మాధ్యమ ఖాతాలను భారత్‌లో నిలిపివేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. పాక్ న్యూస్, ఎంటర్టైన్‌మెంట్ మీడియాకు చెందిన పలు ఛానళ్లపై వేటు పడింది. పాక్ మాజీ ఆటగాళ్లు షోయబ్ అక్తర్, బాసిత్ అలీ, షాహిద్ అఫ్రిది ఛానళు కూడా అందులో ఉన్నాయి. ఆ దేశ రక్షణ మంత్రి ఎక్స్ ఖాతాను బ్లాక్ చేసింది. పాకిస్థాన్ క్రికెటర్స్ బాబర్ అజామ్, మహ్మద్ రిజ్వాన్, షహీన్ అఫ్రిదీ ఇన్‌స్టా ఖాతాలను తాజాగా సస్పెండ్ అయ్యాయి. పాకిస్థాన్ జావెలియన్ త్రోయర్, ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత అర్షద్ నదీమ్ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాను ఇప్పటికే బ్లాక్ చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రవాద దాడి తర్వాత చట్టపరమైన చర్యల్లో

# దోస్త్ నోటిఫికేషన్ విడుదల

- నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

**హైదరాబాద్,మే2:** తెలంగాణలో డిగ్రీ ప్రవేశాలకు ఉన్నత విద్యామండలి 'దోస్త్' నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. మూడు విడతల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించారు. మొదటి దశలో మే 3 నుంచి 21 వరకు మొదటి ఫేజ్ దరఖాస్తుల స్వీకరణ ఉంటుంది. మే 10 నుంచి 22 వరకు వెబ్ ఆప్షన్లకు అవకాశం కల్పించారు. మే 29న మొదటి ఫేజ్ సీట్ల కేటాయింపు చేస్తారు. రెండోదశలో మే 30 నుంచి జూన్ 8 వరకు దరఖాస్తుల స్వీకరణ చేపడతారు. మే 30 నుంచి జూన్ 9 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 13న సీట్ల కేటాయింపు ఉంటుంది. మూడోదశలో జూన్ 13 నుంచి 19 వరకు దరఖాస్తుల స్వీకరణ. జూన్ 13 నుంచి 19 వరకు వెబ్ ఆప్షన్లు. జూన్ 23న సీట్ల కేటాయింపు పూర్తి చేస్తారు. జూన్ 30 నుంచి డిగ్రీ కళాశాలల్లో తరగతులు ప్రారంభం అవుతాయి.

## మోసం కేసులో అఘోరి శ్రీనివాస్‌కు 14రోజుల రిమాండ్

**షాద్‌నగర్,మే2:** సినీ నిర్మాత వద్ద డబ్బులు తీసుకొని మోసగించారనే ఫిర్యాదుపై అఘోరీ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసిన మోకిల పోలీసులు శుక్రవారం కేసు విచారణలో భాగంగా మరోమారు షాద్‌నగర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి రవి ముందు ప్రవేశపెట్టారు. చేవేళ్ల కోర్టులో ప్రవేశపెట్టవెళ్ళి ఉండగా అక్కడి కోర్టు ఇంచార్జ్ న్యాయమూర్తిగా ఉన్న రవి.. షాద్‌నగర్ న్యాయమూర్తిగా బాధ్యతలు తీసుకోవడంతో మోకిల పోలీసులు షాద్‌నగర్ కోర్టులోని న్యాయమూర్తి ముందు ప్రవేశపెట్టారు. పోలీసులు నమోదు చేసిన కేసు వివరాలను పరిశీలించిన న్యాయమూర్తి రవి అఘోరీ శ్రీనివాస్‌కు మరో 14 రోజుల పాటు- రిమాండ్ విధించారు. దీంతో మోకిల పోలీసులు అఘోరిని చంచల్‌గూడ జైలుకు తరలించారు. అఘోరీతో మీడియా ప్రతినిధులు మాట్లాడేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు.

## ఓయూ పరిధిలో పరీక్షల తేదీలు ఖరారు

**హైదరాబాద్,మే2:** ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్షా తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాస్టర్స్ డిగ్రీ ఇన్ హాస్పిటల్ మేనేజ్మెంట్ (ఎండీహెచ్ఎం) నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్ లాగ్, ఇంప్రూవ్మెంట్ పరీక్షలను ఈనెల 14వ తేదీ నుంచి, బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ రెండు, నాలుగు, ఆరో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ లో బ్యాక్లాగ్ పరీక్షలను ఈనెల 15వ తేదీ నుంచి, దూరవిద్య ద్వారా అందించే ఎంసీఏ, పీజీడీసీఏ, అడ్వాన్స్‌డ్ డిప్లొమా ఇన్ కంప్యూటర్ అప్లికేషన్స్ కోర్సుల మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్షలను ఈ నెల 15వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు చెప్పారు. పరీక్షా తేదీన పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్‌లోలో చూసుకోవాలని సూచించారు.

## బయ్యారంలో ఈదుగాలులకు నేలకొరిగిన చెట్లు

- మామిడి పంట నేలరాలడంతో రైతన్నల ఆవేదన

ఖమ్మం,మే2: ఈదురు గాలులతో కూడిన వర్షం బయ్యారంలో శుక్రవారం తెల్లవారుజామున బీభత్సాన్ని సృష్టించింది. రెండు గంటల పాటు ఈదురు గాలులు, రాళ్లతో కురిసిన వర్షం ప్రజలను అతలాకుతలం చేసింది. గాలుల కారణంగా మండలంలోని కొత్తపేట, బయ్యారం, బాలాజీ పేట, వెంకట్రాంపురం, జగ్గు తండా, బంజర తండా, నామలపాడు, నర్సాతండా ఉప్పలపాడు, మిర్యాల పెంట కంబాలపల్లి, కాచనపల్లివంటి గ్రామాల్లో పెద్ద పెద్ద చెట్లు నేలకొరిగాయి. పలు గ్రామాల్లో ఇండ్లపై కప్పులు , రేకులు గాలికి కొట్టుకుపోయాయి. ఇల్లందు- మహబూబాబాద్ జాతీయ రహదారి బయ్యారం శివారులో చెట్టు- రహదారిపై పడిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. కొత్తపేట, ఉప్పలపాడు, బయ్యారం గ్రామాల్లోని కొనుగోలు కేంద్రంలో ధాన్యం తడిసిపోవడంతో రైతులకు నష్టం వాటిల్లింది. రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతోనే నష్టపోయామని రైతులు వాపోయారు. ధాన్యం భద్రపరచుకునేందుకు పట్టాలు కప్పినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని ఆవేదన చెందారు. విపరీతమైన గాలి కారణంగా మామిడికాయలు రాలిపోవడంతో కౌలు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లింది.రంగాపురం ముత్యాలమ్మ ఆలయం వద్ద ఉన్న 150 ఏళ్ల మర్రి వృక్షం వేర్లతో సహా కూలిపోగా, బయ్యారంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద ఉన్న పురాతన మర్రిచెట్టు- కొమ్మలు విరిగిపడ్డాయి. పలుచోట్ల

# అమరావతి అద్భుత నగరం కావాలి !

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లు కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్ధిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే



చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷-కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతం దనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

## సామాజిక సంస్కర్త భగవద్ రామానుజులు




### - రామానుజుల జయంతి సందర్భంగా

**తిరుమల,మే4:** భగవద్ రామానుజాచార్యులు వెయ్యేళ్ల క్రితమే సమానత్వాన్ని బోధించి గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారు. అప్పటికాలమాన పరిస్థితులకు అనుగుణంగా వైష్ణవ ఆలయాల్లో పూజా విధా నాలను ఏకీకృతం చేసిన ఘనత రామానుజులవారికే దక్కింది. భారతీయ సనాతనధర్మంలో అద్వైతాన్ని శ్రీ ఆదిశంకరాచార్యులు, ద్వైతాన్ని శ్రీ మధ్వాచార్యులు, విశిష్టాద్వైతాన్ని శ్రీ రామానుజా చార్యులు బోధించి ఆధ్యాత్మిక బీజాలను నాటారు. భగవద్ రామానుజాచార్యులు సాక్షాత్తు ఆదిశేషుని అంశంగా భావిస్తారు. రామానుజాచార్యులు శాస్త్రాన్ని, సంప్రదాయాన్ని పటిష్టంగా అమలుచేసి ఆలయాలను అభివృద్ధి చేశారు. తిరుమల శ్రీవారి ఆలయమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రత్యేకించి దళితులకు చాపకూడు అమలుచేసి వారిని అంటరానితనం నుంచి దూరం చేశారు. వారికి కూడా నారాయణ మంత్రోపదేశం చేశారు. శ్రీభాష్యకారుడై, విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని స్థిరముగ నిలిపిన ధీశాలి రామానుజులవారు. కలియుగంలో వేంకటేశుడే గతి అని చాటిన గురువు ఆయన. కొండను ఆదిశేషుడని భావించి మోకాలుతోటే కొండనెక్కిన భక్తి పరుడు. కేవలం మనకే కాక శంఖ చక్రా క్రియాది కార్యాలను స్వామికి చేసి ఆచార్యుడంటే ఇతనే అని అనిపించుకున్న వారు ఆయన. స్వామికి ఊర్ధ్వపుండ్రమును ధరింపజేసి లోకానికి ఆయన శోభను ప్రకాశింప జేసాడు. వేంకటేశ్వరుడిని లోకానికి ప్రకటింపజేసి అక్కడ ఆలయ నిర్వహణను భగవత్ రామానుజులవారు చక్కపరిచారు. కొండపై పూలు స్వామికి తప్ప ఇతరులకు అర్హతలేదు అని నియమం ఏర్పాటు చేసారు. నీలకంఠుడిచే పూజింపబడ్డ నారసింహ మూర్తికి ఆరాధనాలోపం జరగకూడదని శ్రీనివాసుని ధివ్య విమానమునకు అభిముఖంగా నారసింహ మూర్తిని ప్రతిష్ఠించారు.

దేవాలయం చుట్టు తిన్నని మాడ వీధులను నిర్మించి ఉత్సవములను కొండపై జరిగేట్టు చేసారు. అక్కడ నిత్యారాధనకు అర్చకులని ఏర్పాటు చేసారు. కొండపై మృతకళేబరములకు దహన సంస్కారం జరపరాదు అని నియమం ఏర్పరిచారు. మాడ వీధుల యందు పాదరక్షలు ధరింపరాదని నియమం ఏర్పరిచారు. రామానుజుల వారు తిరుమల నంబి వద్ద రోజు రామాయణం నేర్చుచుండగా కొండ క్రింద లక్ష్మణహనుమత్సుగ్రీవాంగద సహితముగా శీరామచంద్ర మూర్తి విగ్రహముగా స్వామి దర్శనమిచ్చాడు. ఆమూర్తికి సీతను జతచేసి ఆరాధన, కళ్యాణము నిత్యంగా జరిగేట్టు నియమం ఏర్పరిచారు. వరాహమూర్తికి ఉత్సవ మూర్తిని ఏర్పరిచి విశేషోత్సవములు జరిగేట్టు నియమం ఏర్పరిచారు.

## రారెత్తిస్తున్న ఎండలు





### - బయటకు రావడానికే జంకు

**నిజామాబాద్,మే2:** జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్‌ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# కానరాని మీడియా స్వేచ్ఛ

## నేడు ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవం




ఆఫ్రికాలోని చాలా దేశాల్లో పత్రికా స్వేచ్ఛపై ఆంక్షలు ఉండేవి. వాటికి నిరసనగా ఆఫ్రికన్ జర్నలిస్టులు 1991, ఏప్రిల్ 29 నుండి మే 3వ తేదీవరకు ఆఫ్రికాలోని నమీబియా దేశపు విండ్ హాక్ నగరంలో సమావేశం ఏర్పాటుచేసి, పత్రికా స్వేచ్ఛకు సంబంధించిన అనేక తీర్మానాలు వచ్చాయి.ఆఫ్రికన్ జర్నలిస్టుల నిరసనగా గుర్తుగా మే 3వ తేదీని ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవంగా జరపాలని 1993, డిసెంబరు నెలలో ఐక్యరాజ్య సమితి సర్వసభ్య సమావేశం నిర్ణయించింది. అంతర్జాతీయ మానవ హక్కుల ప్రకటనలోని 19 ఆర్టికల్‌కు అనుగుణంగా పాలకులు పత్రికా స్వేచ్ఛను కాపాడాలని, వారికి పత్రికా స్వేచ్ఛ ప్రాధాన్యతను గుర్తు చేస్తూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పత్రికా స్వేచ్ఛ దినంగా మే 3వ తేదీని ప్రకటించడం కూడా జరిగింది.

అప్పటినుంచి ప్రతి సంవత్సరం మే 3వ తేదీనపత్రికా స్వేచ్ఛ పరిరక్షణకు, పత్రికా స్వేచ్ఛపై అవగాహన కల్పించటానికి ప్రపంచ పత్రికా స్వేచ్ఛ దినోత్సవంను జరుపుకుంటున్నారు.ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభమైన మీడియా రంగానికి కష్టకాలంలో ఉంది. మీడియాకు స్వేచ్ఛ ఎండ మావే అవుతున్నది. మే 3వ తేదీ "ప్రపంచ పత్రికా స్వేచ్ఛాదినం", నవంబరు 16న "భారత పత్రికా దినం". ఇలా ఎన్ని దినోత్సవాలు జరిపినా పరిస్థితులలో మార్పు రాక పోవడం విచారకరం. భారత స్వాతంత్ర్యానికి ముందు కూడా మీడియాలో రెండు తరగతులు వుండేవి. ఒకటి స్వాతంత్ర్య లక్ష్యం కోసం ప్రధానంగా పని చేసినవి, రెండవ తరగతి బ్రిటీష్ సామ్రాజ్య వాదులతో ఘర్షణ పడకుండా స్వామికార్యం, స్వకార్యం నెరవేర్చుకొనేవి. తరువాత దేశ మీడియాలో ఆగీత చెరిగి పోయింది. ప్రజల కోసం, ప్రజల సమస్యల మీద కేంద్రీకరణ లేదు. ఎవరు అధికారంలో వుంటే వారికి అనుకూలంగా, పెట్టుబడిపై లాభాలను ఆర్జించే వ్యాపకంగా మారింది. అందుకోసం వార్తను, దృశ్యాన్ని వ్యాపార సరకులుగా మార్చి వేశారు. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటీష్ వారిని వ్యతిరేకిస్తూ పత్రికలు పెట్టిన ఎందరో తమ ఆస్తులను ఫణంగా పెట్టారు. ప్రస్తుతం అధిక సంఖ్యాక పత్రికలు, చానళ్లు లాభాల కోసం నడుస్తున్నవే.

మా పత్రిక ధర మీరు కొనే సమోసా కంటే తక్కువే అని గతంలో ఒక మీడియా సంస్థ ప్రచారం చేసుకుంది. ఇప్పటికీ పత్రికలు సమోసా కంటే తక్కువ ధరలకే లభిస్తున్నాయి. ఒక్క పత్రికలు తప్ప ప్రపంచంలో ఏ వస్తువూ తయారీ ధరకంటే తక్కువకు లభ్యం కావటం లేదు. దీని అర్థం వాటి నిర్వాహకులు తనకు తగిన ఆదాయం, లాభాలు లేకుండా నడుపుతున్నారనా? టీవీ ఛానల్స్ కూడా అంతే. కొన్ని పార్టీలు, వాటి నేతలు, వ్యాపార సంస్థల వార్తలను ఇస్తే ఏదో మార్గంలో కాసులు కురుస్తాయి. కొన్నింటికి మాత్రమే ఎలాంటి ప్రతిఫలమూ వుండదు. అందుకే నేడు నూటికి తొంభై తొమ్మిది సంస్థలు మాకేమిటి అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. అలాంటి వాటికి భావ ప్రకటనా స్వేచ్ఛ వుంటేనే లేకపోతేనేం. నేడు మీడియా సంస్థలను డబ్బులు సంపాదించే పెట్టుబడి దారులు నడుపుతున్నారు తప్ప సంపాదకులకు ఎలాంటి స్వేచ్ఛ లేకుండా పోతోంది. సంపాదన, అధికారం ధ్యేయాలైన మీడియా నిర్వాహకులు వార్తలను అమ్ము కోవటానికి ఏమాత్రం వెనకాడటం లేదు. ఈ కారణంగానే గతంలో, ప్రస్తుతం ఎవరు అధికారంలో వున్నా మీడియాను పూర్తిగా తమ చెప్పుచేతల్లోకి తీసుకొనేందుకు ప్రయత్నిచడం కొనసాగుతున్నది. లొంగని వాటి ఆర్థిక మూలాలను దెబ్బ తీసేందుకు, తద్వారా వాటి మూతకు ప్రయతాలు జరుగడం నిత్య కృత్యమే. మీడియా స్వేచ్ఛకు కలుగుతున్న హాని గురించి ఒక్క మాట కూడా రాయలేని నిస్సహాయ సంపాదకులను నేడు మనం చూస్తున్నాం. ఫోర్త్ ఎస్టేట్‌గా మన్ననలను పొందిన మీడియా రియలెస్టేట్‌గా మారిపోయిందనే ఆరోపణలు నిత్యం వినాల్సి వస్తోంది. మీడియా యజమానులు, రాజకీయ నేతలకు మధ్య వున్న గీత దాదాపుగా చెరిగిపోయింది. ఒకరి ప్రయోజనాలను ఇంకొకరు కాపాడు కుంటున్నారు.

కొందరు రాజకీయ నేతలు స్వయంగా మీడియా సంస్థలను ఏర్పాటు చేసుకున్నారు. అధికారంలో వున్నపుడు దానిని అడ్డుపెట్టుకొని లాభాలు సంపాదించటం, ప్రతిపక్షంలో వున్నపుడు వాటినే పెట్టుబడిగా పెట్టి నిలుపుకోవటం గతంలో జరుగుతున్నదే. ఇప్పుడు రాజకీయ నేతలు, వారి కనుసన్నలలో మెలిగే మీడియా సంస్థలు ఎక్కడ అధికారం వుంటే ఆవైపే చేరటం రివాజుగా మారింది. దేశంలోని గుత్త పెట్టుబడిదారీ సంస్థలు మీడియా రంగంలో ప్రవేశించటంతో పత్రికా స్వేచ్ఛ హరించుకు పోతున్నది. పాలక పక్షాలు స్వార్థమే పరమార్థంగా వ్యవహరిస్తున్నా యన్నది స్పష్టం. గతంలో కాంగ్రెస్ అత్యవసర పరిస్థితిని ప్రకటించి మీడియా వార్తలపై ప్రత్యక్ష సెన్సార్‌షిప్ విధించింది.

ఇప్పుడు అదే కాంగ్రెస్ లేదా బిజెపి వాటితో జట్టుకట్టే పాలకవర్గ ప్రాంతీయ పార్టీలు మీడియా మీద పరోక్ష సెన్సార్‌ను అమలు జరుపు తున్నాయి. వారికి ఇష్టం లేని వార్త అసలు రాక పోవటం లేదా కనిపించీ కనిపించకుండా ఒక మూలన పడవేయటమో జరుగుతోంది. తమ విధానాలను ప్రశ్నించిన మీడియా సంస్దలకు ప్రకటనలు నిలిపి వేయటం, టీవీ ఛానల్స్ అయితే కేబుల్ నిర్వాహకులను బెదిరించి ఛానల్స్ ప్రసారాలను అడ్డు కోవటాన్ని చూస్తున్నాం.

మన దేశంలో గత కొన్నేళ్లుగా కుహనా వార్తలు సామాజిక మాధ్యమాన్ని ముంచెత్తు తున్నాయి. నిజం మూడు అడుగులు వేసే లోగా అబద్ధం ముప్పై అడుగుల ముందు వుంటోంది. అవన్నీ ఒక పథకం ప్రకారమే వెలువడు తున్నాయి. ఏది నిజమో ఏది కాదో తెలుసుకోలేని గందరగోళంలో జనాన్ని పడ వేసేందుకు, నిజాన్ని కూడా ఒక పట్టాన నమ్మకుండా చేసేకుట్ర దీనిలో వుంది. రెండవ ప్రపంచ యుద్ధంలో హిట్లర్ ప్రభుత్వంలో మంత్రిగా వున్న గోబెల్స్ ఒక అబద్దాన్ని వందసార్లు చెబితే నిజమై కూర్చుంటుంది అన్న సూత్రంతో పని చేశాడు. ఇప్పుడు మనిషి మనిషికీ ఇంటర్నెట్ అందుబాటులోకి రావటంతో గోబెల్స్‌లు వికటాట్టహాసం చేస్తున్నారు. వెనుకా ముందూ చూడకుండా వాట్సప్, ఫేస్‌బుక్ వంటి సామాజిక మాధ్యమాల్లో వచ్చిన సమాచారాన్ని ప్రతి ఒక్కరూ ఇతరుల మీద ఎత్తిపోస్తున్నారు. అవాస్తవాలు, వక్రీకరణలు ప్రచారం చేస్తూ, నకిలీలను నిజమైనవిగా చిత్రించటం మనకు నిత్యం అనుభవైక వేద్యమే. ప్రధాన స్రవంతి మీడియా సంస్థలు కూడా ఇందుకు తమవంతు తోడ్పాడును అందిస్తున్నాయి.

అందువలన నిజమైన వార్తలు, నిజమైన పత్రికా, మీడియా స్వేచ్ఛ అంటే జనం కూడా గందర గోళానికి గురి అవుతున్నారు. మన దేశంలో 1956లో ఏర్పాటు చేసిన తొలి ప్రెస్ కమిషన్ సిఫార్సుల మేరకు 1966 నవంబరు 16న ప్రెస్ కౌన్సిల్ ఏర్పడింది. ఆ రోజును జాతీయ పత్రికా దినంగా పాటిస్తూ 1997 నుంచి ప్రెస్ కౌన్సిల్ ప్రతి ఏటా కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. భారతదేశంలోనే కాకుండా చాలా ప్రపంచ దేశాలలో ప్రెస్ కౌన్సిళ్ళు ఉన్నాయి.

అయితే భారతదేశ కౌన్సిల్‌కు ఉన్న ప్రత్యేకత, గుర్తింపు ఏమంటే ప్రభుత్వ శాఖలపై కూడా తన అధికారాన్ని వినియోగించే అవకాశం లభించడమే. స్వేచ్ఛాయుతమైన, జవాబుదారీ తనంతో కూడినదిగా మీడియా వుండాలనే లక్ష్యాన్ని ప్రకటించారు. ఆచరణలో స్వేచ్ఛను హరించే వారిని, అడ్డగోలుగా వ్యవహరించే మీడియా సంస్థలనూ సరైన దారిలో పెట్టటం దాని లక్ష్యం. లక్ష్య సాధనకు ప్రెస్ కౌన్సిల్ పూర్తిగా అంకితం కావాలని ఆశిద్దాం.

## అసత్య సమాచారం ప్రచారం చేయడం

# జర్నలిజమా?




ఈ రోజుల్లో యూట్యూబ్, సోషల్ మీడియా వేదికల ద్వారా అనే క మంది వ్యక్తులు వార్తల ను విశ్లేషిస్తూ, తమ అభిప్రాయాలను వ్యక్త పరుస్తూ, తమను తాము "జర్నలిస్టులు" అని చెప్పుకుంటున్నారు. ఈ సందర్భంలో కొన్ని కీలకమైన ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. ఒక యూట్యూబ్ ఛానల్ ఉంటే చాలా? ఎవరు కావాలంటే వారు జర్నలిస్టులు అయిపోతారా? సాంప్రదాయ మీడియా వ్యవస్థలో జర్నలిస్టులుగా అంగీకరించబడటానికి వీరికి ఏమైనా ప్రమాణాలు ఉన్నాయా? సంచలనాత్మక వార్తలు ప్రసారం చేసి తప్పుదోవ పట్టించడం, అసత్య సమాచారం పంచడం జర్నలిజమా? ఇలాంటి సందర్భాల్లో ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటే దాన్ని మీడియాపై దాడిగా పరిగణించాలా? ఇలాంటి అనేక ప్రశ్నలు ఇప్పుడు ఉత్పన్నం అవుతున్నాయి.జర్నలిజం అనేది ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా పరిగణించబడే అత్యంత బాధ్యతాయుతమైన వృత్తి. ఇది యథార్థమైన, సమగ్రమైన, సమచారపూర్వకమైన వార్తలను సమర్పించడమే కాకుండా, సమాజానికి ఉపయోగకరమైన విశ్లేషణ, విమర్శలను అందించాలి. అసలైన జర్నలిస్ట్ కోడ్ ఆఫ్ ఎథిక్స్ పాటిస్తారు. ఇవి పాటిం చకుండా యూట్యూబ్‌లో అబద్ధపు వార్తలు ప్రచారం చేయకూడదు.

**వ్యూస్, ఆదాయం కోసమే పనిచేస్తే...** మీడియా సంస్థల్లో పనిచేసే జర్నలిస్టులకు నిర్దిష్టమైన అర్హతలు ఉంటాయి. వారికి ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ప్రెస్ అకాడమీ, ఇతర జర్నలిస్ట్ సంఘాలతో సంబంధాలు ఉంటాయి. ప్రెస్ అక్రిడిటేషన్ కార్డ్ లేదా గుర్తింపు పొందిన మీడియా సంస్థ నుంచి అధికారిక గుర్తింపు ఉంటుంది. అయితే, నైతిక విలువల ను పాటిస్తూ స్వతంత్రంగా పరిశోధన చేసి, నిజమైన సమాచారం అందించే వ్యక్తులను సిటిజెన్ జర్నలిస్టులుగా పరిగణించవచ్చు. కానీ, ఎవరైనా యూట్యూబ్ చానల్ క్రియేట్ చేసుకొని కేవలం వ్యూస్, ఆదాయం కోసం అసత్య సమాచా రాన్ని ప్రచారం చేస్తే, వారిని అసలు జర్నలిస్టులుగా పరిగణించలేరు. ఏదైనా విషయాన్ని సంచలనంగా మార్చి వ్యూస్ పెంచుకోవడం జర్నలిజం అనిపించుకోదు. నిజమైన జర్నలిస్టు అనిపించుకోవాలంటే కేవలం యూట్యూబ్ ఛానల్ ఓపెన్ చేయడమే సరిపోదు. జర్నలిస్టుగా గుర్తింపు పొందేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా లేదా ప్రెస్ అకాడమీ నిబంధనలు పాటించాలి. ప్రొఫెషనల్ మీడియా సంస్థ లేదా గుర్తింపు పొందిన న్యూస్ నెట్వర్క్‌లో అనుభవం ఉండాలి. నిజమైన పరిశోధన, ఫీల్డ్ రిపోర్టింగ్ చేసి, వాస్తవాలను నిర్ధారించుకోవాలి. న్యూస్ కంటెంట్ పట్ల బాధ్యతాయుతమైన ప్రవర్తన ఉండాలి.

**ప్రభుత్వానికి ఆ అధికారముంది!** ప్రస్తుత డిజిటల్ మీడియా చట్టాలు, ఐటీ చట్టం కింద అసత్య ప్రచారం చేసే వ్యక్తులపై చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వానికి అధికారాలు న్నాయి. 2023లో భారత ప్రభుత్వం క్రిమినల్ న్యాయ వ్యవస్థలో కీలకమైన మార్పులు చేసింది. భారతీయ న్యాయ సంహిత నిబంధనల ప్రకారం, అసత్య ప్రచారం, అవాస్తవాలను వ్యాప్తి చేయడం వంటి నేరాలకు కఠినమైన శిక్షలు ఉంటాయి. అదీ సోషల్ మీడియాలో అయినా సరే సంబంధిత సెక్షన్ల కింద కఠిన చర్యలు తీసుకునే అవకాశముంది. ప్రభుత్వం తప్పుదోవ పట్టించే వార్తలను నియంత్రించే బాధ్యత వహిస్తే, దాన్ని మీడియాపై దాడిగా పరిగణించడం తప్పు.

**ప్రమాణాలను దిగజార్చవద్దు!**

ఇప్పుడు జర్నలిజం, మీడియా వ్యవస్థ మొత్తం మౌలిక మార్పులకు లోనవుతోంది. యూట్యూబ్, డిజిటల్ మీడియా రావడంతో జర్నలిజం అందరికీ అందుబాటులోకి వచ్చినా, ఇది వృత్తిప రమైన ప్రమాణాలను దిగజారుస్తోంది. జర్నలిజం పేరు చెప్పుకొని ప్రజలను తప్పుదోవ పట్టించే వారిని కట్టడి చేయడం జర్నలిస్ట్ సంఘా లు, ప్రెస్ అకాడెమీల బాధ్యత. ఎవరైనా తప్పుడు సమాచారం ప్రచారం చేస్తే, వారిని జర్నలిస్టులుగా గుర్తించరాదని స్పష్టంగా ప్రకటించాలి. సమాజానికి హాని కలిగించే తప్పుడు జర్నలిజాన్ని ఎదుర్కోవాలి.



## అష్టదిగ్బంధనంలో

# పాకిస్థాన్..

### మరో బిగ్ షాక్ ఇవ్వబోతున్న భారత్!

యుద్ధం అంటే ఫైటర్ జెట్లు, ఆర్మీ, నేవీతో విరుచుకుపడడం మాత్రమే కాదు. ఆర్థిక దాడులతో కూడా పాకిస్తాన్‌ని అతలాకుతలం చేసేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోంది. ఆర్థికంగా చాలా బలహీనంగా ఉన్న పాక్‌పై.. ఫైనాన్షియల్స్ స్ట్రైక్స్‌తో భారత్ విరుచుకుపడితే.. ఆ దేశం పేకమేడలా కూలిపోవడం ఖాయం. పాక్‌పై రెండు ఆర్థిక అస్త్రాలు ప్రయోగించడానికి సన్నాహాలు చేస్తోంది భారత్.

రహ దారులే రన్‌వేలు. హైవే మైవే అంటూ భారతీయ ఎయిర్‌ఫోర్స్ చేస్తున్న కసరత్తులు పాకిస్థాన్ హడలెత్తిస్తున్నాయి. దానికి తోడు పాకిస్తాన్‌ను ఆర్థిక మిస్సైళ్లతో అతలాకుతలం చేయడానికి భారత్ భారీ ప్లాన్ చేసింది. రెండంచెల చక్రవ్యూహంతో పాక్‌ని ఉక్కిరిబిక్కిరి చేయనుంది.పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు కమ్ముకున్నాయి. భారతీయ వాయుసేన యుద్ధ విమానాలు రెక్కలు విప్పి గరుత్మంతుడిలా విరుచుకుపడడానికి సమాయత్తం అవుతున్నాయి. దీనికోసం కసరత్తులు షురూ చేశాయి. పాకిస్తాన్‌కు వెయ్యి కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తరప్రదేశ్ గంగా ఎక్స్‌ప్రెస్ హైవేపై ఫైటర్ జెట్లు, అత్యాధునిక యుద్ధ విమానాలు విన్యాసాలు చేస్తున్నాయి. విన్యాసాలు చేస్తున్న యుద్ధ విమానాల్లో రాఫెల్, మిగ్-29, మిరాజ్ -2000 ఉన్నాయి. ఈ యుద్ధ విమానాలను రాత్రి వేళల్లో కూడా ల్యాండ్ చేసేలా ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌లో గంగా ఎక్స్‌ప్రెస్‌వేను నిర్మించారు. డే అండ్ నైట్ ఫైటర్ జెట్లు ఇక్కగి నుంచి టేకాఫ్ తీసుకోవచ్చు. ల్యాండ్ అవొచ్చు. ఉత్తర్‌ప్రదేశ్‌లో మొత్తం 4 ఎక్స్‌ప్రెస్‌వే ల్యాండింగ్ స్ట్రిప్‌లను ఏర్పాటు చేశారు. జాతీయ రహదారులను రన్‌వేలుగా మార్చి భారతీయ ఎయిర్‌ఫోర్స్ కసరత్తులు చేస్తుండడంతో పాకిస్తాన్ వెన్నులో వణుకుపుడుతోంది.యుద్ధం అంటే ఫైటర్ జెట్లు, ఆర్మీ, నేవీతో విరుచుకుపడడం మాత్రమే కాదు. ఆర్థిక దాడులతో కూడా పాకిస్తాన్‌ని అతలాకుతలం చేసేందుకు భారత్ ప్రణాళికలు రచిస్తోంది. ఆర్థికంగా చాలా బలహీనంగా ఉన్న పాక్‌పై.. ఫైనాన్షియల్స్ స్ట్రైక్స్‌తో భారత్ విరుచుకుపడితే.. ఆ దేశం పేకమేడలా కూలిపోవడం ఖాయం. పాక్‌పై రెండు ఆర్థిక అస్త్రాలు ప్రయోగించడానికి సన్నాహాలు చేస్తోంది భారత్. పాకిస్తాన్‌ను ఫైనాన్షియల్ టాస్క్‌ఫోర్స్ గ్రే లిస్ట్‌లో చేర్చడానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసింది భారత్. ఉగ్రవాదానికి ఊతమిచ్చే అతి ప్రమాదకర దేశాలను బ్లాక్ లిస్ట్ ఎఫ్‌టిఎఫ్‌జాబితాలోకి చేరుస్తుంది.

ఈ లిస్టులో ఉన్న దేశాలు.. అంతర్జాతీయ సంస్థల నుంచి నిధులు పొందడం చాలా కష్టం. ఈ దేశాలకు ముఖ్యంగా అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ, ప్రపంచ బ్యాంక్, ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంక్, యూరోపియన్ యూనియన్ వంటి సంస్థలు ఆర్థిక సాయం చేయవు.

# అక్షరాల రూ.2.37 లక్షల కోట్ల జీఎస్టీ వసూళ్లు




**ఢిల్లీ :**ఒక దేశం.. ఒక పన్ను నినాదంతో తెర మీదకు తీసుకొచ్చిన జీఎస్టీ (వస్తుసేవల పన్ను) వసూళ్లు అంతకంతకూ పెరుగుతున్నాయి. తాజాగా ముగిసిన ఏప్రిల్ జీఎస్టీ వసూళ్లు సరికొత్త రికార్డును క్రియేట్ చేశాయి. గత ఏడాది ఏప్రిల్ తో పోలిస్తే ఏకంగా 12.6 శాతం అధికంగా జీఎస్టీ వసూళ్లు ఉండటం విశేషం. ఈ ఏప్రిల్ లో దేశ వ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లు ఏకంగా రూ.2.37 లక్షల కోట్ల భారీ మొత్తం వసూలైంది.ఆసక్తికరమైన అంశం ఏమంటే జీఎస్టీ అమల్లోకి వచ్చిన 2017 జులై ఒకటి నుంచి ఇప్పటివరకు ఒక నెలలో గరిష్ఠంగా వచ్చిన జీఎస్టీ ఆదాయం ఇదే. గత ఏడాది (2024) ఏప్రిల్ లో జీఎస్టీ వసూళ్లు రూ.2.10 లక్షల కోట్లు ఉండగా.. ఈ ఏడాది ఏప్రిల్ లో అదనంగా 27 వేల కోట్ల రూపాయిల పన్ను వసూళ్ల ఆదాయం వచ్చింది. అంతేకాదు.. ఈ ఏప్రిల్ జీఎస్టీ వసూళ్లు.. అంతకు ముందు మార్చితో పోల్చినా భారీగా ఉండటం గమనార్హం.ఈ మార్చిలో జీఎస్టీ వసూళ్లు రూ.1.96 లక్షల కోట్లుగా ఉంది. ఇందులో దేశీయంగా జరిగిన లావాదేవీలపై జీఎస్టీ ఆదాయం 10.7 శాతం పెరిగి రూ.1.9 లక్షల కోట్లు కాగా.. దిగుమతి చేసుకున్న వస్తువులపై జీఎస్టీ 20.8 శాతం పెరుగుదలతో రూ.46,913 కోట్లకు చేరింది. తాజా వసూళ్లపై డెలాయిట్ ఇండియా భాగస్వామి స్పందిస్తూ.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోని మొదటి నెలలో జీఎస్టీ వసూళ్లు రూ.2 లక్షల కోట్లను దాటటం బలమైన ఆర్థిక పనితీరుకు నిదర్శనంగా పేర్కొన్నారు. అంతర్జాతీయంగా నెలకొన్న అనిశ్చితి పరిస్థితుల్లోనూ భారత ఆర్థిక వ్యవస్థలోని బలాన్ని జీఎస్టీ వసూళ్లు చాటి చెబుతున్నట్లుగా చెబుతున్నారు.

# ఈ సారి వీరరాఘవరెడ్డిపైనే దాడి



**చిలుకూరు :**కొద్ది రోజుల క్రితం పతాక శీర్షికల్లో దర్శనమిచ్చిన పేరు వీర రాఘవరెడ్డి. గుర్తుకు వచ్చి.. రానట్లుగా అనిపిస్తుందా? పేరును చాలాసార్లు విన్నట్లు అనిపిస్తుందా? అయితే.. దగ్గరకు వచ్చేసినట్లే. అదేనండి.. చిలుకూరు ఆలయం అర్చకుడు రంగరాజన్ పై దాడికి పాల్పడటం ద్వారా.. తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన వీర రాఘవరెడ్డి గుర్తు ఉన్నాడు కదా? అతనిపై తాజాగా దాడి జరిగింది.చిలుకూరి అర్చకుల మీద దాడి కేసులో జైలుకు వెళ్లిన అతను.. కండీషన్ బెయిల్ మీద విడుదల కావటం తెలిసిందే. ఈ నేపథ్యంలో కోర్టు ఆదేశాల్లో భాగంగా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి సంతకాలు పెట్టి రావాల్సి ఉంది. ఎప్పటిలానే గురువారం సాయంత్రం మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లారు వీర రాఘవరెడ్డి.స్టేషన్ నుంచి బయటకు వచ్చి తిరిగి వెళుతున్న వేళలో.. అక్కడి దగ్గర్లోని టీ స్టాల్ వద్ద ఆగారు. ఇదే సమయంలో గుర్తు తెలియని 20 మంది వ్యక్తులు వీర రాఘవరెడ్డిపై దాడికి పాల్పడినట్లుగా తెలుస్తోంది. వారి నుంచి తప్పించుకున్న అతను మొయినాబాద్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి.. తనపై జరిగిన దాడిపై కంప్లైంట్ ఇచ్చారు. ఈ ఉదంతం స్థానికంగా కలకలాన్ని రేపింది.

# ఢిల్లీలో దంచికొట్టిన వాన దెబ్బకు 100 ఫ్లైట్లు ఆలస్యం



**ఢిల్లీ :**ఓవైపు దేశ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. ఉష్ణోగ్రతలు భారీగా నమోదవుతున్నాయి. మండే ఎండలతో దేశ ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్న పరిస్థితి. ఇలాంటి వేళ దేశ రాజధాని ఢిల్లీలో అనూహ్య వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ రోజు (శుక్రవారం) తెల్లవారుజామున ఢిల్లీని భారీ వర్షం ముంచెత్తింది. గంటకు 70-80 కిలో మీటర్ల వేగంతో బలమైన ఈదురుగాలులు వీస్తున్నాయి.భారీ ఎత్తున ఈదురుగాలులతో కుండపోతగా వాన కురిసింది. ఈ వర్షంతో ఢిల్లీ - ఎన్ సీఆర్ ప్రాంతం మొత్తం కాస్త ఉపశమనం లభించినప్పటికీ భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. భారీ వర్షాలతో ఢిల్లీ ఎయిర్ పోర్టులో విమానాల రాకపోకలకు అంతరాయం చోటు చేసుకుంది. తీవ్రమైన గాలి దుమారంతో పాటు దంచికొడుతున్న వానలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.దాదాపు వంద విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరో విమానాలు నలభై వరకు దారి మళ్లించారు. మరికొన్ని విమాన సర్వీసుల్ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. దీంతో విమాన ప్రయాణాల కోసం ఎదురుచూస్తున్నవేలాది మంది అవస్థలకు గురవుతున్నారు. ట్రావెల్ అలర్టుల్ని విమానయాన సంస్థలు ప్రయాణికులకు పంపుతున్నాయి. తాము ప్రయాణించాల్సిన విమానాల అప్డేట్ ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని చెబుతున్నారు. రానున్న కొన్ని గంటల్లో ఉరుములు.. మెరుపులతో కూడిన అతి భారీ వర్షం కురిసే అవకాశం ఉందంటున్నారు. ఇప్పటివరకు కురిసిన భారీ వర్షానికి ఢిల్లీలోని పలు ప్రాంతాల్ని వర్షపు నీరు ముంచెత్తింది. ఢిల్లీకి సమీపాన ఉన్న హర్యానాలోనూ భారీ వర్షాలు కురిసాయి. అనూహ్యంగా మారిన వాతావరణ పరిస్థితులతో ప్రజలు అవస్థలకు గురవుతున్నారు.

# కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం





**ఢిల్లీ :**కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయాన్ని తీసుకుంది. ఇప్పటివరకు అనుసరించిన విధానాలకు భిన్నంగా ఓటర్ల జాబితాను డైనమిక్ గా ఉంచే కొత్త విధానాన్ని రూపొందించారు. ఇప్పటివరకు ఉన్న విధానాల ప్రకారం మరణించిన ఓటర్లను క్రమపద్ధతిలో తొలగించటం జరిగేది. అందుకు భిన్నంగా కీలక నిర్ణయాన్ని తీసుకున్నారు. మరణించిన ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు వీలుగా సరికొత్త నిర్ణయాన్ని తీసుకున్నారుఎవరైనా ఓటరు మరణిస్తే.. వారికి సంబంధించిన అధికారిక సమాచారాన్ని తమకే నేరుగా వచ్చేలా రిజిస్ట్రార్ ఆఫ్ ఇండియా నుంచి మరణ జాబితాను తీసుకొచ్చే విధానానికి శ్రీకారం చుట్టింది. దీంతో.. మరణించిన వారి జాబితాతో.. ఓటరల జాబితాలోని పేర్లను పోల్చటం ద్వారా.. వారి పేర్లను డిలీట్ చేసేలా ప్లాన్ చేశారు. తాజా నిర్ణయంతో మరణించిన వారి పేర్లతో వేరే వారు దొంగ ఓట్లు వేసే అవకాశానికి చెక్ పెట్టాలన్నది కేంద్ర ఎన్నికల సంఘం ఆలోచన.దీంతో పాటు ఓటరు కార్డులో ఓటరుకు సంబంధించిన వివరాల్ని మరింత స్పష్టంగా డిస్ ప్లే అయ్యేలా జాగ్రత్తలు తీసుకోనున్నారు. ఇందుకోసం ఇప్పుడున్న డిజైన్ లో మార్పులు చేస్తున్నారు. ఇకపై పెద్ద పెద్ద అక్షరాలతో వీఐఎస్ సీరియల్ నంబరు.. ఓటరు పార్ట్ నంబరు మరింత స్పష్టంగా కనిపించేలా కొత్త డిజైన్ ఉంటుంది. ఈ మార్పుతో తమ పోలింగ్ స్టేషన్ ఎక్కడ ఉందన్న విషయాన్ని ఓటరు మరింత సులువుగా చూసుకునే వీలు ఉంటుంది.మరో ఆసక్తికర నిర్ణయం ఏమంటే.. ఓటరు కార్డులకు సంబంధించి నమోదు చేయటంతో పాటు మార్పులు చేర్పులు చేసే బీఎల్వోలకు ఒక పక్కా ఫోటో గుర్తింపు కార్డుల్ని జారీ చేయనున్నారు. వీరికి ప్రత్యేక గుర్తింపు కార్డులు ఉండటం ద్వారా.. వీరిని తేలిగ్గా గుర్తించే వీలుందని చెబుతున్నారు.

# విద్యార్థులకు తీపికబురు తెలంగాణలో 'దోస్త్' నోటిఫికేషన్ రిలీజ్




తెలంగాణలో డిగ్రీ చదవాలనుకునే విద్యార్థులకు శుభవార్త. డిగ్రీ ఆన్‌లైన్ ప్రవేశాల 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల అయ్యింది. ఈ నోటిఫికేషన్ ను రాష్ట్ర ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాలకృష్ణ రెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ శ్రీ దేవసేన కలిసి రిలీజ్ చేశారు. ఈ ప్రక్రియతో లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యలో అడుగుపెట్టనున్నారు. ప్రస్తుతం రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.ఈ క్రమంలోనే బాలకృష్ణ రెడ్డి తెలిపిన ప్రకారం.. ఈ సంవత్సరం మూడు విడతలుగా డిగ్రీ ప్రవేశాలు జరగనున్నాయని తెలుస్తోంది. మొదటి విడత దరఖాస్తుల కోసం మే 3 నుండి 21 వరకు అవకాశం ఉంటుంది. మే 10 నుండి 22 వరకు విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను వెబ్ ఆప్షన్ల రూపంలో ఎంచుకోవచ్చు. ఆ తర్వాత సీట్ల కేటాయింపు మే 29న ప్రకటించబడుతుంది. చివరగా తరగతులు జూన్ 30వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి.

# కాంగ్రెస్ తెలివే తెలివి మన్మోహన్ పేరును భలేగా వాడేశారుగా



**ఢిల్లీ :**పహల్గాం ఉగ్రదాడి వేళ.. అందరి చూపు ప్రధాని నరేంద్ర మోడీ వైపు ఉండటం తెలిసిందే. ఈ వ్యవహారంలో బీజేపీ గ్రాఫ్ భారీగా పెరిగింది. అదే సమయంలో ఉగ్రదాడికి సంబంధం ఉన్న ఏ ఒక్కరిని విడిచి పెట్టేది లేదని.. వారిని వెతికి వెతికి మరీ శిక్షిస్తామని ప్రధాని నరేంద్ర మోడీ ఓపెన్ వార్నింగ్ ఇవ్వటం తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో నెలకొన్న యుద్ధ వాతావరణంలో బీజేపీ గ్రాఫ్ అంతకంతకూ పెరుగుతున్న వేళ..అధికార పార్టీకి మించిన దేశభక్తి తమ సొంతమన్న విషయాన్ని దేశ ప్రజలకు చెప్పుకునేందుకు కాంగ్రెస్ నేతలు నానా తిప్పలు పడుతున్నారు.తాజా ఉదంతం ఆ కోవలోకే వస్తుంది. తాజాగా దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సంస్మరణ కార్యక్రమానికి హాజరయ్యారు సచిన్ పైలెట్. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. ప్రధానమంత్రిగా ఉన్న పదేళ్ల కాలంలో మన్మోహన్ సింగ్ ఎప్పుడూ పాకిస్థాన్ ను సందర్శించలేదన్నారు. ఆ దేశానికి వెళ్లటం సరికాదన్న భావనతోనే ఆ పని చేశారన్నారు. రాజకీయ జీవితంలో మన్మోహన్ దేశానికే ప్రాధాన్యాన్ని ఇచ్చారన్నారు.సచిన్ పైలెట్ మాట్లాడుతూ.. "ప్రధానిగా ఉన్నప్పుడు మన్మోహన్ ఎప్పుడూ పాక్ కు వెళ్లలేదు. అక్కడి తన సొంతూరును సందర్శించలేదు. ఆయన్ను ఎవరు ఆపారు? వాస్తవానికి చాలాసార్లు ఆయనకు ఆహ్వానం అందింది. అయినప్పటికీ వెళ్లటం సరైనది కాదని భావించి వెళ్లలేదు. మాజీ ప్రధాని వాజ్ పేయ్.. మాజీ ఉప ప్రధాని అద్వాణీ.. ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీలు దాయాది దేశ పర్యటనకు వెళ్లారు. కానీ.. సోనియా గాంధీ.. మన్మోహన్ సింగ్ లు మాత్రం పాకిస్తాన్ కు వెళ్లలేదు. ఎందుకంటే.. దేశమే ముందు అని చెప్పటం సులువు. కానీ.. ఆ మాట మీద నిలబడటం కష్టం. మన్మోహన్ మాత్రం తన రాజకీయ జీవితంలో ఈ సూత్రానికి కట్టుబడి ఉన్నారు" అంటూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఇదంతా చూస్తే.. తాజా ఉద్రిక్తతల వేళ.. కాంగ్రెస్ ను ఎవరూ పట్టించుకోని పరిస్థితి. ఇలాంటి వేళ.. తమకు మించిన దేశ భక్తులు.. దేశం గురించి ఆలోచించే పార్టీ మరేదీ లేదన్నట్లుగా చెప్పుకోవటమే సచిన్ పైలెట్ లక్ష్యంగా చెప్పొచ్చు. అంతేకాదు.. భారత్ అణుశక్తిగా ఎదగటంలో మన్మోహన్ సింగ్ కు చాలావరకు క్రెడిట్ తగ్గుతుందని పేర్కొనటం ఈ కోవలోకే వస్తుందని చెప్పాలి. మొత్తానికి మన్మోహన్ పేరుతో పాక్ విషయంలో తమకు మించి కఠినంగా ఎవరూ లేరన్న ఇమేజ్ ను సొంతం చేసుకునేందుకు కాదని చెప్పాలి.

# ఎక్స్ ప్రెస్ వే పై యుద్ధ విమానాల మెగా బల ప్రదర్శన



**ఢిల్లీ :**పహల్గాం ఉగ్రదాడి అనంతరం సరిహద్దుల్లో భారత్ పాక్ మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడిన సంగతి తెలిసిందే. మరోపక్క వరుసగా ఎనిమిదో రోజు నియంత్రణ రేఖ వెంబడి పాకిస్థాన్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని మీరుతూనే ఉంది. వారికి భారత సైన్యం గట్టిగా బదులిస్తుంది. ఈ సమయంలో భారత్ లో ఓ ఆసక్తికర పరిణామం చోటు చేసుకుంది.
అవును.. పహల్గాం దాడి అనంతరం ఓ పక్క భారత్ పాక్ మధ్య ఉద్రిక్తతలు తారాస్థాయికి చేరిన వేళ.. ఇరు దేశాల మధ్య యుద్ధ తప్పకపోవచ్చనే కామెంట్లు వినిపిస్తున్న తరుణంలో.. ఓ ఆసక్తికర పరిణామం తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా.. ఎక్స్ ప్రెస్ వేపై అత్యవసర పరిస్థితుల్లో టేకాఫ్, ల్యాండింగ్ ను యుద్ధవిమానాలు సాధన చేస్తున్నాయి.ఉత్తరప్రదేశ్ లోని షాజహాంపూర్ లోని గంగా ఎక్స్ ప్రెస్ వే పై శుక్రవారం సుమారు 3.5 కిలో మీటర్ల ఎయిర్ స్ట్రిప్ పై ఎయిర్ ఫోర్స్ యుద్ధవిమానాలు సాధన జరుగుతోంది. ఈ హైవే లో ఎయిర్ స్ట్రిప్ ను యుద్ధవిమానాల ల్యాండింగ్, టేకాఫ్ లకు అనుకూలంగా నిర్మించారు. అలా నిర్మించినవాటిలో ఇది నాలుగో హైవే కావడం గమనార్హం.రెగ్యులర్ విమానాశ్రయాల్లోని రన్ వేకు ఈ ఎక్స్ ప్రెస్ రహదారి రన్ వే ప్రత్యామ్నాయంగా ఏ మేరకు ఉపయోగపడుతుందనే అంశాలను ఈ సందర్భంగా అధికారులు పరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో ఇటు ఉదయం సాధారణ వేళల్లో, అటు రాత్రి 7 నుంచి 10 గంటల మధ్యలో.. రెండు సమయాల్లోనూ ల్యాండింగ్, టేకాఫ్ పరీక్షలు నిర్వహించనున్నారు.ఈ యుద్ధ విమానాల రాక నేపథ్యంలో యూపీ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి జాగ్రత్తలు తీసుకొంది. ఇందులో భాగంగా... సుమారు 250 సీసీ కెమెరాలను ఇన్ స్టాల్ చేసింది. గురువారం నుంచే ఈ మార్గాన్ని పూర్తిగా ఎయిర్ ఫోర్స్ కంట్రోల్ లోకి తీసుకుంది. గతంలో ఆగ్రా-లక్నో, పూర్వాంచల్, బూందేల్ ఖండ్ ఎక్స్ ప్రెస్ వేలపై ఈ సౌకర్యాలుండగా.. ఇది నాలుగో ఎక్స్ ప్రెస్ వే!కాగా.. భారీ సైనిక విమానాల బరువు, ఒత్తిడిని భరించేందుకు ప్రత్యేకంగా ఇంజనీరింగ్ చేయబడిన పదార్థాలను ఉపయోగించి ఈ ఎయిర్ స్ట్రిప్ అభివృద్ధి చేయబడింది. ప్రజా ప్రతినిధులు, సీనియర్ అధికారులు, ప్రముఖులతో పాటు అవకాశం కల్పించారు.

# గుడ్డిగా ప్రేమించే భర్తను ప్లాన్ చేసి మరీ ఏసేసింది



**బెంగళూరు :**బంధాలు.. అనుబంధాల మీద కొత్త సందేహాలు వచ్చేలా చోటు చేసుకున్న ఉదంతాలు ఈ మధ్యన ఎక్కువ అవుతున్నాయి. ఇప్పుడు ఆ కోవలోకే వస్తుందీ ఉదంతం. తెనాలిలో జరిగిన దారుణ హత్యకు సంబంధించి విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. భార్యను గుడ్డిగా ప్రేమించే భర్తను.. పరాయి వ్యక్తి మోజులో పడి.. అతడితో సంబంధం కోసం చంపేసిన దుర్మార్గ ఘటనగా దీన్ని చెప్పాలి. అసలేం జరిగిందంటే..తెనాలికి చెందిన 27 ఏళ్ల వెంకట మణి ప్రభ్వీరాజ్ కు దూరపు బంధువైన వెంకట లక్ష్మితో ఐదేళ్ల క్రితం ప్రేమ వివాహమైంది. అప్పటికే ఆమెకు పెళ్లైంది. భర్త అనారోగ్యం కారణంగా మరణించగా.. ఆమెను పెళ్లి చేసుకున్నాడు. అయితే.. వీరికి పిల్లల్లేరు. కొద్ది నెలల క్రితం వీరు పనుల కోసం బెంగళూరు వెళ్లారు. అక్కడ భవన నిర్మాణంలో పని చేయటం మొదలు పెట్టారు. ఈ సమయంలోనే పల్నాడు జిల్లా వెల్లటూరుకు చెందిన 23 ఏళ్ల కోటేశ్వరరావు పరిచయమయ్యాడు.ఇదిలా ఉంటే.. బెంగళూరులో పరిస్థితులు నచ్చక వెంకట మణి ప్రభ్వీరాజ్ తిరిగి తెనాలికి వచ్చేశాడు. వెంకటలక్ష్మి మాత్రం బెంగళూరులోనే ఉండిపోయింది. ఈ సందర్భంగా కోటేశ్వరరావుతో వెంకటలక్ష్మికి వివాహేతర సంబంధం ఏర్పడింది. వారిద్దరూ నాలుగు నెలలుగా కలిసి ఉంటున్నారు. ఆమెను తీసుకొని కోటేశ్వరరావు తన సొంతూరుకు వచ్చేశాడు. ఆ టైంలో తాను పుట్టింట్లో ఉన్నట్లుగా వెంకట లక్ష్మి భర్తకు అబద్ధాలు చెప్పేది. ఆమె మీద ఉన్న ప్రేమతో ఆమె మాటల్ని నమ్మేవాడు.సహజీవనం సమయంలో తాగి వచ్చే కోటేశ్వరరావు వెంకటలక్ష్మిని కొట్టేవాడు. దీంతో.. ఆమె అతడి నుంచి వచ్చేసి భర్త వద్దకు చేరింది. అయితే.. కోటేశ్వరరావు మాత్రం వెంకటలక్ష్మికి ఫోన్లు చేస్తూ ఉండేవాడు. అనుమానం రాకుండా ఉండేందుకు అన్నయ్య అంటూ కోటేశ్వరరావుతో మాట్లాడేది. అంతేకాదు.. భర్తతో కూడా మాట్లాడిచ్చేది. తమ బంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భావించి.. అతడ్ని తొలగించేందుకు ప్లాన్ చేశారు.కోటేశ్వరరావు బంధువు ఒకడు గుంటూరులో ఉంటాడు. అతడు.. అతడి స్నేహితుడు.. మరో మైనర్ బాలుడితో కలిపి వెంకట మణి ప్రభ్వీరాజ్ హత్యకు ప్లాన్ చేశారు. తమ పథకంలో భాగంగా ఏప్రిల్ 27న తెనాలికి వచ్చారు. వెంకట మణి ప్రభ్వీరాజ్ కు ఫోన్ చేసి పార్టీ అని చెప్పాడు. వీరి మాటల్ని నమ్మి వెళ్లిన అతడి చేత ఫుల్ గా తాగించి కత్తితో పొడిచి.. రాయితో మోది చంపేశారు. అనంతరం అతడి వద్ద ఉన్న ఫోన్ తీసుకొని పారిపోయారు.తన కొడుకు మరణం విషయంలో తమ కోడలిపై అనుమానం ఉందంటూ వెంకట మణి ప్రభ్వీరాజ్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. విచారణలో భాగంగా ఫోన్ కాల్ డేటా.. ఇతర సాంకేతికతతో సాక్ష్యాల్ని సంపాదించిన పోలీసులు వెంకటలక్ష్మి.. కోటేశ్వరరావుతో పాటు మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. తమదైన శైలిలో విచారించగా.. అసలు విషయాన్ని చెప్పేసి.. హత్య చేసిన వైనాన్ని ఒప్పుకున్నారు. భార్య వెంకటలక్ష్మిని అమితంగా ప్రేమించేవాడని.. పెళ్లైన కొత్తల్లో ఆమె పేరును ఇంగ్లిషులో పచ్చబొట్టు పొడిపించుకున్నాడని.. ఆ తర్వాత ఆమె ప్రవర్తన నచ్చక బాధ పడుతూ ఉండేవాడని పోలీసులు వెల్లడించారు. చివరకు ప్రాణంగా ప్రేమించిన చేస్తోంది.

# 'మోడీ మిస్సైల్, అమరావతి అన్ స్టాపబుల్'



**అమరావతి:**ఏపీ ప్రజల కలల రాజధాని అమరావతి పునర్నిర్మాణానికి సంబంధించిన కార్యక్రమం కోసం భారత ప్రధాని నరేంద్ర మోడీ విచ్చేశారు. తిరువనంతపురం నుంచి ప్రత్యేక విమానంలో బయల్దేరిన ఆయన.. అమరావతి 2.0 మహోజ్వల ఘట్టం వేదికపైకి చేరుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఏపీ మంత్రి నారా లోకేష్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అవును... అమరావతి పునఃనిర్మాణ సభా వేదికపై భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఏపీ సీఎం చంద్రబాబు చేరుకున్న అనంతరం మంత్రులు ప్రసంగించారు. ఇందులో భాగంగా... ఏపీ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... పహల్గాం ఉగ్రదాడి అనంతరం భారత ప్రజల్లో మరింత మనోధైర్యం నింపే మాటలు మాట్లాడారు. మోడీని భారత్ మిస్సైల్ అని అభివర్ణించారు.అమరావతి పునః నిర్మాణ సభలో "అమరావతి నమో నమః" అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన మంత్రి నారా లోకేష్... తొలుత పహల్గాం దాడి గురించి ప్రస్తావించారు. ఈ సందర్భంగా... నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని.. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరని అన్నారు.ఇదే సమయంలో... ఒక్క పాకిస్థాన్ కాదు, 100 పాకిస్థాన్ లు వచ్చినా భారత్ ను ఏమీ చేయలేరని చెప్పిన మంత్రి నారా లోకేష్... భారత్ వద్ద మోడీ అనే మిసైల్ ఉందని అన్నారు. ఈ వ్యాఖ్యలకు సభా ప్రాంగణం కరతాళ ధ్వనులతో మారుమ్రోగిపోయింది. లోకేష్ స్పీచ్ కు కు అభినందనలు వినిపించాయి!అనంతరం... ఆంధ్రప్రదేశ్ అంటే మోడీకి ప్రత్యేక అభిమానం అని చెప్పిన లోకేష్.. ఏపీ ప్రాజెక్టులకు ఆమోదం చేబుతూ ఆయన మద్దతు ఇస్తున్నారని అన్నారు. 2014లో మనల్ని మెడపట్టి గెంటేశారని.. రాజధాని లేకుండానే విడిపోయామని.. అయితే, చంద్రబాబు ఆత్మస్థైర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారని.. క్లిష్ట పరిస్థితులు చంద్రబాబుకు కొత్త కాదని అన్నారు.అయితే... చంద్రబాబుపై కోపంతో కొంత మంది రాజధానిని పక్కన పెట్టారని.. అయితే, అమరావతికి ఆంధ్రా ప్రజలంతా అండగా నిలబడ్డారని లోకేష్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదే లే అన్నారని.. ఎన్ని దొంగ కేసులు పెట్టినా, మరెన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలు మాత్రం ఆపలేదని తెలిపారు.ఈ విధంగా పట్టుదల చూపించిన రాజధాని రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నట్లు చెప్పిన లోకేష్... ఆపేదానికి, పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాధాని.. అమరావతి అన్ స్టాపబుల్ అని లోకేష్ ముగించారు. దీంతో... లోకేష్ స్పీచ్ వేరే లెవెల్ తమ్ముళ్లు!

# ఉగ్రదాడి తర్వాత సైబర్ నేరగాళ్లు ఏ స్థాయిలో రెచ్చిపోయారంటే



**జమ్మూకాశ్మీర్:**ఏప్రిల్ 22న జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో ఉగ్రవాదులు భీకర కాల్పులకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ కాల్పుల్లో 26 మంది మరణిం చారు. ఈ ఘటనతో దేశం ఒక్కసారిగా ఉలిక్కిప డింది. కశ్మీర్ లో భయానక వాతా వరణం నెలకొంది. మరోపక్క ఈ ఘటన జరిగిన తర్వాత దేశంలో సైబర్ నేరగాళ్లు ఒక్కసారిగా విచ్చల విడిగా రెచ్చిపోయారు. అవును... జమ్మూకాశ్మీర్ లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో దేశమంతా ఒక్కసారిగా ఉలిక్కిపడగా.. మరోపక్క ఆ ఘటన తర్వాత దేశంలో సైబర్ నేరగాళ్లు ఒక్కసారిగా రెచ్చిపోయారు. ఇందులో భాగంగా... ఏప్రిల్ 22 తర్వాత సుమారు 10 లక్షల సైబర్ దాడులు చోటుచేసుకున్నట్లు మహారాష్ట్ర సైబర్ విభాగం తాజాగా వెల్లడించింది.తాజాగా ఈ విషయాలపై స్పందించిన మహారాష్ట్ర సైబర్ విభాగం అడిషనల్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ యశస్వి యాదవ్... పహల్గాం ఉగ్రదాడి తర్వాత భారతదేశంలో 10 లక్షలకు పైగా సైబర్ దాడులు జరిగాయని అన్నారు. భారతీయ వెబ్ సైట్ లను లక్ష్యంగా చేసుకుని పాకిస్థాన్, ఇండోనేషియా, మొరాకో, పశ్చిమాసియా దేశాల నుంచి ఇవి జరిగాయని తెలిపారు.ఇదే సమయంలో... అనేక హ్యాకింగ్ గ్రూపులు ఇస్లామిక్ గ్రూపులుగా చెప్పుకుంటున్నాయని.. అందువల్ల ఇది సైబర్ యుద్ధం కూడా కావొచ్చని యశస్వీ యాదవ్ అన్నారు! అయితే... ఈ దాడుల్లో చాలా వాటిని మహారాష్ట్ర సైబర్ డిపార్ట్ మెంట్ తిప్పికొట్టిందని తెలిపారు. అన్ని ప్రభుత్వ విభాగాల్లో సైబర్ మౌలిక సదుపాయలను బలోపేతం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు!కాగా... ఏప్రిల్ 22న జరిగిన పహల్గాం ఉగ్రవాదుల పాశవిక దాడిలో ఒక కశ్మీరీతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన 25 మంది పర్యాటకు ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటన అనంతరం భారత్ - పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ సమయంలో.. పాకిస్థాన్ కు భారత్ దౌత్యపరమైన పలు షాకులు ఇచ్చింది.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పాక్ కు కొత్త స్ట్రోక్ మొన్న సర్జికల్ స్ట్రైక్

**ఢిల్లీ :**పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లో ఉన్న ఉగ్రవాదుల లాంచ్ ప్యాడ్ లపై నియంత్రణ రేఖను దాటి భారత సైన్యం "సర్జికల్ దాడులు" చేసిన సంగతి తెలిసిందే! ఈ ఘటన 2016 సెప్టెంబర్ 29న జరిగింది! ఉరి ఘటన జరిగినప్పటి నుంచి కసితో రగిలిపోయిన భారత ఆర్మీ.. 2016 సెప్టెంబర్ 28 రాత్రి పీఓకేలో నక్కిన ఉగ్రవాదులపై దాడికి దిగింది! అయితే ఇప్పుడు ఫైనాన్షియల్ స్ట్రైక్ మొదలుపెట్టింది!అవును.. నాడు ఉరి ఘటనకు ప్రతీకారంగా ఇండియన్ ఆర్మీ.. సర్జికల్ స్ట్రైక్ చేసిన సంగతి తెలిసిందే! ఈ నేపథ్యంలో తాజాగా పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో.. పాకిస్థాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయడమే లక్ష్యంగా భారత ప్రభుత్వం ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్ ని ప్లాన్ చేస్తోందని అంటున్నారు. దీంతో.. ఏమిటనేది ఆసక్తిగా మారింది.

ఇప్పటికే ఆర్థికమాద్యంతో కొట్టు మిట్టాడుతున్న పాక్ ను మరింతగా నలగగొట్టాలని భారత్ భావిస్తోంది. ఈ సమయంలో రెండు ఫైనాన్షియల్ స్ట్రైక్స్ ని ప్లాన్ చేస్తుందని తెలుస్తోంది. ఇందులో భాగంగా.. ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్ (ఎఫ్.ఏ.టీ.ఎఫ్) గ్రే లిస్టులోకి పాకిస్థాన్ ను తీసుకొచ్చేలా ప్రయత్నించే అవకాశాలు ఉన్నాయి.ఈ క్రమంలోనే అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐ.ఎం.ఎఫ్.) నుంచి పాకిస్థాన్ కు అందే 7 బిలియన్ డాలర్ల సహాయంపై ఆందోళనలు వ్యక్తం చేయనుంది. అదే జరిగితే... పాక్ ఇప్పట్లో తేరుకోనట్లే!



కారణం... ఈ 7 బిలియన్ డాలర్ల ఐ.ఎం.ఎఫ్. సాయంపైనే పాకిస్థాన్ భవితవ్యం ఆధారపడి ఉందని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.వాస్తవానికి.. ప్రపంచవ్యాప్తంగా ఉగ్ర కార్యకలాపాలకు నిధులు వెళ్లకుండా జీ-7 దేశాలు కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టాయి. అక్రమ మార్గాల్లో వచ్చే నగదు ఉగ్రవాదానికి ఊతం ఇస్తాయని.. చాలా వెనుక బడిన దేశాలు, అవినీతి పెరిగిపోయిన దేశాల్లో ఆర్థిక వ్యవస్థలు వీటికి ఊతమిచ్చే విధంగా ఉంటాయని.. ఇలాంటి పనులను నిరోధించడానికి ఎఫ్.ఏ.టీ.ఎఫ్. ఏర్పాటు చేశారు.పారిస్ కేంద్రంగా జీ-7 దేశాలు, ఐరోపా కమిషన్ కలిసి 1989లో దీన్ని ప్రారంభించాయి. ఇది ఐక్యరాజ్యసమితి అనుబంధ విభాగం కాదు. అయితే ఈ జీ7 (కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, యూకే, యూ.ఎస్.ఏ.) దేశాలు సంపన్నవైనవి కావడంతో ప్రపంచంలోని మిగిలిన దేశాలు ఈ నిబంధనలు అనుసరించాల్సిన పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యంలో ఎఫ్.ఏ.టీ.ఎఫ్. అనుమానాస్పద దేశాల జాబితా (గ్రే లిస్టు) లో పాక్ ను ప్రవేశపెట్టేలా చేయాలనేది భారత్ తాజా ఫైనాన్షియల్ స్ట్రైక్ గా చెబుతున్నారు. అదే జరిగితే... పాకిస్థాన్ కు విదేశీ పెట్టుబడులు రావడంతో పాటు.. ఐ.ఎం.ఎఫ్. సంస్థ నుంచి వచ్చే రుణాలు కష్టతరం కానున్నాయి. దీంతో... పాక్ పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుక మాదిరి అయిపోతుంది!ఇక రెండో విషయనికొస్తే... ఇప్పటికే పాకిస్థాన్ లో నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యులకు అందుబాటులో లేవని చెబుతున్నారు. బియ్యం, పాలు, గుడ్లు, చికెన్, కాయగూరలు, పండ్లు, పిండి మొదలైన నిత్యావసర వస్తువుల ధరలు గతంలో ఎన్నడూ లేని స్థాయిలో పెరిగిపోయాయని చెబుతున్నారు. మరోపక్క ఫార్మా ఉత్పత్తుల ఎగుమతులను భారత్ ఆపనుందని తెలుస్తోంది.

పాకిస్థాన్ తో వాణిజ్యాన్ని రద్దు చేసుకున్న అనంతరం తాజాగా టమోటాల ఎగుమతులను కర్ణాటకలోని రైతులు, వ్యాపారులు నిలిపేశారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాక్ ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారిపోబోతుందని చెబుతున్నారు. ఇది పాక్ పై భారత్ మార్కు ఫైనాన్షియల్ స్ట్రైక్ అని చెబుతున్నారు. ఐ.ఎం.ఎఫ్. రుణం కూడా ఆగితే... పాక్ పరిస్థితి వర్ణనాతీతమనే చెప్పాలి!

# ఏపీ హైకోర్టు కీలక ఆదేశం మతం మారిన రోజే ఎస్సీ హోదా మిస్



**అమరావతి:**రిజర్వేషన్ కు సంబంధించి ఒక కీలక తీర్పును వెలువరించింది ఏపీ హైకోర్టు. తమ ముందుకు వచ్చిన ఒక కేసు విచారణను ముగించిన హైకోర్టు స్పష్టమైన ఆదేశాల్ని జారీ చేసింది. ఎస్సీ వ్యక్తులు ఎవరైనా క్రైస్తవంలోకి మారితే.. మారిన రోజే అప్పటివరకు వారికి ఉన్న ఎస్సీ హోదా కోల్పోతారని స్పష్టం చేసింది. అలాంటి వారు ఎవరైనా సరే.. ఎస్సీ.. ఎస్టీ చట్టం కింద రక్షణ పొందటం ఉండదని తేల్చేసింది. ఒక చర్చి పాస్టర్ ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా ఎస్సీ.. ఎస్టీ ఎట్రాసిటీ చట్టం కింద పలువురిపై పోలీసులు కేసు నమోదు చేయటాన్ని హైకోర్టు తప్పు పట్టింది.అంతేకాదు.. చట్టాన్ని దుర్వినియోగం చేసినట్లుగా ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. అంతేకాదు.. వారిపై ఛార్జిషీట్ వేయకుండా ఉండాల్సిందని చెప్పి ఏపీ హైకోర్టు.. సదరు కేసును కొట్టేసింది. దీనికి సంబంధించిన ఉదంతానికి సంబంధించిన వివరాల్లోకి వెళితే.. తనను కులం పేరుతో దూషించి.. దాడి చేసినట్లుగా ఉమ్మడి గుంటూరు జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెంకు చెందిన పాస్టర్ చింతాడ ఆనంద్ 2021లో చందోలు పోలీసులకు కంప్లైంట్ ఇచ్చారు.ఈ ఫిర్యాదులో తమ గ్రామానికి చెందిన రామిరెడ్డితో పాటు మరో ఐదుగురు మీద ఎస్సీ చట్టంతో పాటు ఐపీసీ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారణ గుంటూరు ఎస్సీ.. ఎస్టీ కోర్టులో పెండింగ్ ఉంది. ఈ కేసును కొట్టేయాలంటూ నిందితులు 2022లో హైకోర్టు పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా జరిగిన విచారణలో పలు అంశాల్ని పిటిషనర్ తరఫు లాయర్ కోర్టు ముందుకు తీసుకొచ్చారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టించిన ఫిర్యాదుదారు పదేళ్లుగా పాస్టర్ గా పని చేస్తున్నారని.. ఈ విషయాన్ని కంప్లైంట్ లోనే పేర్కొన్న విషయాన్ని కోర్టు ముందుకు తీసుకొచ్చారు. అంతేకాదు.. క్రైస్తవంలోకి మారిన వ్యక్తికి ఎస్సీ.. ఎస్టీ చట్టం వర్తించదన్న విసయాన్ని ప్రస్తావిస్తూ.. 'రాజ్యాంగం ఆర్డర్ 1950 ప్రకారం హిందూమతాన్ని కాకుండా ఇతర మతాలను స్వీకరించిన వారు ఎస్సీ హోదాను కోల్పోతారు. కులవ్యవస్థను క్రైస్తవం గుర్తించదు. ఆ మతాన్ని స్వీకరించిన వారు ఎస్సీ హోదాను కోల్పోతారు. క్రైస్తవాన్ని స్వీకరించిన వారికి ఎస్సీ..ఎస్టీ చట్టం కింద రక్షణ ఉండదని సుప్రీంకోర్టు తీర్పులు ఇచ్చింది. వీటిని పరిగణలోకి తీసుకొని కేసును కొట్టేయాలి" అంటూ తన వాదనను వినిపించారు.వీరి వాదనకు పాస్టర్ తరఫు న్యాయవాది తన వాదనను వినిపించారు. తన పిటిషనర్ ను ఎస్సీగా గుర్తిస్తూ తహసీల్దార్ ధ్రువపత్రం ఇచ్చిన విషయాన్ని పేర్కొన్నారు.అయితే.. ఈ వాదనను పరిగణలోకి తీసుకొని న్యాయస్థానం.. మతం మారిన వారికి ఎస్సీ.. ఎస్టీ చట్టం కింద రక్షణ పొందలేరని.. నిందితులపై నమోదు చేసిన సెక్షన్లు చెల్లుబాటు కావంటూ తీర్పు ఇచ్చారు.

# భారత వినోద పరిశ్రమ రేంజ్ ఎంతో చెప్పిన ముకేశ్ అంబానీ

**ఢిల్లీ :**బోలెడన్ని ఆసక్తికర అంశాల్ని వెల్లడించారు రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ. ఆయన గ్రూపు చేసే అనేక వ్యాపారాల్లో మీడియా.. వినోద పరిశ్రమకు చెందిన సంస్థలు ఉండటం తెలిసిందే. ఇటీవల కాలంలో ఎప్పుడైనా లేని రీతిలో ఆయన భారత మీడియా.. వినోద పరిశ్రమ రేంజ్ ఎంతన్న విషయాన్ని చెప్పుకొచ్చారు. రానున్న పదేళ్లలో భారత మీడియా.. వినోద పరిశ్రమ పరిమాణం భారీగా పెరుగుతుందన్నారు.దీని మార్కెట్ ఏకంగా రూ.8.50 లక్షల కోట్లకు చేరుకుంటుందన్న అంచనాను వెల్లడించారు. ముకేశ్ అంబానీ గ్రూపునకు చెందిన నెట్ వర్కు 18తో పాటు పలు డిజిటల్ ఫ్లాట్ ఫామ్ లు.. వినోద ఛానళ్లు.. కంటెంట్ స్ట్రీమింగ్ ఫ్లాట్ ఫారాలు ఉండటం తెలిసిందే. దేశ ఆర్థిక రాజధాని ముంబయిలో 'వేవ్స్ 2025' సదస్సు జరిగింది. ఈ ప్రోగ్రాంకు హాజరైన ముకేశ్ అంబానీ పలు కీలక అంశాల్ని తన ప్రసంగంలో ప్రస్తావించారు.రాబోయే పదేళ్ల వ్యవధిలో భారత మీడియా.. వినోద పరిశ్రమ వంద బిలియన్ డాలర్ల రేంజ్ కు



చేరుకుంటుందని.. లక్షల సంఖ్యలో ఉద్యోగాల్ని క్రియేట్ చేస్తుందని చెప్పారు. అంతేకాదు.. ప్రపంచ వినోద రంగానికి భారత్ ప్రధాన కేంద్రంగా అవతరించేందుకు ఎక్కువ టైం తీసుకోదన్నారు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించిన నేపథ్యంలో దేశ మీడియా.. వినోద రంగం ప్రపంచంలోనే అగ్రగామిగా అవతరిస్తుందన్న అంచనాను వెల్లడించారు.ప్రస్తుతం భారత మీడియా.. వినోద పరిశ్రమ విలువ రూ.2.4 లక్షలకోట్లుగా పేర్కొన్నారు. వచ్చే పదేళ్లలో 100 బిలియన్ డాలర్లుగా పేర్కొన్నారు. పలువురు ఈ రంగంలోకి అడుగు పెట్టనున్నట్లు చెప్పారు. డిజిటల్ రంగంలో భారత్ అగ్రగామిగానిలుస్తుందని.. కథల క్రియేషన లో భారత్ విలక్షణత చూపుతుందని చెప్పారు. కథల్ని క్రియేట్ చేయటం.. డిజిటల్ టెక్నాలజీని మిళితం చేయటం ద్వారా.. గతానికి భిన్నమైన కంటెంట్ ను జనరేట్ చేయొచ్చన్నారు.

5 వేల ఏళ్ల నాటి చరిత్ర.. నాగరికతతో పాటు మనదైన రామాయణం.. మహాభారతం లాంటి ఇతిహాసాల నుంచి దజనకు పైగా భాషల్లో జానపద సాహిత్యం ఉందన్నారు. మన కథల్ని ప్రపంచానికి పరిచయం చేయాల్సి ఉందన్నారు. మన కథనాలు ప్రపంచ ప్రజల మనసుల్ని టచ్ చేస్తాయని చెప్పిన మాటలు ఆసక్తికరంగా మారాయని చెప్పక తప్పదు. ఒక దిగ్గజ పారిశ్రామికవేత్త భారత మీడియా.. వినోద పరిశ్రమ మీద ఇంత క్లియర్ గా మాట్లాడటం ఇదేనని చెప్పక తప్పదు.

# దట్టమైన యుద్ధమేఘాలు కమ్ముకున్న వేళ అమరికా మంత్రి ఎంట్రీ



**అమెరికా:**మనకు.. అగ్రరాజ్యం అమెరికాకు మధ్య తేడా ఏమిటో ఇట్టే అర్థమయ్యే ఉదంతంగా దీన్ని చెప్పొచ్చు. తన ప్రయోజనాలకు భంగం వాటిల్లితే చాలు.. అమెరికా ఒంటికాలి మీద ఎంతలా చెలరేగిపోతుందో తెలిసిందే. అదే.. తన దేశం మీదకు దాడికి ఎవరైనా ప్లాన్ చేసే సాహసం చేస్తే.. అంతర్జాతీయ చట్టాలు మొదలుకొని వేటిని పట్టించుకోకుండా.. అవసరమైతే ఒక దేశంలోకి ఎలాంటి సమాచారాన్ని ఇవ్వకుండా వెళ్లిపోయి.. తాను టార్గెట్ చేసే వారిని అంతం చేసే వరకు వెనుకాడదు. అలాంటి అమెరికా.. పహల్గాం ఉగ్రదాడి వేళ భారత్ – పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వేళ ఎంట్రీ ఇచ్చారు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో.తాజాగా భారత్ – పాక్ విదేశాంగ మంత్రులకు వేర్వేరుగా ఫోన్ కాల్స్ చేశారు మార్కో. రెండు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొన్న వైనంపై ఆందోలన చేస్తూ.. ఇరు దేశా లమధ్య సాధ్యమైనంత త్వరగా శాంతియుత పరిస్థితులు నెలకొనాలన్న ఆకాంక్షను వ్యక్తం చేయటం గమనార్హం. ఈ రెండు దేశాల మధ్య మధ్య ఉద్రిక్తతలు పెరగటం ఎవరికి మేలు చేయదన్న ఆయన.. ఘర్షణ వాతావరణం సమిసిపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.భారత విదేశాంగ మంత్రి జై శంకర్ కు ఫోన్ చేసిన అమెరికా విదేశాంగ మంత్రి.. పహల్గాం ఉగ్రదాడిలో 26 మంది పర్యాటకులు మరణించటం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేస్తూ.. ఉగ్రవాదంపై జరిగే పోరులో భారత్ కు తమ సహకారం ఉంటుందని స్పష్టం చేశారు. అదే సమయంలో రెండు దేశాలు ఉద్రిక్తతలు తగ్గే అంశంపై కలిసి పని చేయాలని చెప్పారు. పూర్తిస్థాయిలో సంయమనం పాటించాలన్నారు.అమెరికా విదేశాంగ మంత్రికి జై శంకర్ బదులిస్తూ.. పహల్గాం దాడికి పాల్పడిన ముష్కరలను.. వారి వెనకున్న అసలైన కుట్రదారులను చట్టం ముందు నిలబెట్టి శిక్షించక తప్పదని చెప్పినట్లుగా ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు. మరోవైపు పాకిస్థాన్ ప్రధానమంత్రి షెహబాజ్ షరీఫ్ తో మాట్లాడుతూ.. భారత్ తో నేరుగా సంప్రదింపులు జరుపుతూ ఉద్రిక్తతలు సడలిపోయేలా చర్యలు చేపట్టాలని హితవు పలికారు.పహల్గాంలో 26 మందిని పొట్టన పెట్టుకున్న ముష్కరులకు సరైన శిక్షపడేలా భారత్ కు సహకారం అందించాలని చెప్పటంతో పాటు.. పాక్ నుంచి నిర్మాణాత్మక చర్యల్ని తాము కోరుకుంటున్నట్లుగా పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్పందించిన పాక్ ప్రధాని.. పహల్గాం ఉదంతంతో తమకు సంబంధం లేదన్న ఆయన.. ఉద్రిక్తతలు పెంచేలా ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా భారత్ ను కట్టడి చేయాలని కోరినట్లుగా తెలుస్తోంది. సింధుజలాల ఒప్పందాన్ని భారత్ నిలిపివేయటాన్ని షెహబాజ్ షరీఫ్ తప్పు పడుతూ.. ఒప్పందాన్ని ఏకపక్షంగా నిలిపేయటం చెల్లదన్నారు. మొత్తంగా చూస్తే..ఇరుదేశాల మధ్య కమ్ముకున్న దట్టమైన యుద్ధ మేఘాల్ని ఫోన్ కాల్ తో కాస్త పలుచనయ్యే ప్రయత్నాన్ని అమెరికా విదేశాంగ మంత్రి చేసినట్లుగా చెప్పొచ్చు.

# ఇప్పటికీ నో సీక్రెట్ 2011 కుల గణన వెనుక అసలు కథ

**హైదరాబాద్ :**కులగణన చేయాలనే డిమాండ్ ఎప్పటి నుంచో ఉంది. అయితే, 2025లో జరిగే జనాభా లెక్కల్లో కులగణన కూడా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. కానీ, 2011లో కూడా కులగణన జరిగిందని, ఆ లెక్కలను మాత్రం ఇప్పటివరకు ప్రజలకు తెలియజేయలేదు. అసలు అప్పుడు ఏం జరిగిందో ఇప్పుడు తెలుసు కుందాం.భారతదేశంలో బ్రిటిష్ పాలన కాలంలో జనాభా లెక్కలు తీయడం మొదలైంది. 1872లో మొదటిసారిగా జనాభా లెక్కలు సేకరించారు. ఆ తర్వాత 1931 వరకు ఆంగ్లేయులు జనాభా లెక్కల్లో కులాల వివరాలను కూడా నమోదు చేశారు. 2010లో పెద్ద సంఖ్యలో పార్లమెంటు సభ్యులు కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. అప్పుడు దేశంలో కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రభుత్వం దీనికి అంగీకరించడంతో 2011లో కులగణన జరిగింది. అయితే, ఆ సమయంలో సేకరించిన కులాల గణాంకాలను మాత్రం ప్రజలకు అందుబాటులో ఉంచలేదు. ఆ సమయంలో కులాల లెక్కల్లో చాలా తప్పులు దొర్లాయని చెబుతారు. చాలా మంది ప్రజలు తమ కుల గుర్తింపును వేర్వేరుగా పేర్కొన్నారు. కొందరు ఉపకులాలను తెలియజేస్తే, మరికొందరు తమ సామా జిక వర్గాన్ని కులంగా గుర్తించారు. 2022లో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో దీని గురించి మాట్లాడింది. 2011 కులగణన గణా ంకాలను విడుదల చేసే ఆలోచన ప్రభుత్వానికి లేదని స్పష్టం చేసింది. అదేవిధంగా, 2021లో సుప్రీ ంకోర్టులో దాఖలు చేసిన ఒక అఫిడవిట్లో కేంద్ర ప్రభుత్వం 2011లో జరిగిన కులగణనలో అనేక లోపాలు ఉన్నాయని పేర్కొంది.

# చేనేత కార్మికులకు గుడ్‌న్యూస్



**హైదరాబాద్ :**తెలంగాణలోని చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలోని చేనేత కార్మికులకు అసలు, వడ్డీ కలిపి రూ.లక్ష వరకు రుణమాఫీ చేయాలని నిర్ణయించింది. ఈ పథకంలో భాగంగా 2017 ఏప్రిల్ 1వ తేదీ నుంచి 2024 మార్చి 31 వరకు అన్ని బ్యాంకులు, జిల్లా సహకార కేంద్ర బ్యాంకుల్లో వ్యక్తిగతంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి, కార్యనిర్వహణ మూలధనం, ఇతర వృత్తి సంబంధిత కార్యకలాపాల కోసం రుణాలు తీసుకున్న వారికి మాత్రమే వర్తిస్తుందని రాష్ట్ర చేనేతశాఖ స్పష్టం చేసింది.ప్రధానమంత్రి రోజ్‌గార్ యోజన, చేనేత క్రెడిట్ కార్డుల కింద తీసుకున్న రుణాలను కూడా మాఫీ చేయనున్నట్లు వెల్లడించింది. రుణమాఫీ అమలుపై రాష్ట్ర చేనేతశాఖ ముఖ్య కార్యదర్శి శైలజారామయ్యర్ మార్గదర్శకాలు జారీ చేశారు. రుణమాఫీ అనంతరం చేనేత కార్మికులు కోరుకుంటే మళ్లీ ఆమేరకు రుణాన్ని బ్యాంకులు మంజూరు చేస్తాయి.ఎవరైనా కార్మికులు ప్రస్తుతం చేనేత కార్యకలాపాల్లో లేకపోయినా, వారి ఖాతాలు నిరర్థక ఆస్తుల ఖాతా(ఎన్‌పీఏ) కింద ఉన్నా.. మళ్లీ రుణాలు రావు. ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి సత్వరమే అర్హులైన చేనేత కార్మికుల రుణమాఫీకి అన్ని జిల్లాల ఏడీలు చర్యలు తీసుకోవాలని మార్గదర్శకాల్లో శైలజారామయ్యర్?వెల్లడించారు. దీనికి బ్యాంకులు సహకరించాలి కోరారు.కాగా, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉండే జిల్లాస్థాయి కమిటీలో డీసీసీబీ సీఈవో, చేనేతశాఖ ఆర్‌డీడీ, లీడ్ బ్యాంక్ మేనేజర్, నాబార్డు డీజీఎం, పరిశ్రమల శాఖ జీఎం, జిల్లా సహకార అధికారి సభ్యులుగా ఉంటారు. చేనేత శాఖ ఏడీ కన్వీనర్‌గా ఉంటారు. జిల్లా పరిధిలో చేనేత కార్మికులు నిర్దిష్ట కాలంలో రుణాలు పొందిన వివరాలను శాఖ ఏడీలు బ్యాంకర్ల నుంచి తీసుకోవాలి. వాటి ఆధారంగా కార్మికులవారీగా క్లెయిమ్‌లను తయారు చేసి జిల్లాస్థాయి కమిటీ ఆమోదం కోసం పంపించాలి.జిల్లాస్థాయి కమిటీ ఆమోదం తర్వాత రాష్ట్ర స్థాయి కమిటీకి ప్రతిపాదనలు పంపిస్తారు. చేనేతశాఖ డైరెక్టర్ అధ్యక్షత వహించే ఈ కమిటీలో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ, టెస్కాబ్, నాబార్డు రాష్ట్రస్థాయి అధికారులు సభ్యులుగా ఉంటారు. అదనపు డైరెక్టర్ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. జిల్లాస్థాయి కమిటీ నుంచి వచ్చిన ప్రతిపాదనలను రాష్ట్రస్థాయి కమిటీ ఆమోదించిన తర్వాత రుణమాఫీ మొత్తం ఆయా చేనేత కార్మికుల ఖాతాల్లో జమ అవుతుంది. అనంతరం బ్యాంకర్లు ఎలాంటి బకాయిల్లేవని(నో డ్యూస్) ఇస్తారు

## హైదరాబాద్‌కు మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్‌పర్సన్ సీఈవో

**హైదరాబాద్ :**మిస్ వరల్డ్ 2025 పోటీల కోసం తెలంగాణలోని హైదరాబాద్ నగరం ముస్తాబవుతుంది. ఈనెల 7 నుంచి 31 వరకు పోటీలు కొనసాగనున్నాయి. పోటీల్లో మొత్తం 120 దేశాల నుంచి యువతులు పాల్గొననున్నారు. ఈ క్రమంలోనే మిస్ వరల్డ్ లిమిటెడ్ చైర్‌పర్సన్, సీఈవో జూలియా ఈవేలిన్ మోర్లీ ఇవాళ ఉదయం



నగరానికి చేరుకున్నారు. ఈ మేరకు ఆమెకు శంషాబాద్ ఎయిర్ పోర్టులో సాంప్రదాయ రీతిలో అధికారులు ఘన స్వాగతం పలికారు.ఈ మిస్ వరల్డ్ పోటీల నిర్వహణపై జరుగుతున్న ఏర్పాట్లు, మిస్ వరల్డ్ కంటెండర్స్ పర్యటించే వివిధ ప్రాంతాలలో చేపట్టిన ఏర్పాట్లు.. పలు ఈవెంట్లకు సంబంధించిన అంశాలపై జూలియా మోర్లి సంబంధిత ఏజెన్సీలు, వివిధ విభాగాలతో సమీక్షించనున్నారు. తెలంగాణ ప్రభుత్వంతో ఈ భాగస్వామ్యం కుదుర్చుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.ఇక ఇప్పటికే ఈ కార్యక్రమం కోసం తీసుకోవాల్సిన ఏర్పాట్లు, భద్రతా చర్యలు, సాంస్కృతిక ప్రదర్శనలు, పట్టణ అభివృద్ధి సహా పలు అంశాలపై సీఎం రేవంత్ రెడ్డి.. అధికారులు, మంత్రులతో సమగ్రంగా చర్చ జరిపారు. ఈ పోటీల కోసం విదేశాల నుంచి వచ్చే కంటస్టెంట్స్, గ్లోబల్ అతిథులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా కార్యక్రమం కోసం ఏర్పాట్లు చేయాలని సీఎం ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. ఎయిర్‌పోర్ట్ నుంచి హోటళ్ల వరకూ ప్రత్యేక వీఐపీ వాహనాలు, వెల్కమ్ టీంలను ఏర్పాటు చేయాలని, గెస్ట్‌లు గమ్యం చేరే సమయానికి ప్రతి విషయాన్ని ప్రొఫెషనల్‌గా నిర్వహించాలని సూచించారు.అంతే కాకుండా పోటీలలో పాల్గొనేవారికి తెలంగాణ సంస్కృతిని పరిచయం చేసే విధంగా హోటళ్లలో 'వెల్కమ్ కిట్స్', స్పెషల్ మెనూలు, పర్సనలైజ్డ్ హాస్పిటాలిటీని అందించాలన్నారు. మహిళలకు సురక్షితమైన వాతావరణం కల్పించేందుకు హోటళ్ల వద్ద ప్రత్యేక భద్రతా బలగాలు, మహిళా పోలీస్‌లు అందుబాటులో ఉండాలన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు భద్రతా ప్రణాళికలు రూపొందించాలని సీఎం స్పష్టం చేశారు. మరోవైపు తెలంగాణలో చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. అతిథులకు భాషా సమస్యలు తలెత్తకుండా ట్రాన్స్‌లేటర్స్, ఇంటర్‌ప్రెటర్స్‌ను నియమించాలన్నారు.

## పదో తరగతి ఫలితాల్లో ప్రతిభ విద్యార్థులకు ఉచితంగా విమాన ప్రయాణం



**అనంతపురం:**పేద విద్యార్థులను చదువుల్లో ప్రోత్సహి ంచేందుకు ఆ అధికారి తాపత్రయం అంతా ఇంతా కాదు. పదో తరగతి చదువుతున్న ఆ విద్యార్థులకు మంచి మార్కులు సాధిస్తే ఉచితంగా విమాన ప్రయాణం కల్పిస్తానని మాటి చ్చాడు. పదోతరగతి ఫలితాల్లో ఆ విద్యార్థులు సత్తా చాటారు. దీంతో ఆ అధికారి ఇచ్చిన మాటను నిలబెట్టు కున్నారు.విషయం ఏంటంటే.. అనంతపురం జిల్లాలో ఇటీవల విడుదలైన పదో తరగతి ఫలితాల్లో సత్తాచాటిన ప్రతిభావంతులకు ఎంఈఓ ఇచ్చిన హామీ నిలబెట్టుకున్నారు. జిల్లాలోని బెళుగుప్ప మండలంలో పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 550 మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను.. ఉచితంగా విమాన ప్రయాణం చేయిస్తానని ఎంఈఓ మల్లారెడ్డి హామీ ఇచ్చారు. ఈ క్రమంలో ఇటీవల విడుదలైన ఫలితాల్లో ఆ విద్యార్థులు సత్తా చాటారు. అందరికీ 550 కుపై గా మార్కులు వచ్చాయి. దీంతో మల్లారెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారు.బెళుగుప్ప మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య నభ్యసించే విద్యార్థులకు ఆ మండల ఎంఈఓ మల్లారెడ్డి బంపర్ ఆఫర్ ప్రకటించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉచితంగా విమాన ప్రయాణం చేయిస్తానని మాటిచ్చారు. దీంతో ఇందు, లావణ్య, ఈశ్వరి, అర్చన, మధుశ్రీ అనే విద్యార్థినిలు 550కి పైగా మార్కులు సాధించారు. పరీక్షల ముందు, విద్యార్థుల ప్రోత్సాహం కోసం ఎంఈఓ మల్లారెడ్డి ఒక హామీ ఇచ్చారు. ఫలితాలు వెలువడిన వెంటనే విద్యార్థినులు ఈ విజయాన్ని తెలుసుకుని ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

## కళ్లల్లో కారంపొడి కొట్టి రూ.50,000 కొట్టేశాడు

**ఉత్తరప్రదేశ్ :**ఓ మొబైల్ షాప్ లోకి ఓ వ్యక్తి తలపై హుడీ ధరించి, ముఖానికి మాస్క్ పెట్టుకుని ఎంట్రీ ఇచ్చాడు. ఎండకు హుడీ, హెల్త్ కోసం మాస్క్ అని ఆ షాప్ యజమాని భావించి ఉండొచ్చు. అనంతరం సెల్ ఫోన్ రీఛార్జ్ అడిగిన సదరు వ్యక్తి.. కళ్లు మూసి తెరిచే లోపు షాపు యజమాని కళ్లల్లో కారం జల్లి, కౌంటర్ లో డబ్బులు ఎత్తుకెళ్లిపోయాడు.అవును... సినిమా పక్కీలో జరిగినట్లుగా అనిపించిన ఓ ఘటన తాజాగా వెలుగులోకి వచ్చింది. మొబైల్ ఫోన్ రీఛార్జ్ కోసం అని షాపుకి వెళ్లిన వ్యక్తి ఉన్న పలంగా కారం పౌడర్ చల్లడం, దోపిడీ చేయడం, అక్కడ నుంచి పారిపోవడం చకచకా జరిగిపోయాయి. ఇదంతా సీసీటీవీ కెమెరాల్లో రికార్డ్ అయ్యింది. ఈ వీడియో హల్ చల్ చేస్తుంది.వివరాల్లోకి వెళ్తే... ఉత్తరప్రదేశ్ లోని బిజ్నోర్ లోని చాంద్ పూర్ లో గల అంబేద్కర్ చౌక్ లో సుహైల్ అనే వ్యక్తికి సంబంధించిన ఓ మొబైల్ దుకాణం ఉంది. ఈ సమయంలో ఓ వ్యక్తి కస్ట్ మర్ గా నటిస్తూ దుకాణంలోని ప్రవేశించాడు. అనంతరం.. మొదట రూ.19 మొబైల్ రీఛార్జ్ అడిగాడు, తర్వాత రూ.29కి మరో రీఛార్జ్ తీసుకున్నాడు.ఈ సమయంలో డబ్బులు ఉంచే టెబుల్ సొరుగు తెరిచాడు షాపు వ్యక్తి సుహైల్. దీంతో.. తన జాకెట్ నుంచి కారంపోడిని తీసి సుహైల్ కళ్లల్లోకి విసిరాడు ఆ వ్యక్తి. ఆ గందరగోళంలో వెంటనే డబ్బులు పెట్టే సొరుగులో చెయ్యి పెట్టి సుమారు రూ.50,000 తీసుకొని అక్కడి నుంచి పారిపోయాడు. ఈ సమయంలో సుహైల్ అతన్ని వెంబడించినా ఫలితం దక్కలేదు.



## దగ్గుబాటి సురేశ్ కు షాక్ రామానాయుడు స్టూడియోస్ పై తేల్చేసిన సుప్రీం కోర్టు



**విశాఖ** :ప్రముఖ సినీ నిర్మాత, సురేశ్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేశ్ కు ఇవాళ సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విశాఖలో రామనాయుడు స్టూడియోస్ ఏర్పాటు కోసం ప్రభుత్వం నుంచి భూములు తీసుకుని వాటిలో కొంత భాగం ఇతర అవసరాలకు వాడుకున్న వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంతో సాగుతున్న పోరులో సురేశ్ ప్రొడక్షన్స్ కు షాక్ తప్పలేదు. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వ నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది.విశాఖలోని రామానాయుడు స్టూడియోస్ కు గతంలో కేటాయించిన భూముల్లో 14 ఎకరాల మేర ఇతర అవసరాలకు వాడుకునేందుకు గత వైసీపీ సర్కార్ అనుమతి ఇచ్చింది. అయితే దీన్ని గతేడాది అధికారంలోకి వచ్చిన కూటమి సర్కార్ ఎందుకు రద్దు చేయకూడదో చెప్పాలని నోటీసులు ఇచ్చింది. దీనిపై విచారణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో సురేశ్ ప్రొడక్షన్స్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది.ఏపీ ప్రభుత్వం సురేశ్ ప్రొడక్షన్స్ కు విశాఖ రామానాయుడు స్టూడియోస్ భూముల వాడకం విషయంలో జారీ చేసిన నోటీసుల్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు ఇవాళ విచారణ జరిపింది. సుప్రీంకోర్టులోని జస్టిస్ అభయ్ ఓకా ధర్మాసనం ఈ కేసులో మధ్యంతర ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించింది. దీనిపై సంబంధిత కోర్టులోనే తేల్చుకోవాలని సూచించింది. దీంతో సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ ను వెనక్కి తీసుకునేందుకు సురేశ్ ప్రొడక్షన్స్ అనుమతి కోరింది. సుప్రీంకోర్టు అనుమతి ఇవ్వడంతో ఈ పిటిషన్ ను సురేశ్ ప్రొడక్షన్స్ వెనక్కి తీసుకుంది.రామనాయుడు స్టూడియోస్ కు గతంలో కేటాయించిన భూముల్లో ఇతర అవసరాలకు వాడుతున్న భూముల్ని రద్దు చేయాలని ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయించింది. ఈ మేరకు వివరణ ఇవ్వాలని సురేశ్ ప్రొడక్షన్స్ కు నోటీసులు కూడా ఇచ్చింది.. ఇప్పుడు దీనిపై సుప్రీంకోర్టు కూడా జోక్యానికి నిరాకరించిన నేపథ్యంలో ఏపీ ప్రభుత్వం ఏం చేయబోతోందన్న దానిపై ఉత్కంఠ నెలకొంది.

## ప్రధానికి అరుదైన స్వాగతం 'ఐరన్' శిల్పాలు, చారిత్రక ఘట్టం




**అమరావతి:**అమరావతిలో పండుగ వాతావరణం కనిపిస్తోంది. ప్రధాని మోదీ గన్నవరం చేరుకున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో అమరావతి సభా వేదిక వద్దకు చేరుకుంటారు. ప్రధానికి అరుదైన స్వాగతం లభించింది. అమరావతి పనుల రీ లాంఛ్ సభ కోసం ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఏర్పా ట్లు చేసింది. భారీగా రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి ప్రజలు తరలి వచ్చారు. భారీ జన సంద్రం కనిపిస్తోంది. ఇక, ఈ వేడుక వేళ ఎన్నో ప్రత్యేకతలు కనిపిస్తున్నాయి. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన ఐరన్ శిల్పాలు ఆకట్టుకుంటున్నాయి.రాజధాని అమరావతి పునః ప్రారంభోత్సవానికి రంగం సిద్ధమైంది. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రజలు రాజధాని ప్రాంతానికి చేరుకుంటున్నారు. సభావేదిక వద్ద ఏర్పాటు చేసిన శిల్పాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బుద్ధుడు, కాలచక్రం, ఎన్టీఆర్, ప్రధాని నరేంద్రమోదీ విగ్రహాలతో పాటు మేక్ ఇన్ ఇండియా లోగో ఆకట్టుకుంటున్నాయి. దీంతో పాటు 'అమరావతి' అక్షరాలను రూపొందించారు. వీటిని ఐరన్ స్క్రాప్‌తో శిల్పి కాటూరి వెంకటేశ్వరరావు తీర్చిదిద్దారు. వీటిని చూసేందుకు పెద్ద సంఖ్యలో జనం ఆసక్తి చూపుతున్నారు. ఆ విగ్రహాల వద్ద సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేస్తున్నారు.రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి సగర్వంగా ముస్తాబైంది. అమరావతి పునఃప్రారంభం పేరిట ప్రభుత్వం భారీ ఎత్తున కార్యక్రమం నిర్వహిస్తుండగా రాజధానిలోని వెలగపూడిలో దాదాపు 276 ఎకరాల్లో అట్టహాసంగా ఏర్పాట్లు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా ఈ సభకు హాజరై రాజధాని పనులు పునః ప్రారంభించనున్నారు. ఈ పనుల ప్రారంభానికి ప్రతీకగా అమరావతి పైలాన్ ను ఆవిష్కరించనున్నారు. మొత్తంగా రాజధాని పనులు సహా 57,940 కోట్ల రూపాయల మేర ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ప్రధాని మోదీకి అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ స్వాగతం పలకనున్నారు. ఇక, పనుల రీ లాంఛ్ పైలాన్ ఆవిష్కరణ ద్వారా సభ ప్రారంభం కానుంది.

## తెలుగు రాష్ట్రాలకు రెండు వందేభారత్ స్లీపర్లు



**హైదరాబాద్** :తెలుగు రాష్ట్రాల రైల్వే వ్యవస్థలో కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది సరి కొత్త టెక్నాలజీతో రూపు దిద్దుకుంటున్న వందేభారత్ స్లీపర్ రైళ్లు పట్టాలెక్కేందుకు సిద్ధమయ్యాయి. తొలి విడతలో నే ఈ రైళ్లను తెలుగు రాష్ట్రాలకు కేటాయిం చేందుకు సూత్రప్రాయంగా ఆమోదం లభి ంచింది. తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న వందేభారత్ రైళ్లకు ఆదరణ పెరుగుతోంది. దీంతో, దూరపు ప్రయాణాల కోసం వందేభారత్ స్లీపర్ ను కేటాయించాలని రెండు రాష్ట్రాల ఎంపీలు రైల్వే శాఖ పైన ఒత్తిడి పెంచుతున్నారు. దీంతో, రెండు వందేభారత్ స్లీపర్ ఖాయమైనట్లు సమాచారం.పెరుగుతున్న డిమాండ్‌దేశ వ్యాప్తంగా వందేభారత్ రైళ్లు ప్రస్తుతం 136 మార్గాల్లో నడుస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో అయిదు రైళ్లు కొనసాగుతున్నాయి. అయితే, వందేభారత్ స్లీపర్ కోసం తెలుగు రాష్ట్రాల నుంచి డిమాండ్ పెరుగుతోంది. వందేభారత్ స్లీపర్ రైళ్లు తొలి విడతగా 9 సర్వీసులు ప్రారంభించేలా నిర్ణయం చేసారు. అందులో తెలుగు రాష్ట్రాలకు రెండు కేటాయించేలా నిర్ణయించినట్లు సమాచారం. వీటికి సంబంధించి రూట్ పైనా స్పష్టత వచ్చింది. ఈ రైళ్లలో ఏపీ ఫస్ట్ క్లాస్, సెకండ్ క్లాస్ ఏసీ, ఏసీ త్రీ టైర్ అందుబాటులో ఉంటాయి.

## ఈ కూల్ డ్రింక్స్ తాగితే గుండెకు ముప్పు..



**హైదరాబాద్** :వేసవి వచ్చిందంటే చాలు.. గొంతు తడారిపోకుండా, శరీరం చల్లబడాలని చాలా మంది ముందుగా వెతుక్కునేది కూల్ డ్రింక్స్ (శీతల పానీయాలు) కోసమే. క్షణాల్లో ఇవి ఇచ్చే తక్షణ ఉపశమనం మనల్ని ఎంతగానో ఆకట్టుకుంటుంది. పార్టీలైనా, సినిమాలైనా, స్నేహితులతో కబుర్లైనా.. పక్కన ఓ కూల్ డ్రింక్ బాటిల్ ఉండాల్సిందే అన్నంతగా ఇవి మన జీవనశైలిలో భాగమైపోయాయి. కానీ.. ఇవి మన ఆరోగ్యానికి, ముఖ్యంగా మన గుండెకు మంచివేనా? ఈ శీతల పానీయాల వెనుక దాగి ఉన్న ప్రమాదం ఏమిటి?కూల్ డ్రింక్స్ రుచిగా ఉండటానికి ప్రధాన కారణం వాటిలో ఉండే అధిక మొత్తంలో చక్కెర మరియు కార్బోనేషన్. ఒక్క మీడియం సైజ్ కూల్ డ్రింక్ బాటిల్‌లో దాదాపు 7 నుండి 10 టీస్పూన్ల వరకు చక్కెర ఉండవచ్చంటే మీరు నమ్మగలరా? ఇది మనం ఒక రోజులో తీసుకో వాల్సిన చక్కెర పరిమాణం కంటే చాలా రెట్లు ఎక్కువ. ఈ అదనపు చక్కెర , ఖాళీ కేలరీలు . ఇవి కేవలం శక్తినిచ్చేవి, పోషకాలు లేనివి. కనుక ఇది మన శరీరంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావం చూపుతాయి.బరువు పెరగడం , ఊబకాయం: కూల్ డ్రింక్స్ ద్వారా కొవ్వుగా మారుతుంది.

# విశాఖ రామానాయుడు స్టూడియోస్‌కు సుప్రీం షాక్



**విశాఖ:**విశాఖ బీచ్ రోడ్ లో రామానాయుడు స్టూడియోస్ కోసం కేటాయించిన భూముల్లో కొంత భాగాన్ని వ్యాపార ప్రయోజనాల కోసం రియల్ వెంచర్లు వేసారంటూ వివాదం చెలరేగిన సంగతి తెలిసిందే. ఈ భూముల్ని కేవలం సినిమా షూటింగులు, వినోద రంగం కోసం కేటాయించగా, నిబంధనలకు విరుద్ధంగా వ్యాపారం చేయాలనుకోవడాన్ని సవాల్ చేస్తూ వుడా(విశాఖ అర్బన్ అథారిటీ-కలెక్టరేట్) అధికారిక బృందం షోకాజ్ జారీ చేసింది.గత వైకాపా ప్రభుత్వ హయాంలో సురేష్ ప్రొడక్షన్స్ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిందని, గత ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేయాలని ప్రస్తుత ప్రభుత్వం షోకాజ్ నోటీస్ జారీ చేసింది. అయితే దీనిని సురేష్ ప్రొడక్షన్స్ సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన జస్టిస్ అభయ్ ఎస్.ఓకా ధర్మాసనం పిటిషన్ లో జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. మధ్యంతర ఉపశమనం కుదరదని తేల్చి చెప్పింది. అవసరమైతే ప్రభుత్వ షోకాజ్ నోటీస్ పై స్థానిక కోర్టును ఆశ్రయించాలని సుప్రీం తీర్పునిచ్చింది. మరోవైపు పిటిషన్ ను ఉపసంహరించుకుంటామని సురేష్ ప్రొడక్షన్స్ దిగి రాగా, దానికి సుప్రీం అనుమతించింది.

విశాఖలో సినీపరిశ్రమ వృద్ధి కోసం:ఈ కేసులో పూర్వాపరాలను పరిశీలిస్తే.. విశాఖలో సినీపరిశ్రమ అభివృద్ధి ధ్యేయంగా, వైజాగ్ రామానాయుడు స్టూడియోస్ కోసం 34.44 ఎకరాల భూమిని నాటి ప్రభుత్వాలు కేటాయించిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఈ స్టూడియోలో షూటింగులు జరుగుతున్నాయి. అయితే ఈ భూమిలో 15.17 ఎకరాలలో నివాస స్థలాల లేఅవుట్ కోసం అనుమతి పొందేందుకు వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రయత్నించినందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం .. సురేష్ ప్రొడక్షన్ ప్రైవేట్ లిమిటెడ్‌కు షోకాజ్ నోటీసు జారీ చేసింది.స్టూడియో కోసం ఇచ్చిన భూమిని కేవలం సంబంధిత ప్రయోజనాలకు మాత్రమే ఉపయోగించాల్సి ఉండగా, నివాస స్థలాలుగా మార్చడం కుదరదంటూ విశాఖపట్నం తూర్పు ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్.పి.ఎల్) దాఖలు చేశారు. ఫిబ్రవరిలో జారీ చేసిన తాత్కాలిక ఉత్తర్వులలో స్టూడియో కోసం కేటాయించిన భూమిని మరే ఇతర ప్రయోజనాలకు ఉపయోగించరాదని సుప్రీంకోర్టు పేర్కొంది. రెవెన్యూ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆర్.పి. సిసోడియా ఏప్రిల్ 3న ఆదేశాలు జారీ చేస్తూ విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌ను 15.17 ఎకరాల భూమికి సంబంధించి అన్యాక్రాంతదారునికి షోకాజ్ నోటీసు జారీ చేయాలని ఆదేశించారు. సురేష్ ప్రొడక్షన్స్ తన వాదనను వినిపించడానికి ఈ కేసులో అవకాశం కల్పించారు. సురేష్ ప్రొడక్షన్ ప్రై. లిమిటెడ్ నుండి భూవినియోగంలో మార్పులు కోరుతూ వచ్చిన ఎటువంటి దరఖాస్తులను స్వీకరించవద్దని విశాఖపట్నం మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ (వీఎంఆర్‌డిఏ) కమిషనర్, గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) కమిషనర్‌లను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా వారు ఎలాంటి మార్పులు చేసినా అది చట్టబద్ధం కాదని పేర్కొన్నారు.

# అమరావతికి శుభదినం ఆంధ్రులకు పర్వదినం



**అమరావతి:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో మహోనంత ఘట్టం నేడు ఆవిష్కృతం అవుతోంది. ఆంధ్రుల ఆశలకు, ఆకాంక్షలకు కేంద్రమైన రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర నమూమూలల నుంచి ప్రజలు తరలివస్తున్నారు.అవును... గత టీడీపీ ప్రభుత్వ హయాంలో కేవలం 58 రోజుల వ్యవధిలో రైతుల నుంచి 34 వేలకు పైగా ఎకరాల్ని భూసమీకరణ చేయగా.. సుమారు పదేళ్ల క్రితం 2015 అక్టోబర్ 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం నేడు మొదలు కానుంది.ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాయలసీమ, ఉత్తరాంధ్రతో పాటు ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణా, గుంటూరుల నుంచి టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు, కార్యకర్తలు తరలిస్తుండటంతో రాజధాని ప్రాంతంలో సరికొత్త సందడి వాతావరణం నెలకొంది. మరోపక్క.. రాజధాని పరిధిలోని తుళ్లూరు రైతులు, మహిళలు ఈ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు.ఈ విధంగా రాష్ట్రానికి నడిబొడ్డున, అన్ని ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉండేలా అమరావతిని నిర్మిస్తూనే.. వివిధ ప్రాంతాల్ని ఏకకాలంలో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు అమలుచేస్తోంది. ఇందులో భాగం గా.. విశాఖ, తిరుపతిలను మెగాసిటీలుగా.. విశాఖను ఆర్థిక రాజధానిగా.. రాయలసీమను ఆటోమొబైల్ జోన్ గా ప్రకటి ంచింది.రైతుల మహత్తర పోరాటం... అమరావతి చరిత్రలో ఓ అధ్యాయం!:రాష్ట్రానికి మూడు రాజధానుల్ని ప్రకటిస్తూ 2019 డిసెంబర్ లో అప్పటి ముఖ్యమంత్రి జగన్.. అసెంబ్లీలో ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. దీంతో... దానికి నిరసనగా డిసెంబర్ 18 నుంచి రాజధాని రైతులు ఉద్యమించారు. అన్ని సమస్యలను అధిగమిస్తూ 1,631 రోజులు పోరాటం చేశారు. వారి పోరాటాన్ని కోవిడ్ తో పాటు తుపానులు, ప్రకృతి విపత్తులు ఆపలేకపోయాయి.దేశ చరిత్రలో సుదీర్ఘకాలం జరిగిన ఉద్యమాల్లో ఒకటిగా నిలిచిన అమరావతి రైతుల పోరాటాల్లో నిరాహార దీక్షలు, మౌనపోరాటాలు, పాదయాత్రలు, న్యాయపోరాటాలు ఎన్నో ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే అమరావతినే ఏకైన రాజధానిగా కొనసాగించాలని, నిర్దిష్ట గడువులోగా నిర్మాణాలు పూర్తి చేయాలని హైకోర్టు 2022 మర్చి 3న తీర్పు చెప్పింది.ఈ సందర్భంగా 'ఎక్స్' వేదికగా స్పందించిన చంద్రబాబు... ఏపీ రాజధాని అమరావతి నిర్మాణ పనుల పునఃప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి మనఃపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేసేందుకు కేంద్రం అందిస్తున్న సహకారం మరువలేనిదని అన్నారు.ఇదే సమయంలో... ఏపీ ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పునఃప్రా రంభిం చేందుకు విచ్చేస్తున్న మోడీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ధన్యవాదాలు తెలిపారు.

# అమరావతి 2.0 పది నెలల్లో కూటమి సర్కార్ చేసిందిదే



**అమరావతి:**ఏపీ ప్రజల కలల రాజధాని అమరావతి నిర్మాణం 2019 - 2024 మధ్య వైసీపీ సర్కార్ హయాంలో చెడు దినాలను చవి చూసిన సంగతి తెలిసిందే! అయితే కూటమి ప్రభుత్వం కొలువుదీరిన అనంతరం ఏపీ ప్రజా రాజధానికి మహర్దశ మొదలైంది.. అమరావతి 2.0 మొదలైంది.. ఏపీ రాష్ట్రంలో నవశకం మొదలైంది. దానికి నేడు ముహూర్తం ఫిక్సయ్యింది.అవును... అమరావతి పునఃనిర్మాణ పనులకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ప్రధానమంత్రి మోడీ చేతుల మీద అమరావతి పునఃప్రారంభం కాబోతుంది. ఈ సభను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఆ సంగతి అలా ఉంటే... ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత అమరావతి కోసం పట్టాలెక్కించిన ప్రగతి అంతా ఇంతా కాదనే చెప్పాలి.

ఏపీలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి పది నెలలు అయ్యింది! ఈ మధ్యలో తుఫానులు, రాజధాని ప్రాంతంలో వరదలు.. ఇలా ఎన్నో సమస్యలు ఎదురైనప్పటికీ.. పదినెలల్లో ప్రగతిని పట్టాలెక్కించింది కూటమి ప్రభుత్వం. ఇందులో భాగంగా.. ప్రధానంగా.. అమరావతి బ్రాండ్ ఇమేజ్ ను, పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని పునరుద్ధరించింది.ప్రధానంగా కేంద్ర ప్రభుత్వంలో టీడీపీ కీలక భాగస్వామిగా ఉండటంతో అమరావతి నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తామని కేంద్రం భరోసా ఇచ్చింది. ఫలితంగా... వరల్డ్ బ్యాంక్, ఏడీబీలను ఒప్పించి హుటాహుటున రూ.15,000 కోట్ల ఆర్థిక సాయం అందేలా చేసింది. ఇదే సమయంలో.. హడ్కోకు మరో రూ.11,000 కోట్ల రుణం మంజూరు చేసింది.ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం రాజధాని నిర్మాణానికి సంబంధించిన అన్ని పనులూ ఏకకాలంలో చేపట్టేలా రూ.77,250 కోట్లతో అంచనాలు సిద్ధం చేసింది.. ఇదే క్రమంలో రూ.49,000 కోట్ల పనులకు టెండర్లు ఖరారు చేసింది. రాజధాని నిర్మాణ పనులను పరుగులు పెట్టిస్తోంది. ఎట్టిపరిస్థితుల్లోనూ వీలైనంత తొందరగా పని పూర్తి చేయాలని ఫిక్సయ్యింది.ఇదే సమయంలో... రాజధాని అమరావతికి రైలు సౌకర్యం కల్పించడాన్నికి ఎర్రుపాలెం - నంబూర్ మధ్య 56.53 కి.మీ. మేర రైల్వే లైన్ నిర్మాణానికి రైల్వే బోర్డు రూ.2,047 కోట్లు మం జూరు చేసింది. అదేవిధంగా... 189.4 కి.మీ. పొడవున అమ రావతి అవుటర్ రింగ్ రోడ్ (ఏ.ఓ.ఆర్.ఆర్.)ను రూ.16,310 కోట్లతో చేపట్టేందుకు కేంద్రం ఆమోదించింది.దీనికి సంబంధించిన ఖర్చును భరించేందుకు కేంద్రం ముందుకు వచ్చింది. ఇదే సమయంలో... కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డిజైన్ (ఎన్.ఐ.డీ.) త్వరలో పూర్తిస్థాయి తరగతులు ప్రారంభించనుంది! ఈ సమయంలో అమరావతిలో ఎల్ టీ సంస్థ ఐటీ టవర్ నిర్మించబోతోంది. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను నెలకొల్పనుంది.అదే విధంగా... ఐబీఎం, టీసీఎస్, ఎల్ టీ సంస్థల భాగస్వామ్యంతో క్వాంటమ్ కంప్యూటింగ్ వ్యాలీని ఏర్పాటు చేయబోతున్నారు. మరోపక్క ప్రభుత్వం సీఐఐతో కలిసి గ్లోబల్ లీడర్ షిప్ సెంటర్ ను ఏర్పాటు చేస్తోంది. ఇదే సమయంలో రైతులకు పరిహారం కాకుండా అభివృద్ధి చేసిన స్థలాలను కేటాయించి.

# ప్రధాని వస్తున్నారు.. చిన్నమ్మ ఏమయ్యారు



**అమరావతి** :ఏపీ రాజధాని అమరావతికి ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ మరో 24 గంటల్లో రానున్నారు. దీనికి సంబంధించి.. ప్రభుత్వం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తోంది. అదిరిపోయేలా సభను కూడా నిర్వహిస్తోంది. భారీ ఎత్తున 5 ఉమ్మడి జిల్లాల పరిధిలో(కృష్ణా, ప్రకాశం, గుంటూరు, నెల్లూరు, పశ్చిమగోదావరి) 5 లక్షల మంది ప్రజలను ఈ సభకు తీసుకువస్తున్నారు. అంతా బాగానే ఉంది. అంతా ప్రభుత్వమే చేస్తోంది. కానీ.. అసలు బీజేపీ ఏమైందన్న ప్రశ్న వస్తోంది.సాధారణంగా ప్రధాని ఏ రాష్ట్రంలో పర్యటించినా.. ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ నుంచి కూడా.. ప్రయత్నాలు సాగుతాయి. సభా వేదికను బీజేపీ రాష్ట్ర స్థాయి అగ్రనేతలు పరిశీలిస్తారు. పనులను పర్యవేక్షి స్తారు. ఏమైనా సూచనలు, సలహాలు కూడా చెబుతారు. కానీ, ఏపీ విషయానికి వస్తే.. రాష్ట్ర పార్టీ చీఫ్‌గా ఉన్న దగ్గుబాటి పురందేశ్వరి మాత్రం ఈ కార్యక్రమానికి సంబంధించి ఒక్క రివ్యూ మీటింగ్ కూడా పెట్టలేదు. పైగా.. ఎవరికి వారు అన్నట్టుగా ఉన్నారు.మొత్తంగా ప్రభుత్వం, టీడీపీ నాయకులు మాత్రమే.. సభా ఏర్పాట్లు, రాజధాని ప్రాంతంలో నిర్మాణాలు.. ప్రజలకు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. మరి పురందేశ్వరి ఏం చేస్తున్నట్టు? అనేది ప్రశ్న. అయితే.. దీనికి ఆమె మాటను ఎవరూ వినిపించుకోవడం లేదని.. అందుకే ఆమె కీలక కార్యక్రమం ద్వారా తన నిరసన వ్యక్తం చేస్తున్నారన్న చర్చ అయితే జరుగుతోంది. అందుకే.. ప్రధాని వస్తున్నా.. ఇక్కడ సభ పెడుతున్నా.. పురందేశ్వరి కనీసం పరిశీలించలేదని తెలుస్తోంది.వాస్తవానికి..చంద్రబాబు ఒక్కరే ఈ పనులు పర్యవేక్షిస్తున్నారు. జనసేన కూడా జోక్యం చేసుకోవడం లేదు. అలాగని మొత్తం క్రెడిట్‌ను చంద్రబాబు కూడా కోరుకోవడం లేదు. కలిసి వచ్చేవారి కోసం ఆయన నిన్న మొన్నటి వరకు కూడా ఎదురు చూశారు. అయినప్పటికీ.. బీజేపీ నాయకులు ఎవరూ జోక్యం చేసుకోలేదు.

# మహానాడు వేదికగా టీడీపీ లో భారీ మార్పులు



**అమరావతి:**తెలుగుదేశం పార్టీకి మహానాడు అన్నది అతి పెద్ద పండుగ. పార్టీ ప్రతీ ఏటా ఎంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తూ వస్తూంది. ఇది ఒక సంప్రదాయంగా మారడమే కాదు పార్టీ జనాలతో పాటు సాదర జనాలకు కూడా టీడీపీ మహానాడు ఎంతో ఆసక్తిని కలిగిస్తూ ఉంటుంది. ప్రతీ ఏటా టీడీపీ వ్యవస్థాపకుడు ఎంటీఆర్ జన్మదినం వేళ మహానాడు జరుగుతుంది. మే 27 28, 29 తేదీలలో మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తే అందులో మే 28 అన్న గారి పుట్టిన రోజుగా ఉంటుంది. దేశంలో కానీ వివిధ రాష్ట్రాలలో కానీ ఏ పార్టీ మూడు రోజుల పాటు పెద్ద ఎత్తున పార్టీ పండుగను నిర్వహించిన దాఖలాలు లేవు.ఆ రికార్డు కేవలం టీడీపీకే సొంతం అని చెప్పాల్సి ఉంది. ఇదిలా ఉంటే ఎన్నో మహానాడులు జరిగాయి, టీడీపీ ఎన్నో సంచలన నిర్ణయాలు తీసుకుంది. అయితే ఈసారి మహానాడులో పెను సంచలనాలే నమోదు అవుతాయని అంటున్నారు ఈసారి మహానాడు వేదికగా టీడీపీలో సంస్థాగతంగా భారీ మార్పులు ఉంటాయని అంటున్నారు.

టీడీపీ జాతీయ కార్యదర్శి మంత్రి అయిన నారా లోకేష్ పదే పదే ఇటీవల కాలంలో ఒక మాట చెబుతూ వస్తున్నారు. ఎంతటి సీనియర్ అయినా మూడు సార్లు వరసగా ఒకే పదవులు నిర్వహిస్తే కనుక వాటి నుంచి తప్పుకోవాలని సూచించారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## ఆర్టిఐ కార్యకర్తలు సమాజ సేవకులుగా పనిచేయాలి

**ప్రజలకు,ప్రభుత్వ అధికారుల మధ్య ఆర్టిఐ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి కోదాడ చిలుకూరు మండల అధ్యక్షులుగా బాలేబోయిన రామారావు, నూకపంగు వినోద్ లకు నియామక పత్రాలు**



**కోదాడ : మే02,** : సూర్యాపేట జిల్లా, కోదాడ నియో జకవర్గ కేంద్రలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 కార్యాలయంలో సమాచార హక్కు రక్షణ చట్టం 2005 జిల్లా అధ్యక్షులు గోవింద నవీన్ ఆధ్వ ర్యంలో కోదాడ మండల అధ్యక్షుడిగా బాలేబోయిన రామారావు, చిలుకూరు మండల అధ్యక్షుడిగా నూకపంగు వినోద్ ను నియమించడం జరిగింది. ముఖ్యఅతిథిగా సమాచార హక్కు రక్షణ చట్టం 2005 రాష్ట్ర సహాయ కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు జిల్లా అధ్యక్షులు గోవింద్ నవీన్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధమని, సమాచార హక్కు చట్టం పైన ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేలాగా కార్యకర్తలు పనిచేయాలని, ప్రజలకు ప్రభుత్వ అధికారులకు మధ్య వారధి లాగా పని చేస్తూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు అందేలాగా కృషి చేయాలని, అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయాలకు ఆర్టిఐ బోర్డులను ఏర్పాటు చేసేలాగా కృషి చేయాలని, సమాజంలో ప్రజల అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, ఆ సమస్యల పరిష్కారానికి ప్రతి ఆర్టీఐ కార్య కర్తలకు కృషి చేయాలని, ప్రతి గ్రామ%శీ% నుండి ఒకరిద్దరిని ఆర్టిఐ కార్యకర్తలను తయారు చేసి ఆయా గ్రామాలలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారంలో తమ వంతు పాత్ర నిర్వ హిం చాలని కోరారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు నియామక పత్రాలు అందించడం జరిగింది.

## ఇందిరమ్మ ఇళ్ల పై మళ్ళీ రీ సర్వే చేయాలి



**బెజ్జూర్ :మే 02**
:కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం బెజ్జూర్ మండల పరిధిలోని ఉట్స్ సారంగపల్లి జీపీ లో ఇంది రమ్మ ఇళ్ల మంజూరులో అర్హులైన నిరుపేదలకు న్యాయం జరుగడం లేదని ఆదివాసీ గిరిజన మహిళా కోవ అమృత ఆవేదన వ్యక్తం చేసారు. నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేయాలనీ అధికారులను కలిసిన స్పందన లేదని లేకుండపోయిందని, గత 6రోజుల క్రితం ఉట్స్ సారంగపల్లి జీపీ ఎదుట 2రోజులు ఆదివాసీ గిరిజన సల్లుపల్లి గ్రామ మహిళలు నిరుపేదలకు ఇండ్లు కేటాయించాలని, ఆందోళన చేసి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశామని,, నిరుపేదల గురించి మాట్లాడిన ప్రభుత్వ అధికారుల నుండి స్పందన రావడం లేదని అన్నారు. ఉట్స్ సారంగపల్లి, అర్కగూడ, మద్దిగూడలో చాల మందినిరు పే దలున్నారని, వారి పరిస్థితి అధికారులు, అధికార పార్టీ నాయకులు, ఇందిరమ్మ కమిటీ వారు పట్టించుకువడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇళ్ల పై మళ్ళీ రీ సర్వే నిర్వహించి పేదలకు న్యాయం చేయాలనీ కోరారు.

## అర్ధరాత్రి గాలి వాన బీభత్సానికి పూర్తిగా నేలకొరిగిన వరి పంట

**నర్సంపేట నియోజకవర్గం: 2 మే** వరంగల్ జిల్లా,నర్సంపేట నియోజకవర్గం, ఖానాపురం మండల కేంద్రంలో నిన్న రాత్రి కురిసిన గాలి వాన బీభత్సానికి పూర్తిగా చేతి కందిన వరి పంట నీలమట్టమయింది. మండలంలోని ఖానాపురం, మనుబోతుల గడ్డ, బండమీది మా మిడి తండా, రాగంపేట, కొత్తూరు, రంగాపురం గ్రామాల్లో పూర్తిగా నేలమట్టమైన వరి పంట .అకాల వర్షాలతో అతలాకూతులపైన రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరిన ఖానా పురం బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ప్రభుత్వం వెంటనే స్పందించి సర్వే చేపట్టాలని, అధికారులు క్షేత్ర స్థాయిలో వెళ్లి దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి రైతుకు వెంటనే పరిహారం అందించాలని, అ లాగే తడిసిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## మండల కేంద్రంలో కుల సంఘాల భవనాల నిర్మాణం ప్రారంభం

**-సుమారు 10 లక్షల వేయం గల నిర్మాణ పనులను ప్రారంభించిన మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్**



**చెన్నారావుపేట: 2 మే** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో శుక్రవారం కుల సంఘాల భవనాల నిర్మాణం ప్రారంభించారు. నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు గొల్ల కురుమ సంఘం భవనం, విశ్వ బ్రాహ్మణ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులను కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నన్నెబొయిన రమేష్ యాదవ్ ప్రారంభించారు.సుమారు 10 లక్షల రూపాయలు వేయం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో పనులు మొదలుపెట్టినట్లు తెలిపారు.ఈ సందర్భంగా కుల సంఘాల పెద్దలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అద్యక్షుడు తాళ్ల పెల్లి నర్సయ్య గౌడ్, వర్క్ ఇన్స్పెక్టర్ రఘు, కుండే కట్టయ్య, రుద్రమచారి, విజేందర్, చలేందేర్ తదితరులు పాల్గొన్నారు.

## వయసుకు తగ్గ బరువు ఎత్తుకు తగ్గ బరువు ఆరోగ్యానికి పౌష్టికాహారం




**సూర్యాపేట జిల్లా, మఠంపల్లి : మే 02 :**
సూర్యాపేట జిల్లా మఠంపల్లి ఔరేణి కుంట తండా కేంద్రం నందు పిల్లలు పుట్టిన తర్వాత వారి వయసుకు తగ్గట్టు బరువు, బరువుకు తగ్గట్టుగా హైటు ఉండాలని,అలా ఉండాలి అంటే పిల్లలకు పౌష్టిక ఆహారం అందిం చాలని. వి.యచ్,ఎస్,ఎన్,డి, కార్య క్రమం నిర్వహించారు. పిల్లలు పౌష్టికాహారం తీసుకోవడం వల్ల వాళ్లు హెల్తీగా ఉంటారని, దృఢత్వంతో ఉంటూ శారీరకంగా పెరుగుతారని. అందుకని వారికి తగినంత పౌష్టికాహారం అందించాలని. సూపర్వైజర్ అంగన్వాడి టీచర్ వీరనారాయణమ్మ అన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణీలు, బాలింతలు, విద్యార్థులు, ఆయా, తండ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## కంగ్టి నుంచి రామ్ సింగ్ నాయక్ తండా కి శ్రీ భవాని మాత సంత్ సేవాలాల్ మహారాజ్,విగ్రహాల తరలింపు

**అంగరంగ వైభవంగా బంజారా నృత్య నాట్య ప్రదర్శనతో విగ్రహాలను ఊరేగింపుగా బంజారా భక్తులు**





**సంగారెడ్డి,కంగ్టి,మే 02** :సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల చౌకన్పల్లి రామ్ సింగ్ నాయక్ తండలో నూతనంగా శ్రీ జగదంబ భవాని మాత,సేవాలాల్ మహా రాజ్,ఆలయాన్ని నిర్మించారు. ఆలయంలో శ్రీ జగజ్జనని అమ్మవారి విగ్రహం,శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహాలను, ఆలయ శిఖరాలను, శుక్రవారం ప్రత్యేక వాహనంలో అంగరంగ వైభవంగా ఊరేగింపుగా మండల కేంద్రం నుంచి ఆలయం వరకు బంజారా సాంప్రదాయ నృత్య నాట్య ప్రదర్శనలతో తీసుకు వెళ్లడం జరిగింది.విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ముడు రోజుల పాటు నియమ నిష్టలతో విధివిధానాలతో, శనివారం నుంచి విగ్రహ ప్రాణ ప్రతిష్ట,ఆలయ శిఖరా రోహణం నిర్వహించనున్నట్లు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహారాష్ట్ర బంజారా కాశి పౌరా దేవి పీఠాధిపతులు శ్రీ శేఖర్ మహారాజ్, విచ్చేయుచున్నారని ఆలయ అర్చకులు తారా సింగ్ మహారాజ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి పరిసర ప్రాంతాల బంజారా భక్తులు,బంజారా సహోదరులు,బంజారా నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులతో పాటు,సంత్ సేవలాల్ మహారాజ్,ఆశీస్సులు పొంది తమ జన్మను తరింప చేసుకోవాలని అన్నారు.

## పార్టీ నాయకులు కాకుండా అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలి

**-60 గజాల ఇంటి నిర్మాణంలో ఒక కుటుంబం ఏలా జీవనం కొనసాగిస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు**
**-పార్టీలకు అతీతంగా అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ చెన్నారావుపేట మండల నాయకులు జన్ను రమేష్ డిమాండ్ చేశారు**



**చెన్నారావుపేట: 2 మే** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండలంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరులో అర్హులైన పేద లకే ప్రాధాన్యత ఇవ్వాలని, పార్టీ నాయకుల ప్రలోభాలతో అధికారులను తప్పుదోవ పట్టించి పార్టీ నాయకులకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తే స్థానిక ఎన్నికల్లో తప్పకుండా ప్రజలు మీకు బుద్ధి చెప్తారని సిపిఎం పార్టీ నాయకులు జన్ను రమేష్ హెచ్చరించారు.వారు మాట్లాడుతూ: ఇందిరమ్మ ఇండ్లు నిజమైన లబ్ధిదారులకు కేటాయించాలని, ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇల్లు కట్టించాలని, పూర్తిస్థాయిలో అధికారులే సర్వే నిర్వహించి లబ్ధిదారులను గుర్తించి పార్టీలకు అతీతంగా ఇల్లు నిర్మించి ఇవ్వాలని అన్నారు. 60 గజాల్లో ఇల్లు సరిపోయే పద్ధతిలో లేదని ఒక కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉండి వారికి పెళ్లి అయి ఉంటే వారికి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. అందులోనే వంట గది, బెడ్ రూమ్, హాల్ లాంటివి కట్టిస్తామని చెబుతున్న ప్రభుత్వం ఆ ఇల్లు కుటుంబానికి సౌకర్యం వంతంగా ఉంటుందో లేదో అని కూడా ఆలోచించాలని సూచించారు.60 గజాలలో ఇల్లు నిర్మాణం అనేది ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.లబ్ధిదారుల నిర్ణయాల్లో గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు అర్హులైన నిరుపేదల వివరాలను మాత్రమే అధికారులకు సమర్పించాలని కోరారు.

## దాతల సహకారంతో మహేష్ బాబుకు 34 వేల రూపాయలు అందజేసిన గ్రామ యువత



**సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల : మే 2**
: సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండల పరిధిలోని పెంచికల్ దిన్నె గ్రామానికి చెందిన యడవల్లి మహేష్ బాబు తల్లిదండ్రులు అయిన యడవల్లి సైదులు - ప్రమీల గత కొంతకాలం క్రితం చనిపోయారు. అనాథ అయిన మహేష్ బాబుకి గ్రామంలోని యువత జీడిమెట్ల రవి , భార్గవ్ సైదులు ఇద్దరూ వాట్సాప్ ద్వారా మహేష్ బాబు స్థితిగతులను తెలియపరచి వారి ఫోన్ పే గూగుల్ పే ద్వారా 34 వేల రూపాయలను దాతల సహకారం ద్వారా సమకూర్చారు. అట్టి మొత్తం డబ్బును గ్రామ పెద్దల సమక్షంలో శుక్రవారం అతనికి అందజేయడం జరిగింది. మహేష్ బాబు టీజీ ఎస్ డబ్ల్యూ ఆర్ ఎస్ గురుకుల హాస్టల్ మిర్యాలగూడలో ఇంటర్ మీడియట్ ఎం.పీ.సీ ఫస్ట్ ఇయర్ లో 447/470 మార్కులతో పాసయ్యాడు. అతనికి ప్రస్తుత విద్యా పరమైన అవసరాల మేరకు ఈ డబ్బుని అందించడం జరిగింది. ఈ సందర్భంగా భార్గవ్ సైదులు,జీడిమెట్ల రవి లు మాట్లాడుతూ... మహేష్ బాబుకు ఆర్థికంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో నందమూరి బాబురావు , వల్లంచట్ల మట్టపల్లి రావు , ఇంజమూరి వెంక టయ్య , సిద్ధపంగ సైదులు , పెండెం హరిబాబు , అల్వాల శ్రీధర్ , సిద్ధపంగా సైదులు,లక్ష్మీ నర్స్, కోడి పవన్ , వెంకట నర్సు , ఏసు , రాహుల్ , పొలం చెట్ల భుజంగరావు , నందమూరి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై అవగాహన క సదస్సు




**గుర్రంపోడు :మే 2 :**మన ఆలోచన సాధన సమితి వ్యవస్థాపకులు కటికం నర్సింగరావు నాయకత్వంలో తెలంగాణ గ్రామీణ ప్రాంతాలలో బీసీల ఆర్థిక, విద్య, సాంస్కృతిక, రాజకీయ, వివిధ రంగాలలో ఎదుర్కొంటున్న అనేక సమ స్యలపై అవ గా హన కలిగించడంలో భాగంగా నాగార్జున సాగర్ నియోజకవర్గం గుర్రంపోడు మండల కేంద్రంలోని వట్టికోడు, చామలోని బావి, పిట్టలగూడెం, మరియు గుర్రంపోడు మండల కేంద్రంలో మన ఆలోచన సాధన సమితి రాష్ట్ర కమిటీ సభ్యులు దుడుకు గోవర్ధన్, నక్క కాశీనాథ్ నేత, జక్కుల బాల రాజ్, తిరం దాసు అంజయ్య నేత, ఆధ్వర్యంలో వివిధ కులాల వారిని కలిసి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరలోనే అన్ని గ్రామాలలో మాస్ కమిటీలు ఏర్పాటుచేసి విద్యారంగంలో రాజకీయాలలో బీసీలు ప్రాతిని ధ్యం వహించేలా ఆలోచన సాధన సమితి ముందుకు తీసుకెళ్తుందని వారు అన్నారు.

## గుర్రంపోడ్ తహశీల్దార్ గా పి.శ్రీనివాస్ బాధ్యతలు



**గుర్రంపోడు :మే 2,**
: నల్గొండ జిల్లా గుర్రంపోడ్ మండల తహశీల్దార్ పి. శ్రీనివాస్ శుక్రవారము బాధ్యతలు స్వీకరించారు.గతంలో ఇక్కడ పని చేసిన జి.కిరణ్ కుమార్ ఫిబ్రవరిలో సస్పెండ్ కావడంతో అప్పటి నుంచి తహశీల్దార్ పోస్ట్ ఖాళీగా ఉంది.ఇంచార్జ్ తహశీల్దార్ గా డిప్యూటీ తహశీల్దార్ మహ్మద్ ఫరీదుద్దీన్ అదనపు బాధ్యతలు నిర్వహించారు.ఆయన స్థానంలో నల్లగొండ తహశీల్దార్ గా విధులు నిర్వహిస్తున్న పి.శ్రీనివాస్ బదిలీ పై వచ్చారు. ఆయనకు మండల సర్వేయర్ రాంనర్సయ్య,ఆర్ఎస్ఐ హకీం,ఏఎస్ సాలయ్య, జూనియర్ అసిస్టెంట్లుసందీప్,వెంకటకృష్ణ, గోవర్ధన్, యాదగిరి, రామకృష్ణ, శ్రీనివాస్, రాంరెడ్డి, కంప్యూటర్ ఆపరేటర్లు నరేష్, శివ మరియు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థిని అభినందించండి కలెక్టర్



**జోగులాంబ గద్వాల. అలంపూర్ : మే 2**
శుక్రవారం ఐడీఓసీ తమ ఛాంబర్ నందు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల లో చదువుతున్న ఎస్.అక్షయ పదవ తరగతి బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన సందర్భంగా,ఆమెను అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల నుండి చదువుతున్న విద్యార్థులు అత్యుత్తమ స్థాయిలో రాణించగలరని అన్నారు. విద్య ద్వారా బాలికల సాధికారత పెరుగుతుందని,విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తామని తెలిపారు. పాఠశాలలోని ఉపాధ్యాయులు, సిబ్బందికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జహూరుద్దీన్, పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు సోకే గాలికుంటు వ్యాధి గురించి రైతులకు వివరిస్తూ టీకాలు వేస్తున్న పశుసంవర్ధక శాఖ సిర్పూర్(టి)డాక్టర్ భవిత



**సిర్పూర్ టౌన్: మే 2,**
: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) మండలంలో పశువులకు గాలికుంటు(ఎఫ్ఎండి) టీకాలు వేస్తున్న సందర్భం లో పశుసంవర్ధక శాఖ డాక్టర్ భవిత పశువులకు వచ్చే గాలికుంటూ వ్యాధి రాకుండా ముందు జాగ్రత్తగా ఉచిత గాలికుంటూ టీకాలు వేస్తున్నారు. పశువులకు సోకే గాలికుంటూ వ్యాధి గురించి రైతులకు వివరిస్తూ.. ప్రతి ఒక్కరు పశువులకు గాలికుంటూ టీకాలు వేయించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమం లో అటెండర్ స్వామి మరియు గోపాలమిత్రులు చిపెల్లి, భాస్కర్, జుండి నాందేవ్ డోంగ్ర ప్రకాష్ ,ఏముర్ల రాజేశ్వర్ పాల్గొన్నారు.

## ఆదివాసీ గిరిజన యువత ఎవరి మాటలు నమ్మి మోసపోవద్దు



**పార్వతీపురం మన్యం జిల్లా, సాలూరు, మే 2 :**
అధైర్యపడవద్దు..ఎవరి మాటలు విని, నమ్మి మోసపోవద్దు...వైసీపీ రాజకీయ ఆటలో నిరుద్యోగ యువత పావులుగా మారొద్దు..కూటమి ప్రభుత్వంలోనే గిరిజనులకు న్యాయం జరుగుతుంది..16,437 డిఎస్సీ పోస్టులలో 2,024 పోస్టులు గిరిజనులకే..మెగా డీఎస్సీ నోటిఫికేషన్ క్యాన్సిల్ చేయమని డిమాండ్ చేయడం భావ్యమా జీవో నెంబరు 3ను పూర్తిగా నిర్వీర్యం చేసి, ఆ జీవో ను చంపేసింది వైసీపీ ప్రభుత్వమే..వైఎస్ఆర్సీపీ కాలంలో ఒక్క టీచర్ పోస్ట్ కూడా తీయని వారి మాటలు నమ్మొద్దు..జీవో నెంబరు 3 కి ప్రత్యామ్నాయ జీవోని తీసుకువస్తామనే మాటకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందిగిరిజన నిరుద్యోగులకు అన్ని విధాల సహాయంగా కూటమి ప్రభుత్వం ఉంటుందని స్త్రీ,శిశు సంక్షేమ శాఖ,గిరిజన శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

## మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి: గడ్డం తిప్పన్న

**భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేడు మెగా జాబ్ మేళా**




**నారాయణపేట:02 మే**
:భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం నారాయణపేటలోని ఎస్.ఆర్.గార్డెన్స్ లో నిర్వహించ తలపెట్టిన మెగా జాబ్ మేళాకు చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు అధిక సంఖ్యలో హాజరై ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకోవాలని భీష్మరాజ్ ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న సూచించారు. శుక్రవారం నారాయణపేట ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులతో కలిసి తిప్పన్న మాట్లాడారు. భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే.రాజ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో శనివారం ఉదయం 9.30 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ మెగా జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. మెగా జాబ్ మేళాలో సుమారు 50 కంపెనీలు పాల్గొంటాయని వివరించారు. ఈ సదావకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో ఫౌండేషన్ సభ్యులు పోలీసు పటేల్ మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, హన్మంతు ముదిరాజ్, నర్సింహనాయుడు, అశోక్, చామకూర నగేష్, ఉడ్మలగిద్ద అశోక్ తదితరులు ఉన్నారు.

## కన్సిస్టెంట్ అవార్డు పొందిన ఆదిభట్ల మున్సిపాలిటీ




**రంగారెడ్డి జిల్లా, ఆదిభట్ల: మే 2 :**ఈ మధ్య ఆదిభట్ల మున్సిపాలిటీ ఆస్తిపన్ను వసూలులో ఉత్తమ ప్రతిభ కనబరి చినందుకు కన్సిస్టెంట్ అచీవర్స్ అవార్డ్ పొందటం జరిగింది.అందుకు గుర్తింపుగా, ఆదిభట్ల మున్సిపల్ కమిషనర్ యొక్క అభ్యర్థన మేరకు ఆదిభట్ల మున్సిపాలిటీ లో పార్క్ ల అభివృద్ధి కొరకు 3 కోట్ల రూపాయల ప్రత్యేక నిధులు కేటాయిస్తూ
శుక్రవారం ఉత్తర్వులు జారీచేసిన కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ టికె శ్రీదేవి.

# పోలీస్ ఫైరింగ్ రేంజ్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన
# మల్టిజోన్ రేంజ్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి

**మెదక్ జిల్లా చేగుంటమే 02:** మెదక్ జిల్లా నార్సింగి గ్రామ శివారులో నూతనంగా ఏర్పాటు చేసిన పోలీస్ ఫైరింగ్ రేంజ్ శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం మల్టీ జోన్ ఐజి చంద్ర శేఖర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఫైరింగ్ రేంజ్ సభా స్థలానికి చేరుకున్న ఐజి కి జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్ప గుచ్ఛమిచ్చి ఘన స్వాగతం పలికారు, పరేడ్ నిర్వహించి గౌరవ వందనాన్ని సమర్పించారు, ఐజి గౌరవ వందనాన్ని స్వీకరించి.అనంతరం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, శిక్షణ ప్రాంతంలో బుల్లెట్లు ఫైర్ చేసి ఫైరింగ్ రేంజ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐజి చంద్ర శేఖర్ రెడ్డి మాట్లాడుతూ మెదక్ పోలీస్ సిబ్బంది ఫైరింగ్ చేయుటకు సిద్దిపేట,సంగారెడ్డి జిల్లా ఫైరింగ్ రేంజ్‌కు వెళ్లాల్సి వచ్చేదని ,మెదక్ పోలీసులకు ఉపయోగకరంగా ఉండేందుకు నార్సింగి ఫైరింగ్ రేంజ్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుకు భూమి కేటాయించినందుకు కలెక్టర్ రాహుల్ రాజ్



కు కృతజ్ఞతలు తెలిపారు. ఫైరింగ్ చేస్తున్న సమయంలో చాలా జాగ్రత్తగా పాటించాలని ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా చూసుకోవాలని, ఫైరింగ్ శిక్షణ సమయంలో ఎవరిని కూడా ఈ ప్రాంతానికి రాకుండా గట్టి బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని ఎవరికీ ఎలాంటి ప్రాణ ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని ఆయన సూచించారు,నార్సింగి ఫైరింగ్ రేంజ్ స్థలం రాళ్ళు రప్పల తో ఉన్న దానిని శ్రమించి ఎంతో అద్భుతంగా తీర్చిదిద్ది నందుకు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ రంగ నాయక్, తూప్రాన్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, రామాయంపేట సీఐ వెంకట రాజా గౌడ్, స్థానిక ఎస్ఐ అహ్మద్ మోహిఉద్దీన్ లను అభినందించారు. పోలీస్ వ్యవస్థ ఉన్నంత వరకు ఈ ఫైరింగ్ రేంజ్ ఉపయోగంలో ఉంటుందని,ఉద్యోగ విరమణ సమయం దగ్గర పడుతున్నా ఎనలేని పట్టుదల తో తన ఉద్యోగ కాలంలో పోలీస్ వ్యవస్థ కు చిరకాలం గుర్తింపు ఉండే విధంగా ఫైరింగ్ రేంజ్ కోసం శ్రమించిన ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి ని ప్రత్యేకంగా అభినందించారు.ఫైరింగ్ రేంజ్ లో రేంజ్ డిసిప్లిన్ పాటించాలని ప్రజా సేవకు పోలీస్ అధికారులు, సిబ్బంది ఎప్పటి కప్పుడు తమ ఆయుధ నైపుణ్యాన్ని మెరుగు పరుచుకోవలని సూచించారు.స్థానిక తహాశీల్దార్ షేక్‌కరీం మల్టీజోన్ చంద్రశేఖర్ రెడ్డికి పుష్పగుచ్చము అందజేశారు.ఈ కార్యక్రమం లో ఏఎస్పీ మహేందర్, మెదక్ డీఎస్పీ ప్రసన్న కుమార్,8 సర్కిళ్ల సీఐలు,21 ఎస్ఐ,స్థానిక తహాశీల్దార్ షేక్ కరీం, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీధర్, సర్వేయర్ శ్రీకాంత్ పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

# మే డే స్ఫూర్తితో ఉపాధి హామీ కార్మికుల హక్కులను కాపాడుకుందాం

**ఉపాధి కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్ల పంపిణి**
**చుంచు రాజేందర్ డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు**

**వరంగల్ జిల్లా** :ప్రపంచ కార్మికుల దినోత్సవం మే డే ను పురస్కరించుకొని ఉపాధి హామీ కార్మికుల హక్కులను కాపాడుకుంటునే ఉపాధి హామీ చట్టాన్ని పరిరక్షించుకుందామని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్ కార్మికులకు పిలుపునిచ్చారు.శుక్రవారం హసన్‌పర్తి మండలం సీతంపేట గ్రామంలో మట్టి రోడ్ పనులు చేస్తున్న ఉపాధి హామీ కార్మికులతో పని వద్ద సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చుంచు రాజేందర్ మాట్లాడుతూ ఎండకాలం తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఉపాధి హామీ కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పని వద్ద పంపిణి చేశారు. కార్మికుల కర్షకుల హక్కులను కాలరాసే విధంగా కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన నాలుగు లెబర్ కోడ్ బిల్లులను రద్దు చేసి కార్మికుల హక్కులను కాపాడాలన్నారు. కార్మికుల సంక్షేమం, అభివృద్ధి, రక్షణలను



పట్టించుకోకుండా రోజు రోజుకు కొత్త చట్టాలు తీసుకువస్తూ, ఉపాధి హామీ కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తున్నారని అన్నారు. నేషనల్ మొబైల్ మానిటరింగ్ సిస్టం ను పూర్తిగా తొలగించాలని,ఆధార్ యాప్ లాంటి జీవోలను సృష్టించి ఉపాధి చట్టాన్ని అడుగడుగున కేంద్రం ఉల్లంగిస్తుందని చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామీ కార్మికులకు పని వద్ద నీటి సరఫరా అందించాలని, వేసవి అలవేన్స్ పెంచాల న్నారు.ఉపాధి హామీ పని ప్రారంభమై ఇరవై యేండ్లు కావస్తున్న ప్రారంభ దశలో ఇచ్చిన పనిముట్లు తప్ప కొత్తగా నేడు ఇచ్చిన దాఖలాలు లేవని కూలీలకు పనిముట్లు అందించా లన్నారు.కొత్త కూలీ కుటుంబాలకు జాబ్ కార్డులు అందించా లన్నారు.ఆర్థిక సంవత్సరంలో వంద రోజుల నుండి రెండు వందల రోజుల పని దినాలను కల్పించాలన్నారు.రోజువారీ వేతనం 600 రూపాయ లకు పెంచాలన్నారు.క్షేత్ర సహాయకుల వేతనాలను గత నాలుగు నెలలుగా చెల్లించక పోవడం సరైంది కాదన్నారు. వెంటనే క్షేత్ర సహాయకుల వేతనాలు, ఉపాధి హామీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలన్నారుఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు బౌతు రాధ, నాయకులు బౌతు భాగ్య,దుర్గం సారయ్య,క్షేత్ర సహాయకులు యం. తిరుపతి, ఆశ వర్కర్ మంత్రి రమ పెద్దఎత్తున ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

# మే 5 నుంచి 20 వరకు జిల్లాకు
# ఒక మండలంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ

**రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి**
**మే నెల చివరి వరకు ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలి**
**భూ సేకరణ జరిగిన భూముల వివరాలు అప్ డేట్ చేయాలి**
**నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణకు పటిష్ట కార్యాచరణ అమలు**
**అర్హుల కు ఇందిరమ్మ ఇండ్ల పథకం కేటాయించాలి**
**భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు , ఇందిరమ్మ ఇండ్ల, నీట్ పరీక్ష నిర్వహణ పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొంగులేటి**




**వరంగల్ జిల్లా :**భూ భారతి చట్టం రూల్స్ ప్రకారం ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు, సిసిఎల్ఏ కమీషనర్ నవీన్ మిట్టల్ లతో కలిసి భూ భారతి చట్టం రెవెన్యూ సదస్సులు, నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ, ఇందిరమ్మ ఇండ్ల పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఈ నెల 5 నుంచి మే 20 వరకు పైలట్ ప్రాజెక్టు జిల్లాలు మినహాయించి మిగిలిన జిల్లా లలో ఒక మండలాన్ని పైలట్ గా తీసుకొని గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సమస్యల పై ప్రజల నుంచి దరఖాస్తులు తీసుకోవాలని మంత్రి సూచించారు. జూన్ 2 వరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి కృషి చేయాలని మంత్రి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టు కింద చేపట్టిన 4 మండలాల్లో రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పై ప్రజల నుంచి 12 వేల 759 దరఖాస్తులు వచ్చాయని అన్నారు. భవిష్యత్తులో జరిగే రాష్ట్ర వ్యాప్త రెవెన్యూ సదస్సులు సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని మంత్రి పేర్కొన్నారు. భూ భారతి చట్టంలో దరఖాస్తు చేసుకునే సమయంలో సరిగ్గా దరఖాస్తు నమోదు అయ్యేలా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రభుత్వ భూములలో పొజిషన్ ఉన్న రైతుల దరఖాస్తులు క్షుణ్ణంగా పరిశీలించాలని, భూమి లేని నిరుపేదలు పోజిషన్ లో ఉంటే వారికి పట్టాలు ఇచ్చేందుకు ముఖ్యమంత్రి తో చర్చించి సాను కూలంగా నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు.
పట్టాలు ఉండి పొజిషన్ లో లేని దరఖాస్తులను కూడా పరిశీలించాలని అన్నారు. హై కోర్టు నుంచి అనుమతి రాగానే సాధా బైనామా దరఖాస్తులు పరిష్కారం చేయాలని, దీనికి అవసరమైన కార్యాచరణ పూర్తి చేయాలని మంత్రి సూచించారు. భూ సర్వే కు సంబంధించిన సమస్యలు, ఆర్.ఎస్.ఆర్ ఎక్సస్ సమస్యలు పరిష్కరించాలని, భూ సేకరణ కింద ప్రభుత్వం సేకరించిన భూముల రికార్డులు అప్ డేట్ చేయాలని మంత్రి కలెక్టర్ లను ఆదేశించారు. మే నెల చివరి వరకు రెవెన్యూ సదస్సులు వచ్చిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి తప్పులు లేకుండా పరిష్కారం చూపాలని మంత్రి పేర్కొన్నారు.
గతంలో పంపిణీ చేసిన అసైన్డ్ భూముల పట్టాలు ఎవరైనా విక్రయిస్తే ముందు ఆ పట్టాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కొనుగోలు చేసిన వారు భూమి లేని నిరుపేద లైతే ప్రభుత్వం చర్చించి ఎంత భూమి క్రమబద్ధీకరించాలి అనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని అన్నారు. అటవీ భూముల వివాదాల పరిష్కారానికి కూడా కృషి చేయాలని అన్నారు. నీట్ పరీక్ష కేంద్రాలను ముందుగా జిల్లా కలెక్టర్, పోలీస్ ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి ఏర్పాట్లు పర్యవేక్షించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఓఆర్ఎస్ ప్యాకేట్లతో చిన్న మెడికల్ క్యాంపు, నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలని అన్నారు. సీసీ కెమెరాలు, అవసరమైన మేర పోలీస్ భద్రత కల్పించాలని అన్నారు.ప్రశ్న పత్రాలు స్టోర్ చేసే స్ట్రాంగ్ రూం వద్ద సిసిటివి ఉండాలని, పోలీస్ బందోబస్తుతో పరీక్ష కేంద్రాలకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్ష కేంద్రాల గేటు మధ్యాహ్నం 1.30 గంటలకు మూసి వేయాలని, ప్రతి అభ్యర్థిని క్షుణ్ణంగా చెక్ చేసిన తర్వాత మాత్రమే పరీక్ష కేంద్రం లోపలికి అనుమతించాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అర్బన్ పీఎం ఆవాస్ యోజన కింద లక్షా 13 వేల ఇండ్లు మంజూరయ్యాయని, ప్రతి నియోజకవర్గ పరిధిలోని పట్టణ ప్రాంతాలలో కనీసం 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యేలా చూడాలని మంత్రి అన్నారు. పి.ఎం.ఎల్.ఏ పోర్టల్ లో లబ్ధిదారుల ధ్రువీకరణ ఆధార్ నెంబర్ లతో పూర్తి చేయాలని, దీని ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు మొదటి విడత కింద 700 కోట్ల పైగా నిధులు వస్తాయని అన్నారు. 600 చదరపు అడుగులు కంటే ఎక్కువ విస్తీర్ణంలో నిర్మిస్తే మనకు కేంద్ర ప్రభుత్వం నిధులు రావని, లబ్ధిదారులకు వివరించి రెండవ దశలో 600 చదరపు అడుగుల లోపు కట్టేలా చూడాలని అన్నారు.పైలెట్ గ్రామాలలో మనం మంజూరు చేసిన 51 వేల ఇందిరమ్మ ఇండ్లలో ఇప్పటివరకు 10 వేల ఇంటి నిర్మాణాలు మాత్రమే ప్రారంభమయ్యాయని, 2019 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసుకుంటే ఇటీవలే లక్ష రూపాయలు విడుదల చేశామని, ఇంటి నిర్మాణాలలో పురోగతి రావాల్సిందేనని, కలెక్టర్లు హౌసింగ్ శాఖపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. హౌసింగ్ కోసం ప్రత్యేకంగా ప్రతి మండలానికి అసిస్టెంట్ ఇంజనీర్లను ప్రభుత్వం కేటాయిస్తుందని అన్నారు.ప్రతిరోజు ఇంచార్జి మంత్రులతో సమన్వయం చేస్తూ అర్హుల జాబితా ప్రకటించి ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించాలని, మే 10వ తారీఖు లోపు పూర్తి స్థాయిలో ఇండ్లు గ్రౌండ్ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద వార్త పత్రికల్లో వచ్చే వ్యతిరేక వార్తలకు ఎప్పటి కప్పుడు రిజెండర్ జారీ చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలు ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని,ప్రజలకు చెల్లింపులు సకాలంలో అందుతుం దని అన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ, భూ భారతి చట్టం పైలెట్ ప్రాజెక్టు కింద వచ్చిన దరఖాస్తులను చట్టం ప్రకారం పరిష్కరించాలని సూచించారు. అధికారులు అందుబాటు లో ఉన్న సమయాన్ని దృష్టిలో ఉంచుకొని దరఖాస్తుల స్క్రూటిని మార్గం సుగమం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి భూ భారతి సమస్యల పరిష్కారం చేపట్టాలని అన్నారు. మే 4న జరిగే నీట్ ప్రవేశ పరీక్ష నిర్వహణ పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అన్నారు. రాష్ట్రంలోనే 24 జిల్లాల పరిధిలో 190 పరీక్షా కేంద్రాలలో నీట్ ప్రవేశ పరీక్ష జరుగుతుందని , 72 వేల 507 అభ్యర్థులు పరీక్షలు హాజరయ్యే అవకాశం ఉందని అన్నారు. గతంలో జరిగిన ఎటువంటి పొరపాట్లు మరో సారి పున:రావృతం కాకుండా జాగ్రత్తగా చర్యలు తీసుకోవాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. నీట్ ప్రవేశ పరీక్షకు జిల్లా స్థాయిలో చేస్తున్న ఏర్పాట్ల గురించి అభ్యర్థులకు తెలిసే విధంగా పత్రికల, మీడియా ద్వారా ప్రచారం కల్పించాలని అన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు ముందుగానే చేరుకునేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.పేదలకు ప్రభుత్వం అందించే శాశ్వత ఆస్తి ఇందిరమ్మ ఇండ్లని, ఇది ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మమైన కార్యక్రమం అని, అర్హుల జాబితా ఎంపిక చేయడం చాలా కీలకం అవుతుందని, అనర్హులకు పథకం అందితే ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అధికారులు పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని సి.ఎస్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాలు, పట్టణ ప్రాంతాల్లో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి కూడా మనకు సహాయం అందే విధంగా మార్గ దర్శకాలను పాటించాలని సిఎస్ అధికారులకు తెలిపారు.హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో 11 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, 4680 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు అవుతున్నారని,దీనికి సంబంధించిన శాఖల వారితో సమన్వయ సమావేశం ఏర్పాటు చేశామని, విద్యార్థులకు సరిపోవు బయోమెట్రిక్ పరికరాలు ఏర్పాటు చేసినట్లు, పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మెడికల్ కిట్లను ఏర్పాటు చేశామన్నారు, పరీక్షా కేంద్రాల వద్ద విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని అధికారులును ఆదేశించారు ఈ వీడియో సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, జిల్లా గృహ నిర్మాణ శాఖ పిడి రవీందర్, కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, జిల్లా ల్యాండ్ సర్వే అధికారి శ్రీనివాసులు, నడికూడ తహసీల్దార్ నాగరాజు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వేసవి శిక్షణా శిబిరాన్ని ప్రారంభించిన
# ఏం.ఈ.ఓ గంగా బాయి




**మెదక్ జిల్లా చేగుంట, మే 2 :**ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యాధికారి గంగా బాయి అన్నారు. మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వేసవి శిక్షణా శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించిన సందర్భంగా గంగా బాయి మాట్లాడుతూ సమగ్ర శిక్ష, డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా నిర్వహించే ఉచిత వేసవి శిక్షణా శిబిరాన్ని మండలం లోని అన్ని గ్రామాల విద్యార్థులు సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. మే 1 నుంచి 15 వరకు నిర్వహించే శిబిరంలో 6 నుంచి 9 వ తరగతి విద్యార్థులకు ఉదయం 8 నుంచి 11 గం వరకు కంప్యూటర్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ఎడ్యుకేషన్, ఇండోర్ గేమ్స్, యోగా, మెడిటేషన్ పై శిక్షణ ఇస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శర్మ, స్వామి, శశికళ, సాయి, నవీన, బాల గౌడ్, దావూద్, సుస్మిత విద్యార్థులు పాల్గొన్నారు.

# సభ్యత భీమా చెక్కును అందజేసిన
# దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చేగుంట , మే 2 :** రోడ్డు ప్రమాదంలో మరణించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భార్య కు పార్టీ సభ్యత్వ బీమా చెక్కును దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అందజేశారు. గత కొద్ది కాలం క్రితం మండల పరిధిలోని నర్సంపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పైతరి అంజయ్య రోడ్డు ప్రమాదంలో మరణించారు. నేడు ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పైతరి అంజయ్య భార్య శాంతమ్మ,కు రెండు లక్షల పార్టీ సభ్యత్వ బీమా చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ అంజయ్య మృతి పార్టీకి తీరని లోటని అన్నారు. అంజయ్య మరణించినా పార్టీ ఆయన కుటుంబానికి అండగా నిలిచిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, ప్రజలకు ఎల్లప్పుడూ తొడుంటుందని అన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షం లో ఉన్న ఎల్లప్పుడూ బాధితుల పక్షంలో నిలిచే ఏకైక పార్టీ బీఆర్ఎస్ అని బీమా చెక్కును అందజేసిన ఎమ్మెల్యే, మంజూరుకు కృషి చేసిన మండల నాయకులకు శాంతమ్మ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు భాషా నాయక్, మంచి కట్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రుద్రమూర్తికి విశేష పూజలు





**శ్రీశైలం మే 2 :** లోకకల్యాణం కోసం ఆలయ ఈశాన్య భాగంలో గల రుద్ర వనములోని (రుద్రపార్కులోని) రుద్రమూర్తికి శాస్త్రోక్తంగా పూజాదికాలు జరిపించబడ్డాయి.ఈ రుద్రమూర్తి విగ్రహాన్ని గతంలో వైశాఖ మాసములో నెలకొల్పడం జరిగింది. ఈ కారణంగా ప్రతి సంవత్సరం వైశాఖ మాసములో ఆరుద్రా నక్షత్రం రోజున ఈ రుద్రమూర్తికి ప్రత్యేక పూజాది కాలు జరిపించబడుతున్నాయి.కాగా ఈ రోజు ఉదయం జరిగిన పూజాదికాలలో ముందుగా లోక సంక్షేమాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సంకల్పాన్ని పఠించారు. ఈ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో తగినంత వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రకృతి వైపరీత్యాలు నివారించబడాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని, జనులందరికీ సుఖసంతోషాలు కలగాలని పేర్కొనబడింది. తరువాత రుద్రమూర్తికి అభిషేకం నిర్వహించబడింది. అర్చకులు రుద్రమంత్రాలను పఠిస్తుండగా శాస్త్రోక్తంగా పంచామృతాలతోనూ, గందోధకం, భస్మోదకం, పుష్పోదకం, బిల్వోదకం, సుగంధోదకాలతోనూ,ఆ తరువాత జలంతోనూ ఈ అభిషేకం నిర్వర్తించబడింది.అనంతరం రుద్రదేవునికి బిల్వార్చనను జరిపి పుష్పార్చన చేయబడింది. ఈ పుష్పార్చనలో వివిధ రకాల పుష్పాలు వినియోగించబడ్డాయి.రుద్రదేవుని చల్లని చూపులు ఎల్లప్పుడు కృష్ణానదిపై ప్రసరించడం వలన కృష్ణానదిలో నీరు సమృద్ధిగా ఉండి, పంటలు బాగా పండుతాయని, అదే విధంగా శ్రీశైలం ఆనకట్ట ఎల్లప్పుడూ పరిరక్షించబడుతూ ఉంటుందని పలువురు ఆధ్యాత్మికవేత్తలు సూచించడం తో ఆలయ ఈశాన్యభాగంలో కృష్ణానదికి అభిముఖంగా (రుద్రుని దృష్టి కృష్ణానదిపై పడే విధంగా) ఈ రుద్రుని విగ్రహాన్ని దేవస్థానం నెలకొల్పింది.ఈ కార్యక్రమములో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి ఆర్. రమణమ్మ, సహాయ కమీషనర్ ఇ. చంద్రశేఖరరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, అర్చకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా స్వర్ణ రథోత్సవం

**శ్రీశైలం మే 2 :** ఆరుద్రా నక్షత్రాన్ని పురస్కరించుకుని (02.05.2025) శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది.కాగా ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేకువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి.అనంతరం స్వర్ణరథోత్సవం జరిపించబడింది.ఈ స్వర్ణరథోత్స వంలో



ముందుగా అర్చకస్వాములు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువా త రథారూఢులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. అనంతరం ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది.
గంగాధర మండపం నుంచి నందిమండపం వరకు తిరిగి అక్కడి నుండి గంగాధర మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది.సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి.ఈనాటి స్వర్ణరథోత్సవంలో డిప్యూటీ కార్యనిర్వహణాధికారి వి. రమణమ్మ, సహాయ కమీషనర్ ఇ. చంద్రశేఖరరెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం. నరసింహారెడ్డి, పర్యవేక్షకులు ఎం. మల్లికార్జున, అర్చకస్వాములు, వేదపండితులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది. శివసేవకులు పాల్గొన్నారు.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి....



**భీమవరం :** ప్లాస్టిక్ ను నిషేధించి పర్యా వరణ పరిరక్షణ లో అందరూ భాగస్వాములు కావాలని ఎఎస్ఎన్ రాజు బ్లడ్ బ్యాంక్ అల్లూరి సూర్యనారాయణ రాజు, మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక, భీమవరం పురపాలక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం జెపి రోడ్డులోని ఎఎస్ఎన్ రాజు బ్లడ్ బ్యాంక్ వద్ద ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన సదస్సు, ఉచితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు. ప్లాస్టిక్ నిషేధ కమిటీ సభ్యులు కంతేటి వెంకటరాజు, చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ ఇప్పటికే పట్టణంలో 50 శాతం వరకు ప్లాస్టిక్ నిషేధం జరిగిందని, జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలుగా విస్తృతంగా తనిఖీలు చేస్తున్నారని, ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. ప్లాస్టిక్ ను ప్రతిఒక్కరూ ఖచ్చితంగా నిషేదించాలని అన్నారు. అనంతరం చితంగా గుడ్డ సంచులను పంపిణీ చేశారు.

# రాష్ట్ర రాజధానికి టిడిపి నేతలు పయనం...



**కోటనందూరు:**కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం రాష్ట్ర రాజధాని పునః ప్రారంభోత్సవం,, నిర్మాణ పనులను ప్రారంభోత్సవానికి కోటనందూరు మండలం నుంచి టిడిపి నేతలు 90 మంది రెండు బస్సుల్లో బయలుదేరి వెళ్లారు. ఈ నేతలు వెళ్లే వాహనాలన్నీ ఎంపీడీవో వెంకటనారాయణ, టిడిపి మండల అధ్యక్షుడు రాజబాబు లు జెండా ఊపి ప్రారంభించారు. రాజబాబు మాట్లాడుతూ రాష్ట్ర సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారు అన్నారు.

# అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ సభ్యులు ముక్కు సుబ్బయ్య కు ఘన సన్మానం....



**భీమవరం:** భారత ప్రభుత్వ సామాజిక న్యాయము మరియు సాధి కారత మంత్రిత్వ శాఖ పరిధి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఫౌండేషన్ జాతీయ సభ్యులు గా ఎన్నిక కాబడిన గరికి ముక్కు సుబ్బయ్య కు అభినందన సభ స్థానిక అంబేద్కర్ భవనం నందు జరిగింది ఈ కార్యక్రమానికి కన్వీనర్ నాగాబత్తుల రాజేందర్ అధ్యక్షత వహించారు.సన్మాన గ్రహీత గరికి ముక్కు సుబ్బయ్య మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఎస్సీ ఎస్టీల సంక్షేమానికి కోటి 42 వేల కోట్లు కేటాయించారని తెలిపారు ఈ నిధుల నుండి మన ప్రాంత దళితులు ఎక్కువగా ప్రయోజ నం చేకూర్చేలా కృషి చేస్తానని సుబ్బయ్య అన్నారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర యూనివర్సిటీ ప్రొఫెసర్ గూడ పాటి శాంతారావు దళిత నాయకులు గంటా సుందర్ కుమార్, కోన జోసఫ్ బిజెపి నాయకులు ఇంజేటి వెంకటేశ్వర్లు బూసి బెనర్జీ మరియు ఎస్సీ ఉద్యోగుల ప్రతినిధులు వి.రాజేష్, జి. జకరయ్య , ఎం దా.మహం కాళి, కే. శ్రీనివాస, కె.వీరయ్య, పి.అమూల్యరావు,పి. రాజ బాబు పాల్గొన్నారు

# భీమవరం మావుళ్ళమ్మను దర్శించుకున్న కలెక్టర్ నాగరాణి...



**భీమవరం:**భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారిని కలెక్టర్ చదల వాడ నాగరాణి శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ ప్రధానార్చకులు మద్దిరాల మల్లికార్జున శర్మ పూర్ణ కుంభంతో ఆమెకు స్వాగతం పలికారు. అమ్మ వారి కి ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వ దించారు. అనంతరం ఆలయ మర్యాదలతో కలెక్టర్ నాగరాణికి శాలువా కప్పి అమ్మవారి చిత్రపటాన్ని అందించి సత్కరించారు.

# శ్రీజగద్గురు ఆదిశంకరా చార్యుల జయంతి వేడుకలు...



**భీమవరం:**భీమవరం శ్రీమావుళ్ళమ్మ అమ్మవారి దేవ స్థానంలో శ్రీజగ ద్గురు ఆదిశం కరాచార్యుల జయంతి వేడుకలను శుక్రవారం నిర్వహించారు. ఆల య ఈవో బుద్దా మహాలక్ష్మి నగేష్ పర్యవేక్షణలో ప్రధానార్చకులు మద్దిరాల మల్లిఖార్జున శర్మ ఆధ్వర్యంలో శ్రీజగద్గురు ఆది శంకరాచార్యుల చిత్రపటానికి పూజలు చేశారు. దైవం మానుష రూపేణా అన్నట్లు అవతరించిన ఆదిశంకరులు సాక్షాత్తు ఆ పరమశివుని అవతారమేనని,ఆది శంకరు లు ఒక గొప్ప మేధావి, భాషా శాస్త్ర ప్రవీణులు, అన్నిటికీ మించి, ఆధ్యాత్మిక తేజం భారతావనికి గర్వకారణ మన్నారు. కార్యక్రమంలో భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# అరకు లోయలో మన్యం బంద్ విజయవంతం

**అరకులోయ:**ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలన్న డిమాండ్తో ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ శుక్రవారం తలపెట్టిన రాష్ట్ర మన్యం బంద్ అల్లూరు జిల్లా అరకులోయలో విజయవంతం అయింది. మన్యం బందుకు టిడిపి ,బిజెపి, జనసేన మినహా మిగిలిన అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, ఆదివాసీ గిరిజన సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. మన్యం బంద్ సందర్భంగా అరకులోయలో వ్యాపార వాణిజ్య సముదాయాలు పూర్తిగా మూతబడ్డాయి. ప్రభుత్వ ప్రైవేటు కార్యాలయాలు పనిచేయలేదు. ఆటోలు, జీపులు, కార్లు తమ తమ షెడ్లకే పరిమితం అయ్యాయి. పాడేరు, ఎస్ కోట, విశాఖ ఆర్టీసీ డిపోలకు చెందిన బస్సులు మైదాన ప్రాంతాల వరకు మాత్రమే నడిచాయి. ఏజెన్సీ ప్రాంతంలో మాత్రం ఆర్టిసి బంధు సందర్భంగా సర్వీసులను నిలిపివేసింది. అరకు లోయలో ప్రసిద్ధ సందర్శిత ప్రాంతాలైన గిరిజన సాంస్కృతిక మ్యూజియం, పద్మాపురం ఉద్యానవన కేంద్రం, చాపరాయి జలపాతం, కాఫీ మ్యూజియం మూత బడ్డాయి. కాగా మన్యం బంద్ సందర్భంగా ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ ప్రతినిధులు, ఆదివాసీ గిరిజన సంఘం సభ్యులు, ప్రజా సంఘాల నేతలు ఉదయం నుండే అరకులోయ పట్టణ ప్రధాన రహదారి వద్దకు చేరుకొని నినాదాలు చేశారు. అరకులోయ పట్టణ ప్రధాన రహదారిలో పలుమార్లు ర్యాలీలు నిర్వహించారు.




అనంతరం స్థానిక నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద బైఠాయించారు. ఈ సందర్భంగా ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు పొద్దు బాలదేవ్ బాలదేవ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆదివాసీ గిరిజన నిరుద్యోగ యువతను తీవ్రంగా మోసం చేస్తుందని మండిపడ్డారు. ముఖ్యమంత్రి చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వలన ఆదివాసి గిరిజన నిరుద్యోగ యువత కు ఎటువంటి ప్రయోజనం లేదని ఆయన తెలిపారు. మెగా డీఎస్సీ వలన మొత్తం 766 పోస్టులకు ఆదివాసీ నిరుద్యోగులకు కేవలం 42 పోస్టులు మాత్రమే దక్కుతాయని ఇది అన్యాయం అని ఆయన విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం కళ్లు తెరిపించేందుకే ఏజెన్సీ డీఎస్సీ సాధన కమిటీ రాష్ట్ర మన్యం బందుకు పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి మన్యం బందుకు వచ్చిన విశేష స్పందన గుర్తించి ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని ఆయన డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ నుండి ఆదివాసీ ప్రాంత టీచర్ పోస్టులను మినహాయించాలని, మన్య ప్రాంతంలో శత శాతం ఉద్యోగ ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి ప్రత్యేక చట్టం తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. మెగా డీఎస్సీ ప్రకటనతో గిరిజన నిరుద్యోగ యువత కంటిమీద కునుకు లేకుండా ఆందోళన చెందుతూ తమ భవిష్యత్తుపై నీలి నీడలు కమ్ముకున్నాయా అంటూ ఆవేదన చెందుతుందని ఆయన వాపోయారు. ప్రభుత్వం స్పందించి ఏజెన్సీ స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయని పక్షంలో భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని, నిరవధిక బంధువులకు పిలుపునిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ మన్యం బంద్ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కిండంగి రామారావు, పాంగి రామన్న, కి ల్లో జగన్నాథం ఉమా మహేశ్వరరావు, ఆదివాసి పరిరక్షణ సమితి అధ్యక్షులు చట్టుమోహన్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాచిపెంట చిన్నస్వామి, జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలకు పనిచేస్తున్న డ్రైవర్లకు కనీస వేతనాలు అమలు చేయాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి అంజిబాబు

**కర్నూలు:**తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సలహాదారుడు శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలకు పనిచేస్తున్న డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక కలెక్టర్ కార్యాలయం దగ్గర ఆందోళన నిర్వహించారు యూనియన్ జిల్లా అధ్యక్షులు రంగస్వామి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఏడు సంవత్సరాలుగా తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలకు పని చేస్తున్న డ్రైవర్లకు 8800 రూపాయలువేతనం మాత్రమే చెల్లిస్తున్నారని యాజమాన్యం వాటాగా చెల్లించవలసిన పీఎఫ్ డబ్బులు ఉద్యోగుల దగ్గర నుండే వసూలు చేస్తున్నారని అన్నారు పీఎఫ్ డబ్బులను యాజమాన్యమే చెల్లించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు వీక్లీ ఆఫ్ లు పండగల సెలవు దినాలు జాతీయ సెలవులు ఏమీ అమలు చేయడం లేదని సెలవులు అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ సేవలకు అదనంగా చేస్తున్న హై




రిస్క్ ప్రెగ్నెంట్ ఉమెన్, సివియర్ ఎనీమిక్ ప్రెగ్నెంట్ ఉమెన్ సేవలకు అదనపు వేతనం చెల్లించాలని కోరారు ప్రమాదాలు జరిగినప్పుడు ఆరోగ్య బీమా ఎక్స్గ్రేషియా ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని గతంలో ఉన్న విధంగా కనీసం ఏడు లక్షల రూపాయలు ఎక్స్గ్రేషియా దహన సంస్కారాలకు ఖర్చులకు చెల్లించాలని కోరారు ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని కోరారు వాహన మరమ్మతులను వెంటనే చేపట్టాలని రిపేర్లకు అయ్యే సొమ్మును యాజమాన్యం ముందుగా చెల్లించాలని కోరారు ప్రమాదాలు జరిగినప్పుడు వాహన రిపేర్లను యాజమాన్యమే భరించాలని కోరారు సంఖ్యను బట్టి అదనపు బఫర్ సిబ్బందిని నియమించాలని కోరారు రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ యూనియన్ కార్యదర్శి లోకేష్ ట్రెజరర్ నరేంద్ర రెడ్డి ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ప్రభాకర్ తదితరులు మాట్లాడారు ధర్నా అనంతరం డిఆర్ఓ.కి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ యూనియన్ నాయకులు హుస్సేన్ పీరా బ్రహ్మానందరెడ్డి నాగేంద్రం మధు కిరణ్ మురళి రవి గౌడు అమర్ తదితరులు పాల్గొన్నారు

# యుక్త వయస్సు బాలికల కొరకు వేసవి శిక్షణా కార్యక్రమం

**- కిశోరి వికాసంపై పోస్టర్ ను విడుదల చేసిన జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి..**

**ఏలూరు:**యుక్తవయస్సులో ఉన్న బాలికలు, మహిళల ఉజ్వల భవిష్యత్ కు కిశోరి వికాసం కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పేర్కొన్నారు. కౌమార బాలికల సాధికారిత లక్ష్యంగా జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కిశోరీ వికాశంపై గోడపత్రికను శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆవిష్కరించారు. ఈనెల 2వ తేదీ నుంచి జూన్ 10 వరకు వివిధ శిక్షణా కార్యక్రమాలను యుక్తవయస్సు బాలికలకు అందిస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ శాఖలను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో ఈ ప్రత్యేక సమ్మర్ క్యాంపెయిన్ గ్రామ, వార్డు స్థాయిలో కిశోరీ బాలికల సాధికారత కొరకు ఆరు అంశాలను చర్చిస్తూ ముందుకు సాగే విధంగా పుస్తకాలను రూపొందించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా యుక్తవయస్సు బాలికలకు విద్య ప్రాముఖ్యత, సంపూర్ణ ఆరోగ్యం, రుతుపరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, ఉన్నత విద్య, కెరీర్ మార్గదర్శనం, రక్షణ అంశాలు, బాల్య వివాహాల వలన కలిగే




దుష్ప్రభావాలు, సైబర్ భద్రత, పోక్సో చట్టం వంటి అంశాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.బాలల సంరక్షణ కు అవసరం అయిన టోల్ ఫ్రీ నెంబర్ చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవల వినియోగం, స్వీయ రక్షణ, ఆర్థిక నిర్వహణ, నాయకత్వం, నిర్ణయాధికారం, లింగ వివక్ష, పునరుత్పత్తి ఆరోగ్యం, శారీరక వ్యాయామం, యోగా వంటి పలు అంశాలపై వారికి వేసవి సెలవులలో అంగన్వాడీ,సచివాలయ కేంద్ర పరిధిలో నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. గ్రామ/వార్డు స్థాయి వనరుల బృందం, అంటే మహిళా పోలీసు, అంగన్వాడీ కార్యకర్త, ఏ.ఎన్.ఎం, వి.ఓ నాయకురాలు/సభ్యురాలు, సి.ఆర్పి లేదా విద్యా కార్యదర్శి, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన క్యాలెండర్ ప్రకారం నిర్దేశిత బోధన ఆయా అంశాల మీద సంబంధిత రిసోర్స్ పర్సన్ ద్వారా అవగాహనా తరగతులు (గ్రూపు చర్చలు) నిర్వహిస్తారన్నారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు తమ నియంత్రణలో పని చేసే ఫీల్డ్ స్థాయి సిబ్బందికి అవసరమైన సూచనలు జారీ చేయాలన్నారు.ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామ, వార్డు స్థాయి బాలల సంక్షేమ, సంరక్షణ కమిటీ సమావేశాలు శుక్రవారం అన్ని సచివాలయాల్లో తప్పనిసరిగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇందుకు సంబంధించి మహిళా పోలీసులు సదరు కమిటికి మెంబర్ కన్వీనర్ గా ప్రధాన భూమిక పోషిస్తారని తెలిపారు.ప్రతిరోజూ నిర్వహించే కార్యక్రమాలను ఈసాధన పోర్టల్లో అప్లోడ్ చేయాలి,ఈ వేసవి కార్యక్రమం మొత్తం విజ్ఞానవంతం గా,ఆనందోత్సాహంగా ఉండాలని దీనిలో ప్రతీ కిశోర బాలిక పాల్గొనేలా చూడాలనీ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.కార్యక్రమంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ సాధికారత అధికారి పి. శారద,జిల్లా బాలల సంరక్షణా అధికారి డాక్టర్ సి హెచ్. సూర్య చక్రవేణి, డిపిహెచ్ఎన్ఓ జ్యోతి, పిడి ఆఫిస్ ఈవో వి. మల్లిక, చైల్డ్ హెల్ప్ లైన్ కో ఆర్డినేటర్ రాజు, డి సి పి యు సిబ్బంది జాహ్నవి, సునీత, మాధవి, రాజ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి భీమవరం కుటమి నాయకులు....

**భీమవరం:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపుమేరకు భీమవరం నియోజకవర్గం నుండి అమరావతి పున ప్రారంభ వేడుకకు 2 వేలమంది కూటమి నాయకులు స్థానిక ప్రజలు తరలి వెళ్లారు.భీమ వరం పాత బస్టాండ్ వద్ద పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి అమరావతి బస్సుల ర్యాలీని ప్రారంభించారు.ఈ సందర్భంగా పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్ నాగరాణి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్య మంత్రి కె పవన్ కళ్యాణ్ లతో నిర్వహిస్తున్న అమరావతి పునః ప్రారంభ మహాసభకు జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి 150 బస్సులలో ప్రజలు తరలి వెళుతున్నారని ప్రతి బస్సులో వారికి కావలసిన ఆహార పదార్థాలు త్రాగునీరు ఓఆర్ఎస్ మహిళా పోలీస్, వైద్య సహాయకులు, మున్సిపల్ అడ్మిన్ సచివాలయ కార్యదర్శిల సమన్వయంతో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం లేకుండా జాగ్రత్తలు తీసుకుని అమరావతి పునః ప్రారంభ



మహాసభను విజయవంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.కుటమి నాయకులు టిడిపి రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థ సారథి మాట్లాడుతూ భీమవరం నియోజవర్గం నుండి భారీ ఎత్తున బస్సులలోనూ కార్లలోనూ ప్రజలు కూటమి నాయకులు అత్యంత ఉత్సాహంతో ప్రధాని మోడీ అమరావతి పునః ప్రారంభ వేడుకల్లో పాల్గొంటున్నామని ప్రధాని చేతులమీదుగా రాజధాని లోని హైకోర్టు రాష్ట్ర సచివాలయం ఇతర ప్రభుత్వ సముదాయాలకు శంకుస్థాపనలు చేయడంపట్ల రాష్ట్ర ప్రజలు సంతోషాన్ని హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు.టిడిపి కార్యదర్శి కోళ్ల నాగేశ్వర రావు మాట్లాడుతూ ప్రపంచం గర్వించదగ్గ రాష్ట్ర రాజధాని అమరావతి పునప్రారంభ వేడుకకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాదిమంది హాజరవుతున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఇందుకూరి సుబ్రహ్మణ్యరాజు గూడూరి సుబ్బారావు భారతీయ జనతా పార్టీ పట్టణ తూర్పు పశ్చిమ అధ్యక్షులు ఓబిలిశెట్టి ప్రసాద్ అడబాల శివ కూటమి నాయకులు చెరుకూరి కృష్ణంరాజు ఉప్పులూరి చంద్రశేఖర్ గంటా త్రిమూర్తులు నేదునూరి గంగాధర్ తిలక్ కోరిపల్లి శ్రీనివాసరావు చోడిశెట్టి నారాయణస్వామి పులూరి పూర్ణచంద్ర జోషి ఎండి ఫిరోజ్ కోరాడ అంజి భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి సహాయ కమిషనర్ రామకృష్ణ మెప్మా సిటీ మేనేజర్ సుధాకర్ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# 6న భీమవరంలో 110 మంది ప్రతిభవంతులకు పురస్కారాలు..

**భీమవరం:**ఈనెల 6వ తేదీన భీమవరం త్యాగరాజ భవనంలో శ్రీవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈ విద్యా సంవత్సరంలో ప్రతిభ కనబ రిచిన 110 మంది ప్రతిభ వంతులకు పురస్కారాలను అందిస్తున్నట్లు శ్రీవిజ్ఞానవేదిక కన్వీనర్ చెరుకువాడ రంగసాయి, కంతేటి వెంకటరాజు తెలిపారు. శుక్రవారం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి ఆలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. భీమవరం పట్టణ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాల, కళాశాలలో పదో తరగతి, ఇంటర్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన 110 మంది విద్యార్థులకు సర్టిఫికేట్స్, మెడల్స్ తో పురస్కారాలను అందిస్తామని తెలిపారు. గత 27 ఏళ్లుగా శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ప్రతిభ వంతులను ప్రోత్సహిస్తూ ఈ పురస్కారాలను అందిస్తున్నామని, ఉదయం 9 గంటలకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని



అన్నారు. ఈ కార్యక్రమానిక ి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరవుతున్నారని, విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో మందిర కార్యదర్శి కుక్కల బాల, పుప్పాళ్ళ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి కోహ్లీని గెలికిన టీమిండియా మాజీ క్రికెటర్ సూర్యకు హైప్ ఇస్తూ



టీమిండియా మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్ మరోసారి విరాట్ కోహ్లీపై ఇన్ డైరెక్ట్‌గా విమర్శ చేశాడు. విమర్శ కూడా కాదు.. ఒక రకంగా హేళన చేశాడని క్రికెట్ అభిమానులు అంటున్నారు. కొన్ని రోజుల క్రితం విరాట్ కోహ్లీ స్ట్రైక్‌రేట్‌పై విమర్శలు గుప్పిస్తూ.. బుమ్రా వర్సెస్ కోహ్లీ ఇకపై బెస్ట్ వర్సెస్ బెస్ట్ కాదని, ఐపీఎల్-2025లో అగ్రస్థానంలో ఉండే పదిమందిలో తానైతే కోహ్లీ పేరు చెప్పనని, తన జాబితాలో కోహ్లీ లేదనే మంజ్రేకర్ వ్యాఖ్యానించాడు. దీనిపై క్రికెట్ అభిమానులు వైల్డ్‌గా రియాక్ట్ అయ్యారు. కోహ్లీ సోదరుడు వికాస్ కోహ్లీ కూడా మంజ్రేకర్‌పై విమర్శలు గుప్పించాడు. అయితే తాజాగా ఈ ప్లేయర్‌పై ఆరెంజ్ క్యాప్ మరింత బ్రైట్‌గా కనిపిస్తోంది. అది కూడా 172 స్ట్రైక్ రేట్‌తో అంటూ పేర్కొన్నాడు. గతంలో కోహ్లీపై స్ట్రైక్ రేట్‌పై చేసిన విమర్శను పరోక్షంగా ఇక్కడ ప్రస్తావిస్తూ.. సూర్య స్ట్రైక్‌రేట్‌ను మెచ్చుకున్నాడు.ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో ఆరెంజ్ క్యాప్ కోసం సూర్యకుమార్ యాదవ్‌తో పాటు గుజరాత్ టైటాన్స్ ఆటగాడు సాయి సుదర్శన్, విరాట్ కోహ్లీ కూడా పోటీ పడుతున్నారు. వీరి ముగ్గురి మధ్య ఆరెంజ్ క్యాప్ తరచూ మారుతూ ఉంటుంది. సీజన్ పూర్తి అయ్యాక ఎవరు ఆరెంజ్ క్యాప్ గెలుచుకుంటారో కానీ.. ప్రస్తుతం అయితే ఆరెంజ్ క్యాప్.. ఆటగాళ్ల హెడ్స్‌పై మారుతూ ఉంది. విరాట్ కోహ్లీ 10 మ్యాచ్‌ల్లో 138.87 స్ట్రైక్ రేట్‌తో 443 పరుగులు చేశాడు. అందులో 6 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఆరెంజ్ క్యాప్ రేసులో కోహ్లీ ప్రస్తుతం 3వ స్థానంలో అన్నాడు. సాయి సుదర్శన్ 9 మ్యాచ్‌ల్లో 150 స్ట్రైక్ రేట్‌తో 456 పరుగులు చేసి రెండో ప్లేస్‌లో ఉన్నాడు. సూర్య 11 మ్యాచ్‌లు ఆడి 172.72 స్ట్రైక్‌రేట్‌తో 475 పరుగులు చేశాడు. వీరి మధ్య ఉన్న తేడా తక్కువే.. ఒక్కో మ్యాచ్‌తో ఆరెంజ్ క్యాప్ మారిపోతుంది. స్ట్రైక్ రేట్ విషయంలో సూర్య మెరుగ్గా ఉన్నాడు.ఎందుకంటే అతను అగ్రెసివ్ ప్లేయర్, అతని బ్యాటింగ్ ఆర్డర్, అతని టీమ్ బ్యాటింగ్ లైనప్ అన్ని దృష్టిలో పెట్టుకొని.. అతను మంచి స్ట్రైక్ రేట్‌తో ఆడాలి. కానీ, కోహ్లీ విషయంలో అలా కాదు.. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 4 ఓవర్లలోనే 3 వికెట్లు కోల్పోయింది. అలాంటి టైమ్‌లో కోహ్లీ కచ్చితంగా ఒక ఎండ్‌లో పాతుకుపోయి.. వికెట్ కాపాడుకుంటూ ఇన్నింగ్స్ నిలబెట్టాడు. కానీ, సూర్య అలా చేస్తాడా అంటూ కోహ్లీ కంటే బెటర్‌గా అయితే చేయలేడు. ఇవన్నీ మంజ్రేకర్‌కు తెలియందు కాదు. కానీ, ఎందుకో కోహ్లీని కావాలనే టార్గెట్ చేసి.. సూర్యకు హైప్ ఇస్తూ.. కోహ్లీని హేళన చేస్తున్నట్లు ఉందని క్రికెట్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వివాదాస్పద క్రికెటర్ పై మూడు సంవత్సరాల బ్యాన్..



మొగుడు కొట్టినందుకు కాదు.. అత్త నవ్వినందుకు ఆవిడ బాధపడిందనే తెలుగు సామెతను గుర్తుచేసేలా కేరళ క్రికెట్ సంఘం (కేసీఏ) ఓ మాజీ క్రికెటర్ పై చర్యలు తీసుకుంది.. అసలు ఆ చర్య తీసుకుంటే ఎంత..? తీసుకోకుంటే ఎంత? అనే పరిస్థితుల్లో కేసీఏ నిర్ణయం వివాదాస్పదం అవుతోంది.శ్రీశాంత్ గుర్తున్నాడా? టీమ్ ఇండియా మాజీ ఆటగాడు. వివాదాస్పద ప్రవర్తనకు తోడు ఫిక్సింగ్ ఆరోపణలతో పలుసార్లు వార్తల్లో నిలిచాడు. బీసీసీఐ నుంచి నిషేధానికి గురయ్యాడు. అలాంటి శ్రీశాంత్.. మళ్లీ నిషేధానికి గురయ్యాడు.శ్రీశాంత్ ప్రత్యేకత ఏమంటే అతడు కేరళ నుంచి టీమ్ ఇండియాకు ఆడిన క్రికెటర్. మంచి పేస్ ఉన్న అతడు కొన్ని మ్యాచ్ లను గెలిపించాడు కూడా. పైగా 2007 తొలి టి20 ప్రపంచ కప్ ఫైనల్ లో పాకిస్థాన్ పై శ్రీశాంత్ పట్టిన క్యాచ్ ఎప్పటికీ భారత అభిమానుల గుండెల్లో నిలిచి ఉంటుంది. 2011 వన్డే ప్రపంచ కప్ గెలిచిన జట్టులోనూ సభ్యుడైన శ్రీశాంత్ అరుదైన ఘనత అందుకున్నడు. అయితే, ఫామ్ కోల్పోయి జట్టుకు దూరమైన అతడు.. ఫిక్సింగ్ తో శాశ్వతంగా దూరమయ్యాడు. చివరకు సినిమాల్లోనూ నటించాడు.తమ రాష్ట్రానికి చెందిన శ్రీశాంత్ ను కేరళ ప్రజలు బాగా ఆరాధిస్తారు. అయితే, తాజాగా అతడిపై కేరళ క్రికెట్ సంఘం (కేసీఏ) చర్యలు తీసుకుంది. మూడేళ్లు సస్పెండ్ చేసింది.కేరళ క్రికెట్ లీగ్ లో కొల్లం ఏరీస్ ఫ్రాంచైజీకి శ్రీశాంత్ కో ఓనర్. కాగా, గత ఏడాది జరిగిన విజయ్ హజారే ట్రోఫీలో కేరళ జట్టు నుంచి శాంసన్ ను తప్పించడంపై శ్రీశాంత్ విమర్శలు చేశాడు. దీంతో సంజూను చాంపియన్స్ ట్రోఫీకి ఎంపిక చేయలేదని ఆరోపించాడు. దీనిపై కేరళ క్రికెట్ సంఘం ఆగ్రహానికి గురైంది. గత నెల 30న జరిగిన సమావేశంలో శ్రీశాంత్ పై సస్పెన్షన్ నిర్ణయం తీసుకుంది. తమ గౌరవ, ప్రతిష్ఠలకు భంగం కలిగించిందుకు శ్రీశాంత్ పై ఈ చర్య తీసుకోవాల్సి వచ్చిందని కేసీఏ వివరించింది.

# హావెల్స్ బ్రాండ్ లాయిడ్ నుంచి నయా ఎయిర్ కండిషనర్..




దేశవ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి. ఎండాకాలంలో ఫ్యాన్ కన్నా ఏసీ ఉంటే బాగుంటుందని చాలామంది అనుకుంటూ ఉంటారు. ఎన్నో యేళ్లుగా %ూజం% మన జీవితంలో ఒక పార్ట్ అయిపోయాయి. బయట ఎంత వేడిగా ఉన్నా గది లోపల ఉష్ణోగ్రతను కంట్రోల్ చేస్తూ మనల్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. ఇందుకు కోసం తక్కువ బడ్జెట్లో అత్యాధునిక ఏసీ కోరుకునే వారికి గుడ్న్యూస్.. ఎప్పుడు ప్రజలకు సరసమైన ధరలకు అర్టిఫిషియల్ ఇంటలిజన్స్ టెక్నాలజీతో కొత్త తరం ఏసీలను ప్రవేశపెట్టింది లాయిడ్.వేసవిలో చల్లదనం కోరుకునే వారి కోసం న్యూ జెనరేషన్ అందుబాటులోకి వచ్చాయి. ఇందులో భాగంగా ఈ సిరీస్లో, హావెల్స్ ఇండియా లిమిటెడ్కు లాయిడ్ తన కొత్త గదిలోని వాతావరణానికి అనుగుణంగా పనిచేసే ఎయిర్ కండిషనర్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇది భారతదేశంలోద్వారా నియంత్రించే మొదటి అవుతుందని కంపెనీ పేర్కొంది. కొత్త శ్రేణి అధిక పనితీరు, శక్తి-సమర్థవంతమైన చల్లదనాన్ని అందిస్తుందని తెలిపింది.లాయిడ్ బ్రాండ్ ఇప్పటికే మార్కెట్లో బలమైన చోటును దక్కించుకుంది. స్మార్ట్ ఇన్వర్టర్, 5-స్టార్ శక్తి-సమర్థవంతమైన, ఫ్రాస్ట్ సెల్ఫ్-క్లీన్ టెక్నాలజీని కలిగి ఉన్న దేశవ్యాప్తంగా ప్రజల మనస్సులను చూరగొన్నది. ఇప్పుడు, టెక్నాలజీతో కూడిన ఈ కొత్త మోడల్లను మార్కెట్లోకి తీసుకువచ్చింది. చక్కటి రూపంతోపాటు సౌకర్యం, ఆటోమేషన్ను కొత్త ఎత్తులకు తీసుకెళ్తాయని కంపెనీ వెల్లడించింది. నేటి యుగంలో, వాషింగ్ మెషీన్లు, రిఫ్రిజిరేటర్లు సహా ఇతర గృహోపకరణాలలో కూడా టెక్నాలజీ వినియోగం వేగంగా పెరుగుతోంది. వినియోగదారులు ఇప్పుడు తమ వినియోగానికి అనుగుణంగా సర్దుబాటు చేసుకునే, స్మార్ట్ పరికరాలను కోరుకుంటున్నారు. ఈ సందర్భంలోనే కొత్త లాయిడ్ %ూజ%లు అద్భుతమైన చల్లదనాన్ని అందించడమే కాకుండా వినియోగదారు అలవాట్లను అర్థం చేసుకుంటాయి. సెట్టింగ్లను ఆటోమెటిక్గా సర్దుబాటు చేస్తాయి.లాయిడ్ స్టన్ఎయిర్ స్మార్ట్ అనేక నాణ్యత మెరుగుదలలతో వస్తాయి. ఈ ఏఐ స్మార్ట్ ఫ్యూచర్లతో కూడిన ఏసీ వినియోగదారు చల్లదనానికి అలవాట్లను అర్థం చేసుకోవడం ద్వారా ఉష్ణోగ్రతను ఆటోమెటిక్గా సర్దుబాటు చేస్తుంది. మీకు రాత్రిపూట చల్లని గాలి అవసరమా లేదా పగటిపూట తక్కువ కూలింగ్ అవసరమా, ఇది ఎటువంటి మాన్యువల్ సెట్టింగ్లు లేకుండా ఆటోమెటిక్గా సర్దుబాటు చేసుకుంటుంది.ఈ లాయిడ్ స్టన్ఎయిర్ స్మార్ట్ ఫీచర్స్ అంతర్నిర్మిత శక్తి పర్యవేక్షణ వ్యవస్థను కలిగి ఉంటాయి. ఇది వినియోగదారులు రోజువారీ, వారపు లేదా నెలవారీ విద్యుత్ వినియోగ లక్ష్యాలను సెట్ చేయడానికి అనుమతిస్తుంది. వేసవి కాలంలో విద్యుత్ బిల్లులలో ఆకస్మిక పెరుగుదలను నివారించడానికి ఇది రియల్-టైమ్ ట్రాకింగ్ను అందిస్తుంది. ఈ ఫీచర్ గది ఉష్ణోగ్రత, గదిలోని వ్యక్తుల సంఖ్య ఆధారంగా కూలింగ్ అవుట్పుట్ను సర్దుబాటు చేస్తుంది. ఇది అధిక శక్తి వినియోగాన్ని నివారించడంలో ప్రభావవంతమైన కూలింగ్ను నిర్ధారించడంలో సహాయపడుతుంది.ఎయిర్ఫ్లో స్థలం అంతటా చల్లని గాలిని సమానంగా పంపిణీ చేస్తుంది.

ఈ 6 ఇన్ 1 ఎక్స్పాండబుల్ వద్ద కూడా చల్లబరుస్తుంది. తక్షణ ఉపశమనం కోసం, రాపిడ్ కూలింగ్ కేవలం 30 సెకన్లలో ఉష్ణోగ్రతను తగ్గిస్తుంది. 20% మెరుగైన ఎయిర్ఫ్లో ద్వారా ఆధారితం, 10% పెరిగిన ఎయిర్ఫ్లో సర్దుబాటు చేసుకుంటుంది.ఆధారిత డైరెక్ట్ వాయిస్ కమాండ్ హ్యాండ్స్-ఫ్రీ నియంత్రణను అందిస్తుంది. ఇది డేటా, స్మార్ట్ ఫోన్లు లేదా పరికరాల అవసరం లేకుండా ఆన్/ఆఫ్ చేసుకుంటుంది. ఉష్ణోగ్రత, ఫ్యాన్ వేగాన్ని మార్చడం వంటి అన్ని ముఖ్యమైన ఆదేశాలకు మద్దతు ఇస్తుంది. కాబట్టి హాలో లాయిడ్ చెప్పండి!! ఇంటరాక్టివ్ ఫాసియా, రిబ్బెడ్ గ్లాస్-ప్రేరేపిత డిజైన్ ప్రీమియం, ఆధునిక టచ్ దీనిని తెలివితేటలు, శైలి పరిపూర్ణ సమ్మేళనంగా చేస్తుంది. ఆన్ చేసినప్పుడు స్లైడింగ్ ఫాసియా దాని అందాన్ని మరింత పెంచుతుంది.ఈ పవర్ ప్యాక్డ్ ఇన్-బిల్ట్ ఎయిర్ ప్యూరిఫైయర్ను కూడా అందిస్తుంది. ఇది గది నిజ-సమయ సూచిం చడమే కాకుండా దాని వినియోగదారులకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కూడా సృష్టిస్తుంది. ఉత్పత్తిఅందాన్ని మరింత పెంచడంలో మూడ్ లైటింగ్ గొప్ప పాత్ర పోషిస్తుంది. స్టాండ్-బై మోడ్లో ఉన్నప్పుడు కూడా వినియోగదారులు తమ ఇష్టానికి, అవసరాలకు అనుగుణంగా 7 మూడ్ లైటింగ్ కలర్ ఆప్షన్లను ఎంచుకోవచ్చు. ఈ కొత్త భారతీయ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని రూపొందించడం జరిగింది.

## స్పోర్టీ లుక్‌తో ఆకర్షిస్తున్న నయా ఈవీ బైక్



భారతీయ ఆటోమొబైల్ మార్కెట్‌లో ఎలక్ట్రిక్ బైక్‌లు ధర అనేది సామాన్యులకు దూరంగా ఉంటుంది. అయితే ఇటీవల కాలంలో ఈవీ స్కూటర్ల ధరల స్థాయిలోనే కొన్ని కంపెనీలు ఈవీ బైక్స్‌ను రిలీజ్ చేస్తున్నారు. తాజాగా ఒడిస్సీ కంపెనీ బడ్జెట్ ఫ్రెండ్లీ ఈవీ బైక్‌ను మార్కెట్‌లో రిలీజ్ చేసింది. ఒడిస్సీ ఈవీ బైక్ మంచి స్పోర్టీ లుక్‌తో ఆకట్టుకుంటుంది. ఒడిస్సీ కంపెనీ దేశంలోనే అత్యంత చౌకైన ఎలక్ట్రిక్ స్పోర్ట్స్ బైక్‌గా పేరు పొందిన ఎవోకిస్ లైట్‌ను విడుదల చేసింది. ఈ బైక్ ప్రారంభ ధర కేవలం రూ.1,18,000గా ఉంది. ఈ ఎలక్ట్రిక్ బైక్‌కు 60 వాట్స్ బ్యాటరీతో ఆకట్టుకుంటుంది. ఒడిస్సీ ఎవోకిస్ లైట్ ఈవీ బైక్‌ను ఒక్కసారి ఛార్జ్ చేస్తే 90 కి.మీ.లు మైలేజ్ అందిస్తుంది. అలాగే ఎవోకిస్ లైట్ గంటకు 75 కి.మీ వేగంతో దూసుకుపోతుంది. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో ఒడిస్సీ ఎలక్ట్రిక్ వ్యవస్థాపకుడు నెమిన్ వోరా మాట్లాడుతూ స్పోర్టి రైడ్‌లను గతంలో కంటే మరింత అందుబాటులోకి తెవడమే లక్ష్యంగా ఈ ఈవీ బైక్‌ను రిలీజ్ చేశామని పేర్కొన్నారు. ఈ బైక్ పనితీరుతో పాటు సరసమైన ధరలకు సంబంధించి కచ్చితమైన కలయికగా ఉంటుంది. ఎవోకిస్ లైట్ అధునాతన లక్షణాలతో ఆకట్టుకుంటుంది. కీలెస్ ఇగ్నిషన్, మల్టిపుల్ డ్రైవింగ్ మోడ్‌లు, మోటార్ కట్-ఆఫ్ స్విచ్, యాంటీ-థెఫ్ట్ లాక్, స్మార్ట్ బ్యాటరీ వంటి ఫీచర్లు ఈ బైక్‌ను మరింత ఆకర్షించేలా చేస్తున్నాయి. ఈ ఎలక్ట్రిక్ బైక్ కోబాల్ట్ బ్లూ, ఫైర్ రెడ్, లైమ్ గ్రీన్, మాగ్నా వైట్ మరియు బ్లాక్ వంటి ఐదు రంగుల్లో కొనుగోలుకు అందుబాటులో ఉంది.

## మరింత వేగంగా యూపీఐ సేవలు..




దేశంలో పెరిగిన యూపీఐ లావాదేవీల నేపథ్యంలో వినియోగదారు అనుభవాన్ని మెరుగుపరచడానికి, అలాగే జాప్యాలను తగ్గించడానికి నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక చర్యలు తీసుకుంది. యూనిఫైడ్ పేమె ంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలకు సంబం ధించిన రెస్పాండ్ సమయాన్ని కఠిన తరం చేసింది. ఇటీవల జారీ చేసిన సర్క్యులర్‌లో జూన్ 16, 2025 నుంచి వివిధ యూపీఐ సేవలలో వేగవంతమైన ప్రాసెసింగ్ ప్రమాణాలను అమలు చేయాలని ఎన్‌పీసీఐ బ్యాంకులు, చెల్లింపు యాప్‌లను ఆదేశించింది. చెల్లింపు ప్రాసెసింగ్, లావాదేవీల ధ్రువీకరణ, రివర్సల్స్‌లో జాప్యాలను తగ్గించడం ఈ చర్య లక్ష్యం. ఈ వేగవంతమైన కాలక్రమాలు సాంకేతిక క్షీణతలు లేదా సేవా అంతరాయాల పెరుగుదలకు దారితీయకుండా చూసుకోవాలని ఎన్‌పీసీఐ అన్ని పాల్గొనే సంస్థలకు సూచించింది.ముఖ్యంగా లావాదేవీ స్థితిని తనిఖీ చేయడానికి గతంలో 30 సెకన్లు సమయం ఉండగా దాన్ని 10 సెకన్లకు తగ్గించారు. లావాదేవీ రివర్స్ చేయడానికి గతంలో 30 సెకన్లు సమయం ఉండగా దాన్ని కూడా 10 సెకన్లకు తగ్గించారు. అలాగే యూపీఐ ఐడీను ధ్రువీకరించడానికి గతంలో 15 సెకన్లు సమయం ఉండగా దాన్ని కూడా 10 సెకన్లకు తగ్గించారు. ఏప్రిల్ 12న యూపీఐ లావాదేవీలకు చాలా అంతరాయం కలిగింది. ముఖ్యంగా ఎన్‌పీసీఐ సాంకేతిక సమస్యల కారణంగా పాక్షిక లావాదేవీ వైఫల్యాలను అంగీకరించింది. అలాగే త్వరిత పరిష్కారానికి హామీ ఇచ్చింది. ఏప్రిల్ నెలలో దేశంలో రోజువారీ యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) లావాదేవీలు 600 మిలియన్ల మార్కును చేరుకున్నాయి. ఈ నెలలో 596 మిలియన్ల లావాదేవీలను నమోదు చేసింది. మార్చిలో ఇది 590 మిలియన్ల దాటిందని ప్రభుత్వం తెలుపుతుంది.

# హోమ్‌లోన్ తీసుకునే వారికి ఎల్ఐసీ గుడ్‌న్యూస్



లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు సంబంధించిన ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ గృహ రుణ రుణ రేటుకు బెంచ్‌మార్క్‌ను 25 బేసిస్ పాయింట్లు (0.25 శాతం) తగ్గించింది. ఈ రేటు తగ్గింపు వల్ల ఇప్పటికే ఉన్న రుణగ్రహీతలతో పాటు కొత్త గృహ రుణ గ్రహీతలకు ప్రయోజనం చేకూరుస్తుందని ఎల్ఐ సీహెచ్ఎఫ్ఎల్ ఒక ప్రకటనలో తెలిపింది. ఏప్రిల్ 9, 2025న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును 0.25 శాతం తగ్గించిన తర్వాత గృహ రుణ బెంచ్‌మార్క్‌లో ఈ రేటు తగ్గింపు ప్రకటించారు. ఎల్ఐసీహెచ్ఎఫ్ఎల్ ద్వారా గృహ రుణాలకు వడ్డీ రేటు ఇప్పుడు 8 శాతం నుంచి ప్రారంభమవుతుంది. ఈ రేటు తగ్గింపు కారణంగా గృహ రుణ వడ్డీ మొత్తం మరింత అందుబాటులోకి వచ్చిందని నిపుణులు చెబుతున్నారు. ఈ కొత్త రేట్లు ఏప్రిల్ 28 నుంచి అమల్లోకి వచ్చాయి. సాధారణంగా గృహ రుణాలను రెండు వర్గాలుగా వర్గీకరిస్తూ ఉంటారు ఫిక్స్‌డ్ రేటు గృహ రుణాలు, ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలు. ఈ రేటు తగ్గింపు ఫ్లోటింగ్ రేటు గృహ రుణాలకు ప్రయోజనం చేకూరుస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఫ్లోటింగ్ వడ్డీ రేటు గృహ రుణం బెంచ్‌మార్క్ రేటుపై ఆధారపడి ఉంటుంది. కాబట్టి బెంచ్‌మార్క్ రేటు మారినప్పుడల్లా వడ్డీ రేటు సవరించి కొత్త వడ్డీ రేటును వసూలు చేస్తారు. సాధారణంగా ఫిక్స్‌డ్ వడ్డీ రేటుతో వచ్చే గృహ రుణాలు పోలిస్తే ఫ్లోటింగ్ వడ్డీ రేట్లు చౌకగా ఉంటాయి. ఫిక్స్‌డ్ వడ్డీ రేట్లు ఫ్లోటింగ్ వడ్డీ రేట్ల కంటే 1 శాతం నుంచి 2.5 శాతం వరకు ఎక్కువగా ఉంటాయి. ఫ్లోటింగ్ వడ్డీ రేటులో పెరుగుదల, తగ్గుదల తాత్కాలికమే, ఎందుకంటే ఇది మార్కెట్ ట్రెండ్‌లు, బెంచ్‌మార్క్ రేట్ల కదలిక మరియు బ్యాంక్ నిర్ణయించిన దాని ప్రకారం మారుతుంది. గృహ రుణాలు, ఇతర రుణాలు ఇప్పుడు బెంచ్‌మార్క్ రెపో రేటుతో అనుసంధానించి ఉంటాయి. కాబట్టి ఆర్‌బీఐ రెపో రేటుపై తీసుకునే నిర్ణయం మేరకు మీ గృహ రుణాలపై వడ్డీ రేట్లు ఆధారపడి ఉంటాయి.

## ఆ రెండు కంపెనీలను వెనక్కి నెట్టిన టీవీఎస్ ఈవీ మార్కెట్‌లో టీవీఎస్ హవా



ఏప్రిల్ 2025 నాటికి భారతదేశ ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన మార్కెట్లో టీవీఎస్ మోటార్ అగ్రగామిగా అవతరించింది. గతంలో అగ్రస్థానంలో బజాజ్ ఆటో, ఓలా ఎలక్ట్రిక్‌లను అధిగమించి మరీ టీవీఎస్ ఈ స్థానానికి చేరింది. గత నెలలో టీవీఎస్ 19,736 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 154 శాతం సూచిస్తుందని, అలాగే పెరుగుదల 22 శాతం మార్కెట్ వాటాతో ఉందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఓలా ఎలక్ట్రిక్ 19,709 యూనిట్లను విక్రయించింది. ఇది గత సంవత్సరం కంటే 42 శాతం తగ్గుదల, 21 శాతం మార్కెట్ వాటాతో కలిగి ఉంది. అలాగే బజాజ్ ఆటో 151 శాతం వృద్ధిని సాధించి 19,001 యూనిట్లకు చేరుకుంది. అలాగే 21 శాతం మార్కెట్ వాటాను పొందింది.అలాగే ఇటీవల అమ్మకాల్లో వృద్ధిని చూపుతున్న ఏథర్ ఎనర్జీ ఈవీ స్కూటర్ల అమ్మకాలు 31 శాతం పెరిగి 13,167 యూనిట్లకు చేరుకున్నాయి. అంటే దాదాపు 14 శాతం మార్కెట్ వాటా ఏథర్ పొందింది. అలాగే హీరో మోటోకార్ప్ 6,123 యూనిట్లు అమ్ముడుపోయి 7 శాతం మార్కెట్ వాటాతో 540 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఓలా ఎలక్ట్రిక్ నెలనెలా తన మార్కెట్ వాటాను పెంచుకున్నప్పటికీ అమ్మకాలు తగ్గడానికి పెరిగిన పోటీ, వ్యూహాత్మక మార్పులే కారణమని నిపుణులు చెబుతున్నారు. భవిష్ అగర్వాల్ నేతృత్వంలోని కంపెనీ మహారాష్ట్రతో సహా అనేక రాష్ట్రాల్లో ట్రేడ్ సర్టిఫికెట్లు, వాహన రిజిస్ట్రేషన్లకు సంబ ంధించిన ఉల్లంఘనల కారణంగా గణనీయమైన నియ ంత్రణ పరిశీలనలో ఉంది. ముఖ్యంగా చాలా వరకు షోరూమ్‌లను మూసేసే పరిస్థితికి వచ్చింది. అయితే మహారాష్ట్రలోని 100 కి పైగా షోరూమ్‌లను మూసివేయాలని గుప్పుమన్నాయి.

న్యూస్-9
సామాజిక అవసరం...సామాన్యుడి ఆయుధం
తెలుగు దినపత్రిక
www.news9-india.com
news9.india News9India_ news9telugudaily

## అదృష్టం అంటే ఈ అమ్మడిదే.. సూర్యకు జోడిగా స్టార్ హీరోయిన్



తమిళ్ హీరోలతో వరుసగా సినిమాలు చేస్తూ హిట్స్ అందుకుంటున్నాడు దర్శకుడు వెంకీ అట్లూరి. తెలుగులో హీరోగా కెరీర్ మొదలు పెట్టి ఆతర్వాత దర్శకుడిగా మారాడు వెంకీ అట్లూరి. ఇటీవలే ధనుష్ హీరోగా నటించిన సార్ సినిమాతో మంచి విజయాన్ని అందుకున్నాడు. ఆతర్వాత దుల్కర్ సల్మాన్ తో కలిసి లక్కీ భాస్కర్ సినిమా చేశాడు. ఈ సినిమా కూడా మంచి విజయాన్ని అందుకుంది. ఇక ఇప్పుడు స్టార్ హీరో సూర్యతో కలిసి సినిమా చేస్తున్నాడు వెంకీ అట్లూరి. ఇప్పటికే ఈ సినిమా ఫిక్స్ అయ్యింది. సూర్య రీసెంట్ గా రెట్రో సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమాకు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా మంచి టాక్ తో దూసుకుపోతుంది.ఇక ఇప్పుడు సూర్య, వెంకీ అట్లూరి దర్శకత్వంలో సినిమా చేస్తున్నాడు. ఈ సినిమా పనులు ఇప్పటికే మొదలు పెటే ట్శాడట్ వెంకీ. ఇక ఈ సినిమాలో హీరోయిన్ ను కూడా ఫిక్స్ చేశారని తెలుస్తుంది. వెంకీ , సూర్య కాంబినేషన్ లో తెరకెక్కుతున్న సినిమాలో కీర్తిసురేష్ హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. ఇప్పటికే కీర్తిసురేష్ ను సంప్రదించారని ఆమె కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని అంటున్నారు. అయితే ఇటీవలే నితిన్ హీరోగా నటిస్తున్న గా చేస్తుందని టాక్ వచ్చింది.

## విజయ్ దేవరకొండపై దేశ ద్రోహం కేసు..



రౌడీ హీరో విజయ్ దేవరకొండ మరోసారి తన నోటి దురుసుతో ఇబ్బందుల్లో పడ్డారు. ఇప్పటికే చాలాసార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేసి విమర్శలు కొనితెచ్చుకున్న విజయ్ దేవరకొండ మరోసారి అలాంటి కామెంట్స్ చేసి కష్టాల్లో పడ్డారు. ఏకంగా పహల్గాం ఉగ్రదాడిపైనే అనుచిత వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.విజయ్ దేవరకొండ పహల్గాం ఉగ్రదాడిపై చేసిన వ్యాఖ్యలు తాజాగా వివాదాస్పదంగా మారాయి. ఆయన వ్యాఖ్యలను గిరిజన సంఘాలు తీవ్రంగా ఖండించాయి. ఈ మేరకు హైదరాబాద్ లోని న్యాయవాది లాల్ చౌహాన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయనపై దేశ ద్రోహం కేసు నమోదు చేయాలన్నారు.పహల్గాం ఉగ్రదాడిపై విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. గిరిజనులను కించపరిచేలా వ్యాఖ్యలు చేశారని ఆయనపై గిరిజన సంఘాలు తీవ్రమైన ఆరోపనలు చేస్తున్నాయి. కోలీవుడ్ ప్రముఖ నటుడు సూర్య నటించిన రెట్రో సినిమా ప్రీరిలీజ్ ఈవెంట్ లో విజయ్ ఈ వ్యాఖ్యలు చేశాడు. ఈ కార్యక్రమంలో విజయ్ దేవరకొండ మాట్లాడుతూ.. పహల్గాం ఉగ్ర దాడి వందల సంవత్సరాల క్రితం గిరిజన వర్గాల మధ్య జరిగిన ఘర్షణలను పోలి ఉన్నాయి. అసలు 500 సంవత్సరాల క్రితం గిరిజనులు కొట్టు కున్నట్లు, వీళ్ల (ఉగ్రవాదులు) బుద్ధి లేకుండా, కామన్ సెన్స్ లేకుండా పనులు చేస్తున్నారు అని విజయ్ దేవరకొండ అన్నారు. తాను ఖుషి సినిమా షూటింగ్ సమయంలో పహల్గాం సందర్శించానని అన్నాడు. ఇక విజయ్ వ్యాఖ్యలు తమను కించపరిచేలా ఉన్నాయని.. ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని గిరిజన సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇక చౌహాన్ ఇచ్చిన ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు.. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.ప్రస్తుతం విజయ్ దేవరకొండ నటిస్తున్న చిత్రం కింగ్ డమ్. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి ఈ చిత్రాన్ని ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. సితార ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్‌పై సూర్యదేవర నాగవంశీ ఈ పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇందులో విజయ్ సరసన యంగ్ బ్యూటీ భాగ్య శ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది.

## పవన్ కల్యాణ్ కు షాక్ ఇచ్చిన అల్లు అర్జున్ మెగా ఫ్యామిలీ అలెర్ట్



సెలబ్రిటీలు బయటకనపడితే మొదట మన దృష్టి వెళ్లేది వాళ్ల డ్రెస్సింగ్ స్టైల్ మీదకే. రకరకాల ఫ్యాషన్ బ్రాండ్ లతో సినీ ప్రముఖులు దర్శనమిస్తుంటారు. అయితే తాజాగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి తన క్రేజీ డ్రెస్సింగ్ స్టైల్ తో కెమెరాకు చిక్కారు. తాజాగా ముంబై వేదికగా నాలుగు రోజులపాటు జరగనున్న 'వరల్డ్ ఆడియో విజువల్ ఎంటర్‌టైన్‌మెంట్ సమ్మిట్'(వేవ్స్)లో సందడి చేసేందుకు అల్లు అర్జున్ ముంబై బయల్దేరారు అక్కడ ఆయన వేసుకున్న టీషర్ట్ అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది.ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'నెల్లూరు పెద్దారెడ్డి తాలూకా' అనే మీమ్ ను తన టీ షర్ట్ పై వేసుకొని కనిపించాడు. ఇది సోషల్ మీడియా లో తెగ వైరల్ గా మారింది. ఇంతకు ముందు ఎన్నికల సమయంలో పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ 'పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా' అంటూ రాష్ట్రవ్యాప్తంగా ట్రెండ్ చేసిన సంగతి తెలిసిందే. బైకుల మీద, కార్ల మీద ఎక్కడ చూసిన ఇదే ట్రెండింగ్ అవుతూ కనిపించింది. ఇప్పుడు అల్లు అర్జున్ సైతం 'నెల్లూరు పెద్దారెడ్డి తాలూకా' అనే మీమ్ తో ఉన్న టీ షర్ట్ ధరించడంతో అందరూ ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది.అయితే దీనిపై నెటిజన్లు రకరకాలుగా కామెంట్స్ చేస్తున్నారు. గతంలో అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. 'నెల్లూరు పెద్దారెడ్డి తాలూకా' సీన్ లో కూడా బ్రహ్మానందం ను పోలీసులు అరెస్ట్ చేస్తారు. నెల్లూరు పెద్దారెడ్డి అని చెప్పినా అరెస్ట్ చేస్తారు. అయితే ఇది కామెడీ సీన్ అయినప్పటికీ ఇలాంటి మీమ్ అల్లు అర్జున్ ధరించడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఇక తాజాగా సంధ్య థియేటర్ ఘటనలో గాయపడ్డ శ్రీతేజ్ కూడా ఆస్పత్రి డిశ్చార్జ్ కావడంతో.. బన్నీ ఇలాంటి సమయంలో ఈ మీమ్ తో కనిపించడంతో పోలీసులకు తన వైఖరి తెలిపేందుకే అల్లు అర్జున్ ఈ టీషర్టు ధరించినట్లు కామెంట్స్ వినిపిస్తున్నాయి. మరికొంతమంది మాత్రం పవన్ కల్యాణ్ 'పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా'కు కౌంటర్ ఇచ్చాడుగా అని గుసగుసలు ఆడుకుంటున్నారు.

అయితే తాజాగా జరిగిన వేవ్స్ సమ్మిట్ 2025లో మాత్రం యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా తనకు గొప్ప స్ఫూర్తి ఇచ్చిన వాళ్లలో మావయ్య మెగాస్టార్ చిరంజీవి ఒకరని, ఆయన ప్రభావం నామీద చాలా బలంగా పని చేసిందని చెప్పుకొచ్చారు. ఇక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో తెరకెక్కిన సినిమా 'పుష్ప 2: ది రూల్'. లాస్ట్ ఇయర్ డిసెంబర్ లో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనాలు క్రియేట్ చేసిందో చెప్పాల్సిన అవసరం లేదు.

## విడాకులకు రెడీ అయిన మరో సెలబ్రిటీ జంట, పెళ్లి ఫొటోలు డిలీట్




"ఆర్ఆర్ఆర్" సినిమాలోని "ఎత్తర జెండా" పాటతో తెలుగు ప్రేక్షకుల హృదయాలను కొల్లగొట్టిన గాయని హారిక నారాయణ్ వైవాహిక జీవితంలో కలతలు మొదలయ్యాయా? ఆమె తన భర్తతో విడాకులు తీసుకోబోతోందా? గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న ఈ వార్తలు టాలీవుడ్లో హాట్ టాపిక్గా మారాయి.హారిక తన ఇన్స్టాగ్రామ్ ఖాతా నుండి తన వివాహ మరియు నిశ్చితార్థపు ఫోటోలను తొలగించడంతో ఈ ఊహాగానాలకు మరింత బలం చేకూరింది. అంతేకాకుండా, ఆమె భర్త పృథ్వీ వెంపటి ఇన్స్టాగ్రామ్ ఖాతాలో కూడా హారికతో దిగిన ఒక్క ఫోటో కూడా కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోంది. అయితే, ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, వీరిద్దరూ ఇంకా ఒకరినొకరు ఇన్స్టాగ్రామ్లో ఫాలో అవుతున్నారు.గత ఏడాది మార్చిలో ప్రేమించి పెళ్లి చేసుకున్న ఈ జంట విడిపోవడానికి గల కారణాలు ఏమిటనేది తెలియాల్సి ఉంది. హారిక లేదా ఆమె కుటుంబ సభ్యులెవరూ ఈ విషయంపై ఇంకా స్పందించలేదు. దీంతో సోషల్ మీడియాలో అభిమానులు రకరకాల ఊహాగానాలు చేస్తున్నారు. ఇది కేవలం అపార్థమా లేక నిజంగానే వీరి బంధం ముగింపుకు వచ్చిందా అనేది వేచి చూడాలి.

## 2025లో బెస్ట్ సినిమా ఇదే.. ఎవరూ ఊహించని విధంగా అవార్డు



తెలుగు సినిమా వేదికపై ప్రయోగాత్మక చిత్రాలకు పట్టం కట్టే సమయం ఇది. దాసరి ఫిలిం అవార్డ్స్ 2025 వేడుకలో సంచలనం సృష్టించింది 'శబరి' చిత్రం. వరలక్ష్మి శరత్ కుమార్ తనదైన శైలిలో ప్రధాన పాత్ర పోషించిన ఈ చిత్రం, ప్రేక్షకులను కట్టిపడేసే కథాంశంతో ఉత్తమ కథా చిత్రంగా అవార్డును సొంతం చేసుకుంది.అమెరికాలో స్థిరపడిన నిర్మాత మహేంద్రనాథ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, విడుదలైన నాటి నుండి 'శబరి' తన విభిన్నమైన కథతో సినీ విమర్శకుల ప్రశంసలు అందుకుంది. ఇప్పుడు ప్రతిష్టాత్మకమైన దాసరి ఫిలిం అవార్డుల్లో ఉత్తమ కథా చిత్రంగా నిలవడం ఈ సినిమా విజయానికి మరింత బలం చేకూర్చింది. కథకు ప్రాధాన్యమిచ్చే చిత్రాలను ప్రోత్సహించాలనే లక్ష్య ంతో ఈ అవార్డును ఏర్పాటు చేయడం జరిగింది.దివంగత దర్శకులు దాసరి నారాయణ రావు గారి జయంతిని జరుగుతుంది.

## ఇంతకీ నువ్వు వర్జినా కదా చెప్పు ..అదిరిపోయే అన్సర్ ఇచ్చిన స్టార్ హీరోయిన్



సెలబ్రిటీలు సోషల్ మీడియా ద్వారా నేరుగా అభిమానులతో ముచ్చటిస్తోన్న సంగతి తెలిసిందే. తమ అభిమానులు అడిగిన ప్రశ్నలకు సెలబ్రిటీలు సమాధానం ఇస్తుంటారు. అయితే ఇక్కడ కూడా వారికి వేధింపులు తప్పడం లేదు. తాజాగా ఓ హీరోయిన్ అభిమానులతో ముచ్చటించేందుకు సోషల్ మీడియాను వేదికగా చేసుకుంది. అయితే ఆ హీరోయిన్‌కు ఓ నెటిజన్ నుంచి ఊహించని ప్రశ్న ఎదురైంది. మీరు వర్జినా అని నేరుగా హీరోయిన్‌ను ప్రశ్నించాడు. నెటిజన్ అడిగిన ప్రశ్నకు ఏమాత్రం తడబడకుండా సమాధానం ఇచ్చింది సదరు బ్యూటీ. ఆ హీరోయిన్ ఇచ్చిన సమాధానంతో నెటిజన్ దెబ్బకు నోరు మూసేశాడు. నెటిజన్‌కు షాకిచ్చిన హీరోయిన్ మరెవరో కాదు మాళవిక మోహనన్.మాళవిక మోహనన్ క్రేజ్ గురించి కొత్తగా చెప్పాల్సిన పనిలేదు.తమిళ ఇండస్ట్రీలో మాళవిక మోహనన్ ఇప్పుడు స్టార్ హీరోయిన్. ఆమె ప్రముఖ సినిమాటోగ్రాఫర్ కె.యు.మోహనన్ కుమార్తె. మాళవిక మోహనన్ 2013లో మలయాళ చిత్రం "పట్టం పోల్" ద్వారా సినీ ఎంట్రీ ఇచ్చింది.తమిళంతో పాటు, మలయాళం, తెలుగు ,హిందీ చిత్ర పరిశ్రమలలో మాళవిక మోహనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.ఆ తర్వాత ఆమె "ది గ్రేట్ ఫాదర్", "పేట్ట", "మాస్టర్" వంటి విజయవంతమైన చిత్రాలలో నటించి మంచి గుర్తింపు దక్కించుకుంది.ఆమె తన నటనకు గాను అనేక అవార్డులను అందుకుంది.మాళవిక మోహనన్ తెలుగులో "హీరో" అనే చిత్రంలో నటించింది. ఆమె ప్రభాస్ హీరోగా నటిస్తున్న "రాజా డీలక్స్" సినిమాలో కూడా నటిస్తోంది.ఇక తన అందాలను ఆరబోస్తూ అభిమానులకు కిక్ ఇస్తుంది. మాళవిక మోహనన్ తన అందచందాలతో మాయ చేస్తుంది.వరుస సినిమా ఆఫర్స్‌లతో ఫుల్ జోరులో ఉన్న ఈ బ్యూటీ ఫొటో షూట్‌లో రచ్చ చేస్తుంది.మాళవిక మోహనన్ సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉంటోంది. ఎప్పటికప్పుడు తన వ్యక్తిగత విశేషాలతో పాటు, తాను నటిస్తోన్న సినిమా అప్డేట్స్ కూడా అందిస్తుంటుంది. తాజాగా ఈ భామ తన సోషల్ మీడియా ద్వారా అభిమానులతో ముచ్చటించింది.

ఈ సందర్భంగా ఓ నెటిజన్ ఆమెను ఎవరూ ఊహించని విధంగా ప్రశ్నించాడు.మాళవికను డైరెక్ట్‌గా మీరు వర్జినా అని క్వశ్చన్ చేశాడు. దానికి మాళవిక.. ఈ రకమైన చెత్త ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారు. ఇలాంటివి అడగడం మానేయండంటూ ఆ నెటిజన్‌కు కౌంటరిచ్చింది. ప్రస్తుతం మాళవిక మోహనన్ ట్వీట్ వైరల్ అవుతోంది.

## నాగ చైతన్య చాలా రొమాంటిక్..రెండు గంటల పాటు అదే పని..ఆ హీరో భార్య షాకింగ్ కామెంట్స్



తెలుగు అమ్మాయిలు హీరోయిన్‌గా ఆఫర్లు దక్కించుకోవడం కష్టం అనుకుంటున్న సమయంలో బాలీవుడ్, టాలీవుడ్, కోలీవుడ్‌లోనూ సినిమాలు చేసి నటిగా తనను తాను నిరూపించుకున్న ముద్దుగుమ్మ శోభితా ధూళిపాళ. మోడల్‌గా కెరీర్ ప్రారంభించిన శోభితా రాణా,కోల్గేట్, రిలయన్స్ ట్రెండ్స్, గోద్రెజ్ వంటి బ్రాండ్‌లకు మోడల్‌గా వ్యవహరించింది.ఇండియాస్ బెస్ట్ సినీస్టార్స్ కి ఖోజ్ అనే రియాల్టీ షోలో వైల్డ్ కార్డ్ పెర్ఫార్మర్‌గా కూడా పాల్గొంది. 2013లో మిస్ ఇండియా పోటీల్లో పాల్గొని మిస్ ఇండియా ఎర్త్ 2013 టైటిల్‌ను గెలుచుకుంది.ఆ తర్వాత సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీగా మారింది. రామన్ రాఘవ్ 2.0 (సైకో రామన్)తో తన అరంగేట్రం చేసింది. తెలుగు, తమిళ, హిందీ భాషల్లో నటిస్తూ తనకంటే ప్రత్యేక గుర్తింపు దక్కించుకుంది. ఇదే సమయంలో హీరో నాగ చైతన్యతో ప్రేమయాణం సాగించి మరింత వార్తల్లో నిలిచింది. ముఖ్యంగా నాగ చైతన్య వల్లే శోభిత ధూళిపాళ లైఫ్ లైన్‌లోకి వచ్చింది.సమంతతో విడాకుల తీసుకున్న తర్వాత తెలుగు హీరోయిన్ శోభిత ధూళిపాళతో రిలేషన్‌లో మెయిన్‌టైన్ చేశాడు. ఈక్రమంలోనే డిసెంబర్ 4వ తేదీన వీరి వివాహం జరిగింది. అతి కొద్దిమంది సమక్షంలోనే వీరి వివాహం జరిగింది.పెళ్లి తర్వాత తన సినిమాలతో బిజీ అయిపోయింది శోభిత.పెళ్లి అనంతరం అటు నాగ చైతన్య తిరిగి తన సినిమాలతో బిజీగా అయిపోగా, ఇటు శోభిత సైతం సినిమా షూటింగ్‌ల్లో పాల్గొంటుంది.వీరిద్దరు తమ సినిమా షూటింగ్‌లకు కొంత గ్యాప్ ఇచ్చిన హానీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. పెళ్లి తర్వాత ఇద్దరు తమ తమ సినిమాలతో బిజీగా మారారు. వీరిద్దరు తమ హానీమూన్ పీరియడ్‌ను సైతం పూర్తి చేసుకున్నారు. ఇటీవలే 'వోగ్' మ్యాగజైన్ కోసం ఫోజులిచ్చారు. ఈ సందర్భంగా నాగ చైతన్య, శోభిత ధూళిపాళ ఇంటర్వ్యూలో పాల్గొన్నారు. ఒకరి గురించి మరొకరు ఈ ఇంటర్వ్యూలో చెప్పడం జరిగింది.2022 ఏప్రిల్‌లో నాగ చైతన్యతో స్నేహం మొదలైందని శోభిత చెప్పుకొచ్చింది. ఆమె నాగ చైతన్య మొదటిసారి ముంబైలోని ఓ కేఫ్‌లో కలిసినట్టు తెలిపింది. అప్పట్లో శోభిత ముంబైలో ఉన్నట్టు నాగ చైతన్య హైదరాబాద్‌లో ఉన్నట్టు చెప్పగా ఆమె తాను వేసుకున్న డ్రెస్ కలర్, చైతు వేసుకున్న డ్రస్ కలర్ కూడా చెప్పింది.వీరిద్దరు కర్ణాటకలోని ఓ పార్క్ కు వెళ్లినట్టు అక్కడ ఏకాంతంగా కొంత సమయం గడిపినట్టు శోభిత చెప్పింది. ఇద్దరు ఒకరికొకరు గోరింటాకు కూడా పెట్టుకున్నామని కూడా ఈ భామ చెప్పుకొచ్చింది.శోభిత, నాగ చైతన్య ఈ ఏడాది గోవాలో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌కు వెళ్లగా అక్కడ శోభిత కుటుంబాన్ని చైతూ కలిశారని.. ఒకరినొకరు అర్థం చేసుకున్న తర్వాతే గోవాలో పెళ్లి గురించి మాట్లాడుకున్నట్టు శోభిత తెలిపింది. అలా నాగ చైతన్యతో ప్రేమ, పెళ్లి వెల్లడించింది.

## చిరంజీవి ఎన్ని ఇండస్ట్రీ హిట్ సినిమాలు రిజెక్ట్ చేశారో తెలుసా



మెగాస్టార్ చిరంజీవి క్యారెక్టర్ నటుడిగా పరిశ్రమలోకి ప్రవేశించారు. ప్రతినాయకుడిగా కొన్ని సినిమాలు చేశారు. ఆ తర్వాత నెమ్మది నెమ్మదిగా హీరోగా అవకాశాలు వస్తుండటంతో సినిమాలు చేసుకుంటూ వస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణ చేయాల్సిన ఖైదీ సినిమాకు డేట్లు ఖాళీలేక కృష్ణ వదులుకున్నారు. దీంతో ఆ సినిమాను చిరంజీవితో తీయగా సూపర్ డూపర్ హిట్ గా నిలిచింది. ఆ సినిమా తర్వాత చిరంజీవి వెనుతిరిగి చూడాల్సిన అవసరం రాలేదు. తర్వాత సుప్రీంహీరోగా మారారు. అక్కడి నుంచి మెగాస్టార్ అయ్యారు. నాలుగు దశాబ్దాలుగా తెలుగు సినీ పరిశ్రమలో అగ్ర కథానాయకుడిగా కొనసాగుతున్నారు. తన వారసుడిగా వపన్ కల్యాణ్, రామ్ చరణ్ ను తీసుకువచ్చారు.ముందుగా చిరు దగ్గరకే వచ్చిన సినిమాలుకెరీర్ బిజీగా ఉన్న సమయంలో చాలా సినిమాలు చిరు దగ్గరకు వచ్చాయికానీ కొన్ని కథలు నచ్చక, మరికొన్ని డేట్లు ఖాళీలేక వదులుకోవాల్సి వచ్చింది. అలా వదులుకున్న సినిమాల్లో కోడి రామకృష్ణ దర్శకత్వంలో అర్జున్ నటించిన మన్నెంలో మొనగాడు, బాలయ్య నటించిన మంగమ్మగారి మనవడు, కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో నాగార్జున నటించిన ఆఖరి పోరాటం, బి.గోపాల్ దర్శకత్వంలో మోహన్ బాబు నటించిన అసెంబ్లీ రౌడీ, ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో సూపర్ స్టార్ కృష్ణ నటించిన నెంబర్ వన్, కె.రాఘవేంద్రరావు దర్శకత్వంలో వెంకీ నటించిన సాహసవీరుడు – సాగరకన్య,

పి.వాసు దర్శకత్వంలో రజనీకాంత్ నుంచి వచ్చిన సంచలన చిత్రం చంద్రముఖి, వంశీ దర్శకత్వంలో రవితేజ నటించిన టైగర్ నాగేశ్వరరావు లాంటి సినిమాలన్నీ ముందుగా చిరంజీవి దగ్గరకే వచ్చాయి. అనివార్య కారణాలతో వాటిని వదులుకోవాల్సి వచ్చింది.

Edited,Printed,Published and Owend by Padakanti Venkateshwarlu,Printed at Daily Hindi Milap,#5-4-674,Kattelamandi,Hyderabad-500 001. Published at:6-3-4, Premnagar,Behind ASHOK MALL, Banjara Hills, Road#1, Hyderabad-500 034, Telangana. Editor : Padakanti Venkateshwarlu, (RNI TELTEL 2005/18007). e-mail : news9telangana@gmail.com. Office 040-2333 3349, 2333 3358, Cell 8331888861